
సి పి ఆర్ ప్రొడక్షన్స్
సీత గీత దాటితే
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
శ్రీధర్
నిర్వహణ
ఎ పూర్ణచంద్రరావు
నిర్మాత
సిపి రెడ్డి
సంగీతం
కె వి మహాదేవన్
లక్ష్మీ ఫిలింస్
Nandi



పూవులాంటి పడతి అత్తింటకాలిడితే అన్నీ సమస్యలతోరణాలే
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అత్తవారిల్లు
నిర్మాత ఏ వి సుబ్బారావు
స్క్రీన్‌ప్లే దర్శకత్వం కె ప్రత్యగాత్మ
సంగీత టి చలపతిరావు
నవయుగ

మార్చి 1977

సంపుటి 15
సంచిక 2

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు:
కీ.శే పి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్:
శ్రీమతి పి. లీలావతి రాఘవయ్య

సహకార సంపాదకుడు. వేమూరి సత్యనారాయణ


విషయ సూచిక

ముఖచిత్రం హరిచిత్ర వారి 'నన్ను ప్రేమించు'లో జగదీశ్‌బాబు, విశాలి

జ్యోతి, 40/1 మూసాసేట్ స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-600017.
ఫోన్: 440548. సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో) రు 42/-.

టినోపాల్* ఇప్పుడు ఓ కొత్త పేరుతో

రానిపాల్+



రానిపాల్+
నూలు దుస్తులకు



రానిపాల్+-ఎస్
సింథెటిక్ మరియు
మిశ్రమ దుస్తులకు



ఉత్పాదన అదే, పనితనం అదే, కాని పేరుమాత్రం కొత్తది.

సర్వోత్తమ తెలుపు కోసం రానిపాల్+

Suhrid Geigy
LIMITED

+ సుహృద్ గైగి లిమిటెడ్ వారి ట్రేడ్ మార్క్
* ఇంతకు పూర్వం సీబా గైగి లిమిటెడ్ వారి లైసెన్స్ క్రింద అమ్మబడేది

తొలిమాట

పార్లమెంటు ఎన్నికలొచ్చాయి మరోసారి

ప్రభుత్వ నిర్వహణలోనూ, నిర్ణయాలు ప్రకటించడంలోనూ ఒకింత ఆశ్చర్యం కలిగించేలా రాజకీయ చతురత చూపించే సమర్థురాలు ప్రధాని ఇందిరాగాంధి ఈ ఎన్నికలు ప్రకటించడం కూడా 'డ్రమెటిక్'గానే జరిగింది

ఎన్నికలు వాయిదా వేస్తున్న నిర్ణయం తీసుకొని ఎంతోకాలం కూడా కాలేదు. ఇంత త్వరలో ఎన్నికలు ఆశించని ప్రతిపక్షాలు ఒకింత ఆశ్చర్య పోయాయి. వ్యవధి తక్కువని ఆరోపించాయి కూడా

ఇప్పుడు అమలులో వున్న ఎమర్జెన్సీ నిబంధనలను సడలించి, పత్రికలపై వున్న సెన్సారు నిబంధనలను తొలగించి ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేసింది ప్రభుత్వం. ఎన్నికల నిర్వహణ ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తుంది


ప్రతిపక్షాలలో ప్రధానమైన నాలుగైదు పార్టీలు కలిసి జనతా పార్టీగా ఏర్పడి ఎన్నికలలో పోటీ చేస్తున్నాయి. కాంగ్రెసు పార్టీ జనతా పార్టీలు తమ తమ అవకాశాల మేరకు ఇతర పార్టీలతో సర్దుబాట్లు చేసుకొంటున్నాయి కూడా! ఎన్నికలు మార్చి మధ్యలో జరుగుతాయి.

మరి మనమేం చెయ్యాలి మన బాధ్యతగా?

ఓటు పవిత్రమైందని, మన స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చేయవలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకొనే పార్లమెంటు సభ్యులను ఎన్నుకొనే ముఖ్యమైన విధిని మనం నిర్వహిస్తున్నామని మరువరాదు

తాత్కాలికమైన ఆశలకు లొంగిపోయి—అది ధనరూపేణాగానీ, మరే రూపానగానీ ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దు బలవంతాలకు, బలప్రయోగాలకు లొంగవద్దు. హృదయపూర్వకంగా మనం 'మంచి అభ్యర్థి' అని నమ్మిన వ్యక్తికి ఓటుచేసి (ఓటు చేయకపోవడం కూడా పొరపాటే') మన కర్తవ్యం నెరవేరుద్దాం

[illegible]


REGD·169505
ESTD:1948
త్రివేణి
వక్కపొడి
గంగ, యమున, సరస్వతుల సంగమం
త్రివేణి
రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం
త్రివేణి వక్కపొడి
త్రివేణి వక్కపొడి
మచిలీపట్నం
PHONE: 270
TRIVENI NUT POWDER MFG.CO.
CIRCLEPET,
MACHILIPATNAM (A.P.)
Mg. PARTNER: DESU VENKATA SUBBA RAO


మనసును ఆహ్లాదపరిచే
ఆధునికమైన
డిజైనులు
కనులకింపైన
ఆకర్షణీయమైన
రంగులుగల చీరెలు
అందము, హుందాతనము
నిచ్చు సూటింగ్సు,
షర్టింగ్సు మరియు
వన్నెలీనె రంగులుగల
డ్రస్ మెటీరియల్సుకు
ఎల్లప్పుడు
గుర్తుంచుకోండి
ఫోన్: 76537
అశోక్ స్టోర్సు
బీసెంటురోడ్ * విజయవాడ-2.

ఉత్తరాలు

మినీ కధల పోటీ

రు 50/-, 30/-, 20/- బహుమతులుగా సాహితీ కల్పన, విజయవాడ వారు మినీ కధల పోటీ నిర్వహిస్తున్నారు. ముద్రణలో జ్యోతి మాసపత్రికలో ఒక పేజికి మించకుండా ఉండే కధలు పరిశీలనకు పంపవచ్చు. కధలు 10-3-77 లోపల పంపాలి. ఇతర వివరాలకు కార్యదర్శి, సాహితీకల్పన, పున్నమ్మతోట, విజయవాడ 520 010.

మినీ కథల పోటీ ఫలితాలు

విశాఖ సాహితి నిర్వహించిన మినీ కధలపోటీలో సి హెచ్. విజయలక్ష్మి కుమారిగారి కధ 'తేడా'కు ప్రధమ బహుమతి, ఎ ఎన్. జగన్నాధశర్మగారి కధ 'అడివి'కి రెండవ బహుమతి, మానేపల్లి గారి 'దుమ్మలగొండి' కధకు మూడవ బహుమతి లభించినట్లు విశాఖసాహితి కార్యదర్శి తెలియజేస్తున్నారు

ఫిబ్రవరి నెల జ్యోతిలో ప్రచురించిన నవల నీటి కిరీటాలు చదివాను. స్త్రీచంచల మనస్తత్వం గూర్చి నవల వ్రాయబడినది. రచయిత నవలలో వ్రాసినట్లుగా జ్యోతి లాంటి స్త్రీలు సహజంగా వుండరు. స్త్రీమూర్తికి రచయిత కథ మలుపులు కోసం అనేక విధాలుగా ఉపయోగించుకున్నారు. నీటి కిరీటాలు గురించి ముగింపులో రచయిత వ్రాసినమాటలు యదార్థాలు. ఏమైనా నవలలో అసహజఘట్టాలు ఎక్కువగా వున్నాయి.

—మందలపు రోశయ్య, బండ్లవారి పాలెం.

యువతరం జంట మురళీ-జయచిత్రల ముఖచిత్రంగా వెలువడిన ఈనెల (ఫిబ్రవరి) 'జ్యోతి' మమ్మల్నెంతో ఆకర్షించింది.

ఇందులో మూడు సీరియల్స్ బాగున్నాయి. కథల్లో 'చీకటిలో చిరు దీపం,' 'తీర్పు',లు బాగున్నాయి.

'పదబంధ ప్రహేళిక' జ్యోతికే హైలైట్।

సినిమా న్యూస్ మరికొంత అందిస్తుంటే బావుంటుందని నా సలహా!

—వరిగొండ రామకృష్ణ, విశాఖ-3.

యాజమాన్యం తదితర వివరాలు

జ్యోతి

ఫారం 4 (8వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	మద్రాసు
ఎంత కాలానికొక సారి	మాస పత్రిక
ముద్రాపకుని పేరు	శ్రీ డి. హనుమంతరావు
జాతి	భారతీయుడు
విలాసం	12, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్, మద్రాసు_600 001.
ప్రకాశకుని పేరు	శ్రీమతి వి. లీలావతి
జాతి	భారతీయురాలు
విలాసం	40/1, మూసా సేట్ స్ట్రీట్, మద్రాసు_600 017.
సంపాదకుని పేరు, జాతి, విలాసం	డిటో
పత్రిక యజమానురాలు	డిటో

పై విషయాలు నాకు తెలిసినంతవరకూ వాస్తవమైనవని తెలియజేయుచున్నాను.

మద్రాసు_600 017. (సం) వి. లీలావతి.



నవరసాల శ్రీశ్రీ

కన్నీటి కబుర్లు

కరుణరసం ఒలికించే కథ రాసి నా పాఠకుల్ని ఏడిపించదలచుకోలేదు. ఇప్పటికే (రా. వి. శాస్త్రి చెప్పినట్లు) అయ్యో. అయ్యో కథలు అసంఖ్యాకంగా వెలువడుతున్నాయి. తెలుగునాట భక్తిరసంలాగే కరుణరసం కూడా తెప్పలుగా తేలుతోంది. "డ్రెయినేజీ స్కీము లేక డేంజరుగా మారే" అవకాశం కూడా లేకపోలేదు. (భక్తిరసం విషయంలో ఈ వాస్తవాన్ని కనిపెట్టిన కవి గజ్జెల మల్లారెడ్డి అని నేను వేరే చెప్పనవసరంలేదు.)

భగవంతుణ్ణి అందరూ కరుణామయుడంటారు. అంటే, ఎప్పుడూ ఏడుస్తూ వుంటాడని నేను చెప్పే అర్థం! భగవంతుడే వుండి అతగాడే ఈ చరాచర ప్రపంచాన్ని సృష్టించి వుంటే, తాను చేసినదాన్ని చూసుకొని ఏడవడం తప్ప ఇంకేం చెయ్యగలడాయన? నేనూ, నాలాగ ఆలోచించేవాళ్ళూ మనిషే దేవుణ్ణి సృష్టించాడని నిశ్చయంగా నమ్మేవాళ్ళం కాబట్టి దేవుడు ఏడుస్తున్నాడని చెప్పి మాలో మేం నవ్వుకుంటాం.

బైబిల్లో "Jesus wept" (ఏసు ఏడ్చెను) అని రెండే రెండు మాటల రచన వుంది. ఇది ప్రపంచంలోకల్లా గొప్ప కవిత్వమని చాలామంది నమ్ముతారు. నేనూ ఒకప్పుడు ఇందులోని కరుణరసానికి ముగ్ధుణ్ణి కాకపోలేదు. కాని వోల్టేర్ నాకు కనువిప్పు కలిగించాడు. "Jesus wept, Voltaire laughed" అన్నాడతను. (జీసస్ ఏడ్చెను, వోల్టేర్ నవ్వెను.)

అన్నట్టు జీసస్ దేవుడు కాదు కదా! అతడు దేవుని కొడుకు మాత్రమే. అతని ఏడుపు వోల్టేర్‌కు నవ్వు తెప్పించింది. అసలు దేవుడంటూ వుండి, ఆ దేవుడే ఏడిస్తే వోల్టేర్ ఇంకా విరగబడి నవ్వేవాడనుకుంటాను. దేవుడనేవాడు లేడు కాబట్టి వోల్టేర్‌కు ఆ శ్రమ తప్పింది.

మన ప్రబంధ కవులు పని కట్టుకొని

ఈ నెల 'కరుణ' రసం

తమ నాయికలచేత ఏడిపించిన విషయం తెలుగు సాహిత్యంతో ఏమాత్రం పరిచయం వున్నవాళ్ళకైనా తెలుసు. ఇది మన లాక్షణికులు చెప్పిన అష్టాదశ వర్ణనలలో ఒకటి కాకపోవడంవల్ల కాబోలు మన ప్రాచీన కవులు తలా ఒక్క పద్యంతో సరిపెట్టుకున్నారు. "పాటున కింతులోర్తురె కృపాకహితాత్మక" అంటూ అల్లసాని పెద్దన్న అటూ ఇటూ ఏడ్చాడనీ, "ఈసున బుట్టి డెందమున హెచ్చిన.. ." అంటూ ముక్కుతిమ్మన్న ముద్దుముద్దుగా ఏడ్చాడనీ, "ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక ." అంటూ భట్టుమూర్తి బావురుమని ఏడ్చాడనీ మనం చదువుకున్నాం.

ప్రబంధకవుల్లాగ ఒకటీ అరా పద్యాలు గాక, ఆధునిక కవి కృష్ణశాస్త్రిగారు ఏడుపు కోసం ఒక కావ్యమే రాసి మనమీద విసిరేశారు అదే "కృష్ణపక్షం". దాన్ని వేళాకోళం చేస్తూ ఒకాయన "శుక్లపక్షం" అంటూ ఏదో గిలికేడు. దాన్ని వేళాకోళం చేస్తూ వేమల సత్యనారాయణశాస్త్రి ఆ పుస్తకం "సారస్వతారిష్టము, అను శుక్ల నష్టము" అని అభివర్ణించాడు. కవిత్వంలో ఎంత ఏడ్చినా, ఆనాటి భావకవులకు నిజ జీవితంలో మంచి హాస్యరసాభివ్యక్తి ఉందనడానికి సందేహంలేదు.

కృష్ణశాస్త్రిగారి విషయమే తీసుకుందాం. కొంతకాలంపాటు ఆయన కరుణ రసాన్ని గుత్తకు తీసుకున్నా ..

("మీరు మనసారగా నేడ్వనీరు నన్ను -
నన్ను విడువుడు; ఒకసారి
నన్ను విడిచి
నంత నేకాంత యవనికాభ్యంతరమున
వెక్కివెక్కి రోదింతును - విసువులేక
విరతిలేక దుర్భరశోక విషమగీతల
లేడ్చివైతు; ఎలుంగెత్తి యేడ్చివైతు."
లాంటి రోదన గీతాలతో)

ఆయనే తన వేమన శతకంలో పసందైన హాస్యం చిందించాడు.

ఉదాహరణకు :

"ముడియొకండు, బాహుమూలంబులొక
రెండు,
దాడి యొకడు, తమిళనాడొకండు
వెరసి పంచశిఖలు తిరుపతి యోగికి
విశ్వదాభిరామ ..."

భావకవులమీద యెంత వెటకారంగా రాశాడో చూడండి!

"మెరుగు కళ్ళజోళ్ళు, గిరజాలు,
సరదాలు,
భావకవికి లేనివేవి లేవు
కవితయందు తప్పగట్టివాడన్నింట
విశ్వదాభిరామ...."

అందుచేత కరుణరసాన్ని మనం ఒక కంట కనిపెట్టక తప్పదు. జీసస్ ఏడిస్తే, వోల్టేర్ నవ్వితీరుతాడు.

"కృష్ణపక్ష"నికి ముందు కృష్ణశాస్త్రిగారు"కన్నీరు"అని ఒక చిన్న ఖండకావ్య సంపుటి ప్రకటించారు. అందులోని గీతాలన్నీ దరిమిలాను "కృష్ణపక్షం"లో చోటు చేసుకున్నవి.

ఆ తర్వాత వెలువడ్డ "ప్రవాసము : ఊర్వశి"లో కూడా ఈ కన్నీరు ఓవర్ ఫ్లో అయింది.

"అపుడు గొంతెత్తి యేడ్చినాను;
అపుడు నన్ను

కాంచగా నోపగాలేక కన్నులట్టె
యార్చికొనినవి తారకలు;
అపుడు మొగిళు
లల్లనల్లన నలనల్లనై భరమ్ము
లైన నిట్టూర్పు దొంతరలైనవి; అపుడు
కుంచుకొని కుంచుకొని కుహూ
కుహూరవాటి
నను తొలగి దవ్వుదవ్వులు చని శిరాలు
వాల్చి కొనినవి తిమిరాలు భయవశాన;"

ఇందులో షెల్లీ కవి ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. కృష్ణశాస్త్రిగారు "Prome thens unbound" చదువ లేదనుకోవడానికి ఆస్కారంలేదు.

ఈ యేడుపంతా ఎందుకంటే, "దైవం కోసం. ప్రేమ కోసం" అంటాడు టాగూరు. రవీంద్రుని మంత్రజాలంలో చిక్కుకున్న కృష్ణశాస్త్రిగారు "ఊర్వశీ! ప్రేయసీ!" అంటూ విప్రలంభ శృంగారం ఆలంబనంగా కడవలకొద్దీ కన్నీ రొలక బోస్తారు. దేవుడికి కూడా—

"కలుష దుర్దాంత పంక సంకలిత కుహర
ముల జనించు మదీయాశ్రు మలిన ధార
స్వామి, భవదీయ పాదదేశమున బారి
పరమ పావన జాహ్నవీ ప్రతిభగాంచు"
అంటూ అశ్రుతర్పణం విడుస్తారు.

అశ్రుతర్పణం అంటే జ్ఞాపకం వచ్చింది. ఎవడేనా ప్రముఖుడు చచ్చి పోయాడంటే చాలు మన పత్రికలలో సంపాదకియాలు కుంభవృష్టిగా కన్నీరు కురిపిస్తాయి. ఆ మధ్య తరిమెల నాగిరెడ్డి గారు చనిపోయిన సందర్భంలో ఒక సంపాదకీయం చదివాక, "అయ్యో! సంపాదకా!" ("అయ్యా! సంపాదకా!" అని కాదు) అని ఒక సంపాదక లేఖ రాద్దామనుకున్నాను. అనుకోవడమే కాదు రాశాను కూడా! కాని పోస్టు చెయ్యలేదు. ఎలాగూ అది బుట్టదాఖలయి పోతుందని నాకు తెలుసు కాబట్టి!


ఆ ఉత్తరంలో నేను మన శవారాధన తత్పరతను దుయ్యబట్టాను. దీన్నే శవ సంస్కృతి అంటాన్నేను. "ఒక గొప్ప వాడు మరణిస్తే ఏడుపు కాక నవ్వొ స్తుందా? అని ఎవరైనా నన్నడగవచ్చును. 'ఏడవండయ్యా: ఏడవండి. మీతోబాటు నేనూ ఏడుస్తాను. కాని, వెంటనే కళ్ళు తుడుచుకుని కార్యరంగంలోనికి దిగడమే మన కర్తవ్యం!" అనేదే నా హెచ్చరిక.

అందుకే "ఏకో రసః కరుణ ఏవ" అంటే నేనొప్పుకోను. శృంగార రసానికి కూడా ప్రముఖ స్థానం ఇవ్వడానికి నే నంగీకరించను. ఈ రెండు రసాలూ ఉన్నాయే, ఇవి పశుపక్ష్యాదులకూ మనకూ సామాన్యమైనవి. వీటిని గద్దెమీదనుంచి క్రిందికి దించి, ఈనాడు వీర రసానికి పట్టం కట్టాలని నేను సిఫారసు చేస్తు న్నాను. ***

'మాలపల్లి' నాటకం

కీ॥ శే॥ శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి నవల 'మాలపల్లి' ప్రయోగాత్మక నాటకంగా మలచబడింది. ఎ. ఆర్. కృష్ణ దర్శకత్వం వహించిన ఈ నాటకం జనవరి నెలలో మద్రాసులో 'కళాసాగర్' ఆధ్వర్యంలో ప్రదర్శించారు.

శ్రీశ్రీ పదబంధప్రహేళిక
నిర్వహించు



ఆధారాలు మార్చి '7'

అడ్డం

1. పంచమి
3. విభజన
5. సామరస్యంలో తిరుగుడు
6. శిలాద్రవం
8. లిస్టు
9. అడవి
10. లక్ష్మి. సరస్వతి. పార్వతి
12. ఎవరికి మరదళ్ళు?
15. తిది
18. మెత్తని శరీరం కలది
20. భేషనిపించుకో ముందు
21. ఒకనాయిక
22. పాషాణం
23. మధ్య
25. పిసినిగొట్టు వేటకాడు
26. 4 నిలువుపాడే స్థలమా?

ఫిబ్రవరి 77 'పదబంధ ప్రహేళిక'కు సమాధానం:

అడ్డం: 2. నరవానరం 6. కొంగ 7. గుడి 9. ఆంధ్ర 10. ఆనప 12. ప్పళ 14. కొన్ని 15. నిశ 17. పయ్యెర 19. బడితె 20. డాబు 22. కరి 23. కట 25. సామెత 27. లాగు 28. ఊటీ 30. జరీ 32. కాశీనాధుని.

నిలువు: 2. నగ 3. వాసన 4. రంగు 6. కొంద్ర 8. డిప్ప 9. ఆంధ్రపత్రిక 10. అన్ని 11. పని 13. అచ్చతెనుగు 14. కొరడా 16. శబరి 21. బుసా 22. కత 24. టఊ 26. మెషీనా 27. లారీ 29. టీకా 30. జని.

ఏకాక్షర పదాలు: 1. పై 5. ఆ 18. భీ 31. మే 33. జూ.

నిబంధనలు మరవకండి!

ఎంట్రీలు కొట్టివేతలూ, దిద్దుబాటులూ లేకుండా జ్యోతిలోని పదబంధ ప్రహేళిక లోనే నింపి పంపాలి. ఎంట్రీ పంపినవారి చిరునామా పదబంధ ప్రహేళిక వున్న పేజీ లోనే పైన రాసి పంపాలి. ఆల్‌కరెక్ట్ ఎంట్రీలలో లాటరీవేసి ఒక్కరికి తెలుగు నిఘంటువూ, మరో పదిమందికి ఆ నెల జ్యోతి కాపీలు పంపబడతాయి. ఆల్‌కరెక్ట్ పంపిన పాఠకులందరి పేర్లూ జ్యోతిలో ప్రకటిస్తాము. ఎంట్రీలు చేరవలసిన ఆఖరు తేది 1-3-77.

ఫిబ్రవరి పదబంధ ప్రహేళిక ఫలితాలు:

ఒక్క తప్పూ లేకుండా ఎంట్రీలు ఈసారి రెండు మాత్రమే వచ్చాయి. వాటిని పంపినవారిలో శ్రీమతి టి. విజయలక్ష్మి 38/8, నాన్‌గ్రేర్, షిల్లాంగ్-9 నిఘంటువు గెల్చుకున్నారు. మరో ఆల్ కరెక్ట్ ఎంట్రీ పంపిన శ్రీమతి బి. కామేశ్వరీదేవి, కీల్పాక్, మద్రాసు-10 గారికి మార్చినెల జ్యోతి ఉచితంగా పంపుతున్నాము.

నిలువు

1. పంచతంత్రంలో మొదటి రెండు
2. ఏం లేదు
3. భారతనారి ధరించేది
4. కొందరు గాయకులకిది ఇష్టం
5. కాల్చదగ్గది
7. పాదుక
8. జాజికాయ
9. బాణం
11. వెల్లువ వరమిచ్చేది
13. ఆధిక్యం తగదు
16. స్త్రీ
17. నెమలి
18. చనిపోయిన
19. అచ్చతెలుగులో కవిత్వం
23. పద
24. 9 అడ్డం కాబట్టి

ఏకాక్షర పదం

14. బ్రహ్మ, విష్ణువు, శివుడు

★

జ్యోతి పాఠకులకు శుభవార్త!

ఏప్రిల్ వెల సంచికనుండి ఆంధ్ర మహిళా లోకానికి అపూర్వ కానుకగా - "మహిళా జ్యోతి" శీర్షికను ప్రారంభించబోతున్నామని తెలియ జేయుటకు సంతోషిస్తున్నాము.

మహిళోద్ధారకుడు వీరేశలింగం 127వ వర్ధంతి సందర్భంగా యీ శీర్షిక ప్రారంభించడంలోనే "మహిళా జ్యోతి" ఆశయాన్ని గ్రహిస్తా రని ఆశిస్తాం.

ప్రపంచంలో అంధకారంతో అలజడి చెందే మహిళా లోకానికి "మహిళా జ్యోతి" వెలుగుబాటగా పురోగమించగలదని మా ఆశ.

—ఎడిటర్, జ్యోతి.

★

పేజీలు తిరగేస్తే

1

కొలత బట్టి కూర్చబడవు
పుస్తకాల జాతకాలు.
విలువ బట్టి విభజిస్తే
రెండు తెగలు పుస్తకాలు.

2

చాల వరకు పుస్తకాలు
ఉలూకాల వాలకాలు.
మనో వృద్ధ జంబుకాల
ఛాందసాల గ్రాంథికాలు.
పురాణాల తోరణాల
మాసికలూ మాసికాలు.
సామాన్యుని చిత్రించని
ఏలువారి దండకాలు.
ధనవంతుని ప్రాపకాల
తలలెత్తిన కంటకాలు.
గాఢ మూఢ నమ్మకాలు
వ్యాప్తి చేయు కీటకాలు.

3

అరుదు గొప్ప పుస్తకాలు
అవే సార్వ కాలికాలు.
'పరిమితమౌ కవి బతుకున
చిర కీర్తికి కీలకాలు.
'అట్ట'డుగున ఒదిగి యున్న
మహా మహుల మస్తకాలు.
కంటి వెలుగు కెదురు చూచు
కాగితాల చాతకాలు.
మేధావుల మది మెరసిన
ఎద విరిసిన చంపకాలు
తెలుపు నలుపు కలనేతకు
అక్షరాల అద్దకాలు.
సంస్కృతి సంపద చాటే
సాక్షి ప్రాలు పుస్తకాలు.
తోచని ఒంటరి తనమున
తోడు నీడ పుస్తకాలు.
చదువు మంచి పుస్తకాలు
అవి చక్కని వ్యాపకాలు.
బహుకరించు పుస్తకాలు
అవి తియ్యని జ్ఞాపకాలు.

అవసరాల రామకృష్ణారావు



ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి

27

"ఒక్కనిముషం అక్కడే ఆగండమ్మా, దిష్టి తీస్తాను." చేతిలో పళ్ళెరంతో ఆనందంగా ఎదురువచ్చింది భద్రమ్మ.

"నాన్సెన్స్. ఇలాంటి ఛాదస్తాలన్నీ నాకు నమ్మకంలేవు." భద్రమ్మను కన్నెత్తి కూడా చూడకుండా టకటకా నడచి వెళ్ళిపోయిన ఉమ, కాళ్ళ చెప్పులు కూడా విడవకుండానే సోఫాలో కూలబడి ఎదుటి రౌండ్ టేబుల్ మీద కాళ్ళు బారజాపింది.

జరిగిన కథ :

శివరావు సౌమ్యుడు, పై మెరుగులకుకాక వ్యక్తిత్వాలకు విలువనిచ్చే వ్యక్తి. ఆయన భార్య మీనాక్షి అందుకు పూర్తిగా వ్యతిరేకం. వారికున్న ఇద్దరాడపిల్లలో పెద్దది ఉమ. గుణాలకు తల్లి పోలిక. తండ్రి గుణాలకు వారసురాలు సుందరి. ఆర్థిక చిక్కులలో వున్న గాయక కళాకారుడు సత్యమూర్తికి మీనాక్షి అభ్యంతరం పెట్టినా తన పర్సనల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చాడు శివరావు. మీనాక్షికి ఇదేమీ నచ్చలేదు. శివరావుతో కలిసి సత్యమూర్తి ఇంటికి వెళ్ళినప్పుడు, సత్యమూర్తి తల్లి చూపిన ఆదర భావమూ, ఆ తల్లీకొడుకుల మధ్యగల అనుబంధమూ చూసి ముచ్చటపడిన సుందరి సత్యమూర్తివైపు ఆకర్షితురాలయింది. విదేశాలకు వెళ్ళిన కుమార్ తిరిగి రాగానే ఉమ కిచ్చి పెళ్ళిచేయాలని మీనాక్షి సంకల్పం. ఉమ జీవితంలోకి శంకర్ ప్రవేశించాడు. ఇద్దరూ బ్లూఫిలిమ్స్ చూశారు. అంతే! ఉమ తననుతాను మరిచిపోయింది. ఉమ గర్భిణి అని తెలవడంతో మీనాక్షి నెత్తిన పిడుగు పడినట్లయింది. ఈ దుర్వార్త తెలిసిన శివరావు తట్టుకోలేకపోయాడు. శివరావుగారి కుటుంబం అవమానాల పాలుకావడం చూసి తట్టుకోలేని సత్యమూర్తి ఉమను పెళ్ళాడాడు. అయినా వారిద్దరూ భార్యాభర్తలుగా ఉండలేకపోతున్నారు. ఉమ అత్తగారింటికి వెళ్ళనని భీష్మించింది. సుందరి చదువు మానేసేందుకు నిర్ణయించుకొంది. తనను ప్రేమించిన సుందరికి అన్యాయం చేశానని కుమిలిపోయాడు సత్యమూర్తి. కేవలం తండ్రిపై కృతజ్ఞతతో ఎవరి నేరమో తనపైన వేసుకొని సత్యమూర్తి ఉమను పెళ్ళాడాడన్న నిజం సుందరికి తెలిసి కృంగిపోయింది. ఉమ జీవితాన్నొకదారికి తెచ్చే ప్రయత్నంలో సత్యమూర్తి విజయవాడ ఆఫీసు నిర్వహణ పేరుతో ఉమను తీసుకొని బయల్దేరాడు. ఉమకు తోడుగా ఉండేందుకు సుందరి కూడా బయలుదేరింది.

ఆ హాలునూ పరిసరాలనూ ఒక్కసారి కలియజూచి, తృప్తిగా స్వగతంగా అనుకున్నది.

"వెరీగుడ్. డాడీ నాకు ఏ లోటూ జరగని ఇంటినే ఏర్పాటు చేశారు."

అప్పటికి ఆమెకు గుర్తుకు వచ్చింది ముఖ్యవిషయం.

"ఏరీ, ఈ ఇంట్లో నౌఖర్లనే వాళ్ళెవరూ లేరా? యజమానులు వచ్చిన విషయం అసలు తెలుసా తెలియదా?" హుంకరిస్తూ కేకలు వేసింది.

"చిత్తం చిత్తం. వున్నామండి." గబగబా ఓ నలుగురు పురుషులూ, ఒక స్త్రీ పరుగెత్తుకు వచ్చారు.

"ఏమేం పనులు చేసేవాళ్ళు మీరంతా?'' రీవిగా అడిగింది.

"నేను వంటమనిషిని .నేను ఇంటి కాపలాదారును " ఒక్కరొక్కరుగా అంతా తమకు తామే పరిచయాలు చేసుకున్నారు చేతులు కట్టుకు నిలబడి.

ఎవరెవరు ఏమే పనులు చేయాలో, తన కొరకు ఏమే వేళలతో ఏ ఏ విధంగా ఏమేమి అమర్చాలో ఆజ్ఞాపాలన చేయాలో దర్జాగా సెలవిస్తూంటే, సత్యమూర్తి గబగబా తనకేమీ పట్టనట్లుగా మేడమీదికి వెళ్ళిపోయాడు.

అక్కకు పూర్తి భిన్నంగా, సుందరి భద్రమ్మకు వినమ్రతతో నమస్కరించి, యోగక్షేమాలు కనుక్కొంది. తండ్రిగారి నమస్కారాలు అందజేసింది. వంటయింటి పనిలో తానూ సాయం చేస్తానంటూ ఆమెను వెంబడించింది.

కోడలి ప్రవర్తన వల్ల భద్రమ్మ ముఖం ఇంకా మాడి వుండడం సుందరి గమనించింది. అందుకే ఆమె మనసుకు ఉల్లాసం కలిగించటానికి అన్నట్లుగా ఏదో ఒకటి మాట్లాడసాగింది.

'ఇంతటి సుగుణశీలను వదలి కుమారుడు అంత మూర్ఖంగా ఆ తేనెతుట్ట లాంటి పిల్లను చేపట్టాడేమిటీ?' అని ఆమె లోలోన వగచసాగింది.

"ఈ కాఫీ తీసుకొన్నాక, స్నానం చేసి రామ్మా." అన్నది.

"ముందు. .బావకు ఇచ్చివస్తాను."

సత్యమూర్తిని ఆ పదంతో సంబోధించటానికి ఆమె నవనాడులూ కృంగిపోతున్నాయి, ఆత్మవంచనా భావంతో, 'కానీ తప్పదు భద్రమ్మకు అనుమానం కలుగకుండా నాటకమాడి తీరాలి.'

"నువ్వెందుకులేమ్మా, ఉమ తీసుకువెళ్తుంది."

భద్రమ్మ వారింపును ఎలా కాదనేది?

కానీ ఉమ అటువంటి పనులు చేస్తుందా?

"అక్క . .అలసటగా వున్నట్లుంది." అని ఆమెకు కూడా కాఫీ తానే తీసుకు వెళ్ళింది సుందరి.

అప్పటికి పనిమనుషులపై అధారిటీ చేయటం పూర్తిచేసిన ఉమ ఛెంగు ఛెంగున దుముకుతూ మేడమెట్లు సగభాగం దాటింది.

"అయ్యో అయ్యో." భద్రమ్మ ఖంగారుగా వారించుతూ పరుగున వచ్చింది. "వట్టిమనిషివి కావమ్మా, అలా గెంతకూడదు. నింపాదిగా నడవాలి."

చీకాకుగా చూచింది ఉమ.

అన్నది భద్రమ్మ.

"అమ్మాయి పైకీ క్రిందికీ తిరిగి అలసిపోవటం మంచిదికాదు. నువ్వు క్రింద గదుల్లోనే వుండుబాబూ."

అదే సమయంలో సుందరి కాఫీ ట్రేతో రావడం ఉమకు పిచ్చెక్కించినట్లే అయ్యింది.

"నౌకర్ల పనులు నీ తలకెత్తుకోకు, ఇందుకే వచ్చావా వెంటబడి?"

సుందరి ముఖం పాలిపోయింది.

"మనం వున్నచోట మన పద్ధతులే జరుగుతాయి. ఈ పాత ఛాదస్తాలూ, ముసలి సలహాలూ నాకక్కర్లేదు. వాళ్ళ వాళ్ళ పనులన్నీ నౌకర్లకి చెప్పాను. వాళ్ళే చేసుకు పోతారు. ఎవళ్ళూ మరే క్రొత్తపద్ధతులూ ప్రవేశ పెట్టక్కర్లేదు. వంటగదిలో మ్రగ్గడం గిన్నెలూ, కప్పులూ పట్టుకు తిరగడం మా దర్జాలకు తగదు!"

ఈసడింపుగా అని చరచరా పైకి వెళ్ళిపోయిన ఉమను నిస్తేజంగా చూస్తూ నిలబడిన భద్రమ్మ కనులనిండా నీరు చూచిన సుందరి మనసు గిలగిలలాడింది. తానేదో అపరాధం చేసినట్లుగా తల వాల్చుకున్నది.

సత్యమూర్తి నెమ్మదిగా తల్లిని సమీపించాడు.

"నువ్వు ఏ విషయంలోనూ కలుగజేసుకోకమ్మా. వాళ్ళ ఇష్టప్రకారం వుండనీయి."

మరింత నిర్ఘాంతపోయింది భద్రమ్మ.

"బాబూ! నీకూ నా మాట తప్పుగానే వున్నదా?"

"అమ్మా!" బాధగా కణతలు రుద్దుకున్నాడు. "తప్పొప్పుల సంగతి కాదు. వినని వాళ్ళకు ఎందుకు చెప్పాలని?"

'భగవంతుడా! నా కొడుకు కూడా ఎలా మారిపోయాడూ?' అనే వేదనా భావం వ్యక్తీకరించుతూన్న ఆమె ముఖాన్ని చూడలేక ముందు హాలులోనికి పోయాడు.

సుందరి స్థితి అడకత్తెరలో పోకగా మారింది.

'అటు అక్కకు నచ్చజెప్పలేను; ఆమె వినదు.'

'ఇటు పూర్తిగా పరాయివాడై పోయిన సత్యమూర్తితో ఏ చనవుతో మాట్లాడ గలను?'

28

ఉమ ఆప్యాయంగా వీడ్కోలిస్తూన్న వ్యక్తి ఎవరా అని ఆరాగా చూచిన సుందరి నివ్వెరపోయింది.

'శంకర్! వీడెందుకు వచ్చాడీవూరు?'

జాగ్రత్తగా ఉమచర్యలను కనిపెడుతూన్న సుందరి గ్రహించింది. రెండు

వేళలలో.

గదిలో కూర్చుని ఒకచే మంతనాలు వచ్చినప్పుడెల్లా గంటో రెండో గంటలో వుంటాడు.

సుందరి మనసున నూతన భయ సందేహాలు ఉత్పన్నమైనాయి.

ఆమె తనను గురించిన చింతా, విచారమూ విస్మరించింది ఇటీవల; కుటుంబం పరువూ ప్రతిష్ఠలు నిలిపిన దేవతామూర్తి సంతోషం కొరకు నేనేమి చేయగలను. అనే తపనతోనే సతమతమౌతూండగా ఇప్పుడీ క్రొత్త సమస్య!

"అతడెందుకు వస్తూన్నాడు అక్కా?" సాహసించి అడిగింది ఒకనాడు.

"ఏం, నీ స్నేహితులు నీ కోసం రారా?" కళ్ళెఱ్ఱజేసి ఎదురు సవాలు వేసింది ఉమ.

"కానీ .. బావ లేనప్పుడు రహస్యంగా ఎందుకు వస్తూన్నాడు?"

"నోర్ముయ్, హద్దులు మీరి మాట్లాడకు."

కర్తవ్యం స్ఫురించటంలేదు సుందరికి.

"మాకు బంధువు." అని అబద్ధం చెప్పింది ఒకనాడు ఆరాగా అడిగిన భద్రమ్మకు సుందరి.

వయస్సు మీరిన భద్రమ్మ లౌక్యాలు తెలియనిదే కావచ్చు కానీ లోకం పోకడలు ఎరుగని అమాయిక మాత్రం కాదు.

"మరి బంధువు అయితే నువ్వు మాట్లాడవేం?" ఈ ఎదురు ప్రశ్నకు తడబడింది సుందరి.

మరో అనృతం పలుకలేక ఏదో పనిమిషతో ఆమె సమక్షం నుండి తప్పుకొన్నది.

పెద్దవారి మనసున అనుమానాలు తేలికగా సమసిపోవు.

రాత్రి రెండు గంటలకు ఫోన్ మ్రోగుతూన్నది. ఎవ్వరూ మేల్కొనివున్నట్లు లేదు.

చాలాసేపు చూచిన భద్రమ్మ లేచి వెళ్ళింది.

సత్యమూర్తితో మాట్లాడవలెనని అడుగుతున్నారు ఎవరో.

"మేడమీది ఫోన్ పాడైంది కాబోలు. నేను పిలుచుకొస్తాను." అని పైకివెళ్ళిన భద్రమ్మ లాచుపామును చూచినట్లే జలదరింపుతో నిలబడిపోయింది.

ఉమ గదివేరు! సత్యమూర్తి గది వేరు!

ఇదేమిటి??

తన యెడల ఉమకు గల అయిష్టతను ఆరంభంలోనే గమనించిన భద్రమ్మ ఏనాడూ పైగదులలోనికి వెళ్ళలేదు; పరిశీలించలేదు.

ఈనాడే కాదు-ప్రతిరోజూ సత్యమూర్తి ఆ గదిలోనే పడుకొంటూన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది అక్కడ అమర్చివున్న సర్వ సామగ్రీ చూడగా.

నిత్యం సత్యమూర్తి వదనం చింతామగ్నమూ, గంభీరమూ అయి ఎందుకు వుంటూన్నదో ఆమె లీలగా గ్రహించ గలిగింది.

'ఏకైక కుమారుని సంసారపు స్థితి ఇంత హీనగతిలో వున్నదా?'

దుఃఖం పెల్లుబికి రాగా మౌనంగా క్రిందికి వచ్చేసింది అతడిని నిద్రలేపకనే.

'జీవితానికి అతి ముఖ్యమైన వివాహ విషయంలో ఎందుకింత తప్పటడుగు వేశాడు సత్యం? ఎంతో నిదానస్థుడే! అతివందనంగా ప్రవర్తించే లక్ష్మీరూపిణి సుందరిని వదలి ముళ్ళకంప వంటి ఉమపై ఎందుకు మోజుపడ్డాడు?'

ఈ సమాధానం తెలియని ప్రశ్న ఆ రాత్రంతా ఆమె మెదడును తినివేసింది.

ఉదయం లేస్తూనే ఉమ చేస్తూన్న హడావుడికి ఆమెకు అసలు సంగతి జ్ఞప్తికి వచ్చింది.

"రాత్రి ఫోన్ కాల్ రిసీవ్ చేసుకున్న మూర్ఖులెవరు? రిసీవర్ మళ్ళా దాని స్థానంలో వుంచాలని తెలియదా? అలా తీసి వదిలేశారు—ఫోన్ డిస్కనెక్టయింది."

నౌఖర్లెవరూ కూడా తమకు తెలియదని విన్నవించుకుంటున్నారు.

"అయ్యో, మరిచేపోయాను. నేనే ...రాత్రి రెండుగంటలకు ఫోన్ వచ్చేసరికి

మీరంతా నిద్రలలో వున్నారు. మరిచేపోయాను."

భద్రమ్మ మాటలు విని ఉమ శివమెత్తిపోయింది.

"ఎంతలోవాళ్ళు అంతలో వుండాలి. ఫోన్ ఎత్తిన తర్వాత తిరిగి సరిగా పెట్టాలని కూడా తెలియనివాళ్ళు అసలు దాని జోలికిపోవడమెందుకు తగుదునమ్మా అంటూ?"

భద్రమ్మ ముఖం వర్ణించనలవికానంత వివర్ణమైంది.

"ఉమా!"

కోపంగా అదిలించబోయిన సత్యమూర్తి సుందరి అభ్యర్థనను మన్నించి ప్రయత్నపూర్వకంగా తనకోపాన్ని దిగమ్రింగుకున్నాడు.

"చూడండీ, అక్క నోటికి హద్దూ పద్దూ లేదని తెలిసీ పరిస్థితుల్ని తీవ్రం చేయడం దేనికి? ప్లీజ్ . "

"మరో విధంగా భావించకండి అత్తయ్యగారూ, అక్క స్వభావమే అంత." క్షమాపణా పూర్వకంగా అన్నది.

భద్రమ్మపైకి తొణికే స్వభావమూ, నోటికొచ్చినట్టు పెటపెటా ప్రేలేనైజమూ గలదికాదు.

ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించినట్లే కన్పించింది పైకి.

కానీ ఉమను అహర్నిశలూ కనిపెడుతూ పరిశీలించసాగింది.

వివాహమై మూడు నెలలు మాత్రమే అయ్యింది. కానీ ఉమ ఏడవ నెల మోస్తూన్నదానిలా కన్పిస్తూన్నది. ఏమిటీ విపరీతం?

ఒకరి విషయాలు చాటుగా వినే స్వభావం లేకున్నా, ఇప్పుడు పనిమాలా అదే పనిగా పెట్టుకున్నది. ఉమ సత్యమూర్తిపై ఎప్పుడూ చిరబురలాడుతూనే వుంటుంది— మరి ఏకాంతంలో ఎలా ప్రవర్తిస్తుంది?

ఈ విషమ ప్రశ్నకు కూడా ఒకనాడు విషంలాంటి సమాధానం దొరికింది. ఉమా, సత్యమూర్తుల వాదోపవాదాలు చాటుగా వుండి విన్న భద్రమ్మకు సత్యం తేట తెల్లమైంది.

'ఛీ, ఈమె నా కోడలు కాదు. ఈ కాపురం నా కొడుకుది కాదు. ఒక్కగా నొక్క బిడ్డ. ప్రాణాలన్నీ వాడిమీదనే పెట్టుకు బ్రతుకుతున్నానే? వాడి బ్రతుకునిలా ఎందుకు చేశావు దేవుడా?' అని కుమిలికుమిలి ఏడ్చింది.

ఆ యింట మరొక్క లిప్తకాలం నిలబడినా తనకూ ఆ భ్రష్టత్వం సంక్రమించ గలదనే భయంతో గజగజలాడిపోయింది.

"ప్రక్కింటి పార్వతమ్మగారు చెప్పింది — వాళ్ళంతా యాత్రా స్పెషల్‌లో బయల్దేరుతున్నారు, నన్నూ రమ్మన్నది."

"అమ్మా! ఒక్కతెవూ...." సత్యమూర్తి మాటలు పూరింపలేకపోయాడు.

"ఫర్వాలేదు నాయనా! ఎందరు వెళ్ళటంలేదు? వంట్లో శక్తి వుండగానే తీర్థ యాత్రలన్నీ సేవించుకోనీయి. కాదనకు."

సత్యమూర్తి పరీక్షగా చూచాడు తల్లిని.

"అమ్మా! నామీద కోపంగానీ రాలేదు కదా?"

దుఃఖంతో జలపూర్ణమైన భద్రమ్మ కనులు పృథ్విపై నిలచాయి.

"నా కళ్ళకు ఒకే దీపానివి—నిన్ను చూచుకొని గర్వమే కాని కోపం వుండదు బాబూ నాకు."

"ఉమ . స్వభావమే అంత. తనవల్ల మనసు నొప్పించుకోవద్దమ్మా!"

పేలవంగా నవ్వింది భద్రమ్మ. "నేను అటువంటిదాననేనా బాబూ! తర్కించకు. నన్ను సంతోషంగా పంపు. జన్మ సార్థకం చేసుకోనీయి."

"ఉమను ఈ స్థితిలో వదలి " ఆఖరి అస్త్రం ప్రయోగించాడు.

అందుకూ ఆమె నీరసహాసమే జవాబైంది.

"వాళ్ళ తల్లిగారు వస్తారు. డాక్టర్లు వుండనే వున్నారు!....కోడల్ని ఈ స్థితిలో వదలి వెళ్ళిందని లోకులు అనుకుంటారు. అనుకోనీయి. నేనూ, నా చాదస్తాలూ ఉమకు ఉపకరించం బాబూ!"

బరువుగా నిట్టూర్చాడు సత్యమూర్తి. "వెళ్ళమ్మా! కనీసం నీ మనసుకైనా శాంతి లభించితే అదే చాలు!....ఒక్కగానొక్క కొడుకునై కన్నతల్లిని సుఖపెట్టలేక పోతున్నాను నన్ను మనసారా క్షమించమ్మా!" రెండు చేతులలో ముఖం దాచుకున్నాడు.

"సుందరీ!.. .సత్యాన్ని కాస్త నువ్వే కనిపెట్టి చూస్తూండు తల్లీ! నీవున్నావన్న ధైర్యంతోనే నేను వెళ్ళగల్గుతున్నాను."

సుందరికి మరీ మరీ చెప్పి వీడ్కోలు తీసుకున్నది భద్రమ్మ.

ఉమ ఆనందానికి పట్టపగ్గాలు లేవు.

'ముసలి దయ్యం పీడ వదిలింది' అనుకున్నది కసిగా.

29

"గుడ్ గాళ్!"

శంకర్ మెచ్చుకోలుగా, ప్రేమగా చూచాడు ఉమను.

"ఊఁ. మహా పొగిడావ్లే" ఉమ గారంగా చిరు కోపం ప్రదర్శిస్తోంది. "క్రొత్త కారు కొనుక్కోవాలని ఒకసారి అడిగాను. నలభై వేలు పంపారు. ఇప్పుడు డైమండ్ నెక్లెస్ కొంటానంటే లక్ష పంపింది మమ్మీ."

"అందుకేగా మంచి అమ్మాయివంటున్నాను."

"ఏమో శంకర్, నాకు భయంగా వున్నది. ఎప్పుడైనా మమ్మీ డాడీ వచ్చి ఏవి నీవు కొన్న వస్తువులని అడిగితే ఏం చెప్పేది?"

"పిచ్చిదానా!" నవ్వేస్తూ డ్రాఫ్టును జేబులో భద్రపరచుకున్నాడు శంకర్. "సమయానుకూలంగా ఏదో ఓ అబద్ధం చెప్పేయాలి మరి. ఈ డబ్బు లేనిదే మరి మనం ఒకటయ్యేదెలాగ? నా భార్యకు ఎంతో అంత యిచ్చి వదిలించుకోవాలి. నీ సత్యంగాడిని అడ్డు తొలగించుకోవాలి, అప్పుడు మన పెళ్ళి."

"అవన్నీ సరే. కానీ నా కేమిటో భయంగావున్నది. ప్లీజ్. ఇక డబ్బు అడగకు నన్ను."

అలవోకగా నవ్వి మాట మార్చాడు శంకర్.

"ఇంతకీ నీ భర్త యింకా ప్రవరాఖ్యుడేనా?" అన్నాడు ఆమె సరసనే కూర్చుని దగ్గరకు తీసుకుంటూ.

"ఆ. వట్టి జడ పదార్థం" కసిగా అన్నది.

"మైగాడ్. ఇంత అందాలరాశిని ఎదురుగా అలా వదలిపెట్టి వ్రతం పాటించుతూన్నాడంటే సత్యంగాడు దేవుడా అన్పిస్తోంది . . .దేవుళ్ళకు కూడా నీలాంటి రంభలను చూచి మతులు చెడిన సందర్భాలు విన్నాం మరి."

తన అందాన్ని పొగిడిన యువకునివద్ద ఉమకు మంచిచెడులమీద క్షణజ్ఞానం వుండదు. శరీరంమీద స్పృహ వుండదు.

"ఇదివరకూ యిలాగే తీపితీపి మాటలు చెప్పావ్. తీరా ఎవతెనో పెళ్ళి చేసుకున్నావ్!" గోముగా అన్నది అతడి ఒడిలో కరగిపోతూ.

"అయితే ఏం తక్కువైంది చెప్పు? ఇలా దొంగతనంగా కలుసుకోవడంలోనే మజా వుంది. వెధవ పెళ్ళి. చీకాకు తప్ప ఏముంది? అందుకేగా దానికి విడాకులిచ్చి పారేస్తున్నాను? కొద్దినెలలు ఓపికపట్టు. ఇక మనదే రాజ్యం."

ఈ శంకర్ ఉమల గూడుపుఠాణీ ఏమిటో ఎంతకూ బోధపడలేదు సుందరికి. కానీ ఉమకు గల వేలంవెర్రి అలవాట్లు తెలిసినది కావటంవలన కొన్ని విషయాలను ఊహించుకున్నది.

రోజూ ఉదయం వేళల్లో శివరావూ మీనాక్షీ ఒకసారి ఫోన్‌లో మాట్లాడ్తూంటారు కుమార్తెలతో. అయితే ఆ సమయంలో రహస్యాలు మాట్లాడగల అవకాశం లేదు సుందరికి. సత్యమూర్తితో ఏమీ చెప్పగల ధైర్యం వుండే లేదు.

ఉమ యింట లేని సదవకాశం చూచి తండ్రికి ఆఫీసుకు ట్రంకాల్ చేసింది.

"డాడీ! మీరు వచ్చి కొద్దిరోజులు యిక్కడ వుంటే బాగుంటుంది డాడీ."

"నా పనుల సంగతి తెలియదామ్మా? ఏం, బెంగబెట్టుకున్నావా నా మీద?"

"డాడీ! అక్కలో ఏమీ మార్పు లేదు."

"అంటే?"

"ఎప్పుడూ ఇల్లు పట్టకుండా తిరుగుళ్ళూ, స్నేహాలూ, మిమ్మల్ని డబ్బుకు వేధించుతూన్నదని నా అనుమానం."

డబ్బా? ఆఁ. క్రొత్త కారు కొంటానంటె ఓ యాభై వేలు పంపాను. అంతేగా?"

"ప్లీజ్ డాడీ, ఎక్స్‌క్యూజ్ మీ. డబ్బు పంపకండి. తగలేస్తోంది. కారూ లేదు ఏమీలేదు."

వెంటనే శివరావు యింటికి వెళ్ళాడు.

మీనాక్షి ఎందువల్లనో యింటివద్దనే వున్నది.

"నువ్వీమధ్య ఉమ కేమైనా డబ్బు పంపావా?"

ఈ సూటి ప్రశ్న మీనాక్షిని కలవరపరచింది.

"మాట్లాడవేం?"

"ఏదో కొద్దిగా . ." నసిగింది.

"అదే—'ఎంతా?' అని?" నిలదీసినట్లే అడిగాడు.

"డైమండ్ నెక్లెస్ కొనుక్కుంటానంటే ఓ లక్ష పంపాను."

"నీకు డబ్బు ఎక్కడిది?"

"ఏమిటి మీరనేది?" మీనాక్షిలోని చండిక నిద్ర లేచింది. "నాకు డబ్బు లేక పోతే ఈ ప్రపంచంలో ఏ ఆడదానివద్ద వుంటుంది?"

"హోహో! అలా కోపం తెచ్చుకోకు. అంత రొక్కం నన్నడగకుండా ఏలా సమకూర్చగలిగావని?"

"ఈ మాత్రానికి మిమ్మల్నెందుకూ అడగడం? ఎటూ పాత నగలు తరతరాలవి అలా పడివుండనే వున్నాయి బ్యాంకి లాకర్స్‌లో. వాటిలో కొన్ని మార్చేశాను."

"ఉద్ధరించావ్‌లే. ఇలా తల్లీ కూతుళ్ళు చిత్తమొచ్చినట్టు ఖర్చుచేసి ఎప్పుడో నా గొంతుమీదికి తెస్తారు. ఈ రోజుల్లో ప్రతి పైసాకూ లెక్కలూ, వివరాలూ చూపాలని తెలుసా నీకు?"

మీనాక్షి మాట్లాడలేదు.

"ఇక నాకు తెలియకుండా ఇలాంటి పనులు చేయకు. ఉమ కారూ కొనలేదు, వజ్రాలహారమూ కొనలేదనే నా అనుమానం."

"మరి ....డబ్బంతా ఎందుకడుగుతోందీ?"

"ఒకసారి వెళ్ళి చూడాలి...... అన్నట్టు ప్రసవపు తేదీ ఎప్పుడూ?"

చెప్పింది మీనాక్షి.

"తీసుకొచ్చేద్దామనీ, టైముదగ్గర పడినకొలదీ శ్రమ అనీ చెప్పాను. ఏమైనా గుర్తున్నదా?"

"డాక్టర్ మంచిచేనట. అక్కడే అంతా జరుగుతుందనీ, ఇక్కడకు రాదనీ వ్రాశాడు సత్యమూర్తి."

"ఏమిటీ?! ఎంతటివాడయ్యాడూ ఎందుకూ కొరగానివాడు! అదేమిటో నేను చూస్తాను. ఈ రాత్రే నేను ప్రయాణమై వెళ్తున్నాను. మీరు అడ్డుపుల్ల వేయకండి." తీవ్రంగా అన్నది.

"నిజమే. మొదటిసారి ఏం తెలుస్తుందీ పాపం? ఏమిటో మరి సత్యం యిలా పట్టుబడ్తున్నాడు?"

"అంతా కుదురుస్తాలెండి. నేను వెళ్ళి తీసుకొస్తాగా?"

భర్త తన పక్షంగా మాట్లాడడంవల్ల ఆమెకు అందల మెక్కినంత ఆనంద మైంది.

అదంతా మరుక్షణంలోనే హారతి కర్పూరంలా హరించుకుపోయింది మిసెస్ కైలాసం ఫోన్‌కాల్ రావడంతో.

"లేనని చెప్పేద్దూ." అంటూ మాడిన ముఖంతో అంటూన్న భార్యను విస్మయంగా చూచాడు శివరావు.

"ఏం సంగతి? మీ స్నేహమంతా ఏమైపోయింది? కొంపదీసి ఆవిడ కూడా

నిన్నేం దబ్బడగడం లేదుకదా?"

మీనాక్షి గుండె గుభేలుమన్నది. భర్త హాస్యంగా అన్నాసరే.

భర్తకు అనుమానం రాకూడదంటే ఆమెతో మాట్లాడి తీరాలి ప్రస్తుతం.

మీనాక్షి భయపడినంతా జరిగింది.

"అర్జంటుగా ఓ పాతికవేలు సర్దుదురూ మీనాక్షిగారూ. ఏమనుకోకండి. కామేశ్వరి సర్దుతుందనుకున్నాను కానీ లేదనేసింది — ఏం చేస్తోందో మరి డాక్టరీమీద వచ్చేదంతా! మిమ్మల్నడగక తప్పలేదు మరి. వారంరోజుల్లో సర్దేస్తాలెండి పాత డబ్బూ ఇదీ అంతా. అయినా మనలో మనకేం లెఖ్ఖలు లెండి. సుందరి నా కోడలేగా? పెళ్ళి టైంలో లెఖ్ఖ జూచుకుందాం ఇవన్నీ."

మీనాక్షినుండి మరోరకం సమాధానం వినగోరనట్లుగా ఫోన్ పెట్టేసింది.

ఎదురుగా భర్త వుండడంవల్ల మీనాక్షి 'ఆఁ' 'ఊఁ'లతో సరిపెట్టింది ఒక్క మాట మాట్లాడకుండా.

"ఏమిటటా? ఎక్కడైనా మీటింగు వున్నదా ఏం?" తేలికగా నవ్వేస్తూ, అంతలో గుర్తు వచ్చినట్లుగా చెప్పాడు.

"అన్నట్టు, నీకిది తెలుసా? కైలాసం బాగా దివాళా తీశాడని ఒకటే గొడవగా వుంది. కొంపా గోడూ అమ్మినా తీరవనీ, నెత్తిన కొంగేననీ— మార్కెట్‌లో అందరూ అనుకోవడమే."

మీనాక్షి ముఖాన కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు.

"అటు ఆ వెంకటేష్ కొడుకు— కుమార్‌గాడికోసం ఒకటే యిదయ్యే దానవు— చూశావా వాడి రాత ఎలా వుందో?"

"ఏమిటీ?" అడగలేక అడిగింది.

"ఏమైంది నీకీమధ్య? మీ మహిళామండలి నాగరీకమణుల వార్తలే నీకు తెలియకుండా పోతున్నాయి?"

"ఏమిటో చెప్పురూ."

"ఎవతె తోటో వెధవ స్నేహాలు పెట్టుకున్నాడట. దాని సంబంధీకుడెవడో కాల్చిపారేశాడట వాడిని. శవాన్ని చూచుకొనే పాటి అదృష్టం కూడా లేకపోయింది తల్లికీ తండ్రికీ. మన ఉమ గీత తిన్నగా వుంది. కళ్ళెదుట వున్న ఆణిముత్యాలను కాదని ఎవడెవడికోసమో ఇదౌతూంటావు నువ్వు. వాళ్ళ వెధవ చరిత్రలెలా వుంటాయో చూడు .. వెళ్తున్నానూ— నీ ప్రయాణం సమయానికి వస్తాన్లే."

భర్త ఎదుట వున్నంతసేపూ ఎలాగో ప్రాణాలు ఉగ్గబట్టి నిలడిన మీనాక్షి కుప్ప కూలిపోయింది.

'ఓసీ మిసెస్ కైలాసం! కాదు మిసెస్ పిశాచం! బ్రతికుండగానే దెయ్యానివై పీడిస్తున్నావటే నన్ను? గతంలో అప్పుడప్పుడు రెండూ మూడూ వేలుగా తీసుకున్న

మొత్తం ఇరవై వేలూకాక ఇప్పుడు ఒక్కసారే పాతిక ..! ఏది దారి?'

చరాచర పదార్థజాలమంతా గిర్రున తిరుగుతూన్నట్లే అయ్యింది, ఆ కర్తవ్య మూఢురాలి కనులముందు.

ఉమను తప్పుడు దారిలో కీడ్చిన కుమార్ మరణానికి పండుగ చేసుకోవాలని వున్నది మీనాక్షికి. కానీ కంటిలో నలుసులా ఈ మిసెస్ కైలాసం. దీని పీడ విరగడయ్యేదెలా? ఇటు డబ్బు గుంజుతోంది; అటు సుందరి తన కోడలంటోంది. ఈ దివాలా తీసిన దాని కొడుక్కి ఎలాచేయడం పిల్లని? కాదంటే రహస్యం బయట కీడుస్తుందా?

తల తిరిగిపోసాగింది ఆలోచించినకొలదీ.

30

అనుకున్నట్టుగా తనను తీసుకు వెళ్ళడానికేకాక అదనుకు కూడా తల్లి రాక పోవడం ఉమకు ఆశాభంగం కలించడమేకాదు, పిచ్చెక్కించినట్లే అయ్యింది.

'మమ్మీ నన్నిలా వదిలేసిందేమిటీ? ఛీఛీ. ఈ పిల్లాడిని పెంచుకుంటూ కూర్చోవాలా నేను? పథకం అంతా మరచిపోయిందా?' ఉమ నిస్సహాయ క్రోధంతో ఉడికి పోతోంది.

"మగబిడ్డ" అని ఉత్సాహంగా చెప్పిన నర్సు విస్మయంగా చూచింది సత్యమూర్తి వదనంలోని నిర్లిప్తతను. ఆమె అనుభవంలో యిటువంటివారిని చూడలేదు.

'ప్రథమ సంతానం — అదీ మగశిశువు. ఈ జడపదార్థం సంతోషించదేం?'

నర్సు ముఖంలోని భావాన్ని స్పష్టంగా చదవగలిగిన సత్యమూర్తికి తన పొరపాటు తెలిసివచ్చింది.

'భగవాన్! ఇకనుండి మరో నాటకం కూడా ప్రారంభించాలన్న మాట. ఉమకు భర్తగా నటించుతున్నట్లే యిక ఆ పిల్లవాడికి తండ్రిగా ప్రేమ ఒలికించుతూండాలన్న మాట!'

"ఇదిగో" చేతికి ఎంతవచ్చిందో కూడ చూచుకోకుండా అందించిన పచ్చ నోట్లను చూచాక నర్సు ముఖం వికసించింది.

"ఎంతైనా రావాలని ప్రయత్నించా మమ్మా. ఏం చేయను? మీ మమ్మీ వస్తూన్న కారుకు మద్రాసు వదలి పదిమైళ్ళు వెళ్ళగానే యాక్సిడెంటు జరిగింది ."

"హా(. మమ్మీ ఎలావుంది?" దుఃఖంతో అడిగింది సుందరి.

"బాగానే వుంది. కొంచం దెబ్బలు. ఖంగారులేదు. ఉమా, బిడ్డా హాయిగా వున్నారు కదా."

"ఆ(. సుఖంగా వున్నారు. ప్లీజ్ డాడీ — మమ్మీ నిజంగా బాగుందా?"

"పిచ్చితల్లీ, లేకుంటే నేనిలా ఎలా మాట్లాడగలను? ఏమీ ఫర్వాలేదు కానీ ఓ నెల మంచంమీదే వుండాలి. కాళ్ళ ఎముకలు విరిగాయి."

సుందరి ఏడుస్తూ, ఏమి మాట్లాడలేకుండా వుండడంవల్ల, ప్రక్కనేవున్న సత్యమూర్తి రిసీవర్ తనచేతికి తీసుకున్నాడు.

విచారం వెలిబుచ్చిన సత్యమూర్తిని ప్రేమగా మందలించాడు శివరావు.

"నోనో, ఏవో అప్పుడప్పుడు జరుగుతూనే వుంటాయి. బెంబేలుపడితే ఎలా? ఇది విచారించవలసిన సమయంకాదు సత్యం. నా జీవితంలో యింత ఆనందకరమైన దినం మునుపెన్నడూ రాలేదు. నాకు కొడుకులు లేకపోయినా మనుమడు వున్నాడు; నువ్వు ఈ యింటికి మగబిడ్డను అందించావు ." ఒకమాటకంటె ఒకమాట ఉత్సాహంతో ఉరుకుతూన్నది.

ఇక్కడ శ్రోత మనసులో ఆరనిమంటలు ప్రజ్వరిల్లుతున్నాయి.

"నెల ఎంతలో తిరిగివస్తుంది— మేము వచ్చాక బారసాల చక్కగా చేసుకోవాలి— నువ్వు ఎటువంటి అభ్యంతరాలూ చెప్పేందుకు వీల్లేదు. బారసాల అక్కడే చేద్దాం— తర్వాత అన్నప్రాశనకు యిక్కడకు తీసుకొస్తాను "

అడ్డు తగలకపోతే ఆయన ఆ పసివాడికి పుట్టబోయే పసివాడి వేడుకలకు కూడా ఇప్పుడే ఆ టెలిఫోన్‌లోనే పథకాలువేసే ప్రమాదం తోచింది సత్యమూర్తికి.

"మీ ఇష్టం లెండి . అత్తగారి విషయం రోజూ తెలియజేస్తారుగా?"

"ఆఁ. ఆఁ. ఉమ ఆరోగ్యం జాగ్రత్త. బాబుకోసరం మంచి ఆయాలు దొరుకుతారా, ఇక్కడనుండి పంపనా?"

"దొరికిందండి. తల్లీ బిడ్డలను కంటికి రెప్పగా కాచుకునే మనిషి దొరికింది."

"ఊఁహూఁ. తెలివైనవాడివేనే! ముందే అన్ని ఏర్పాట్లూ చేసేశావన్న మాట! రోజూ ఉదయం, రాత్రీ కూడా నాతో మాట్లాడుతూండు మరి."

విచారంగా కుర్చీలో కూలబడిన సుందరి వెసచూచాడు సత్యమూర్తి.

"సుందరీ. కొన్ని సంఘటనలు విచారకరమైనవే అయినా, మంచికే జరిగాయని అనుకోవాలేమో!"

"ఏమిటీ? చేతులూ కాళ్ళూ విరగడం కూడా మంచికేనా? లేనిపోని నేరాలు నెత్తిన రుద్దుకోవడం కూడా మంచికేనా?" ఆవేశంగా అడిగింది.

"రెండో ప్రశ్నకు నేనేమీ చెప్పలేనుగానీ మీ అమ్మగారే వస్తే పరిస్థితులింత శాంతంగా వుండేవి కావేమో? పసివాడి అదృష్టం అంతా."

"అయ్యో. అదృష్టవంతుడని వేరే చెప్పాలా? నాన్నగారికి అంతా చెప్పేయాలన్నంత ఆవేశం వచ్చింది నాకు తెలుసా?"

"ప్లీజ్. ఎప్పుడూ అంత పని చేయకండి. ఆ దేవతామూర్తి ఆనందాన్ని హరించకండి."

సాగిపోతూన్న అతడిని చూస్తూ తనలోతాను గౌరవంగా తలపోసింది: 'మీ కంటె దేవతలూ, పూజనీయులూ ఎవరు? మానవరూపంలోనున్న దేవతలు మీరు.'

FREE !! ఉచితం !

పాప విముక్తి కలిగించే యేసు

ఏ పర్వత శిఖరాగ్రములలోనో జన్మించి, దేశములు తిరిగి, నదులంతా చివరికి సాగరజలాలలో ఐక్యమైనట్లు, ఏ మతములో జన్మించిన, చివరికి ఒకే దేవునియందు మానవులు మిళితమౌతారని చాలామంది విశ్వాసం.

అయితే పాపమునుండి విడుదల లేకున్న మనలో ఎంత మంచితనమున్న "విముక్తి" అనేది మానవులకుండదు. వ్యాధిగ్రస్తుడు బాగుపడాలంటే ఏ వ్యాధికి తగిన ఆ ఔషధము సరియైన మోతాదులో అందజేయాలి. పాపమనే వ్యాధితో బాధపడే వ్యక్తికి కూడ నిష్కపటమైన హృదయం, నిజాయితీ ఉన్నంతమాత్రానికి చాలదు. ఎందుకనగా మానవుడు పాటించే నీతి దైవదృష్టిలో మురికి గుడ్డలతో సమానము. మానవుడు తన స్వశక్తితో ఎంత నీతిగ బ్రతకాలన్న, తన నీతి దేవుడు కోరిన నీతికి ఎన్నడూ సరితూగదు. దేవుడు కోరిన నీతి గలిగి ఈ లోకములో జీవించినవాడు క్రీస్తు ఒక్కడే. ఆయన మానవుల పాపము నిమిత్తము ప్రాయశ్చిత్త బలి యర్పణగ తన శరీరమును సమర్పించాడు కాబట్టి, ఆయన ద్వారా మానవులందరికి పాప క్షమాపణ కలుగును. "నేనే మార్గము. సత్యము, జీవమును. నా ద్వారానే తప్ప ఎవ్వడును తండ్రి యొద్దకు రాలేడు" అని పలికిన క్రీస్తును గూర్చి తెలుసుకున్నారా?

—చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం! ఉచితం! ఉచితం!

మీకు బైబిల్‌కు సంబంధించిన ఉచితంగా లభించే అందమైన పుస్తకాలు కావాలనుకుంటే, ఒక పోస్టు కార్డుమీద అడ్రసు స్పష్టంగా వ్రాసి మాకు పంపండి. పోస్టు ఖర్చులు కూడ మేమే భరించి మీకు ఉచితంగా పుస్తకం పంపుతాము.

ఇదీ అడ్రస్

FAR CORNERS
Post Box - 315
Vijayawada - 2
ఫార్ కార్నర్స్
పోస్టు బాక్స్: 315
విజయవాడ-2

Gospel Message Inserted by FAR CORNERS, Post Box 315, Vijayawada - 520002.



మధ్యతరగతి మందహాసం

—చెజ్జారి సీతారాజేశ్వరరావు

శ్రీనివాసరావు కారు దగ్గరకి నడచాడు.

శారద గుమ్మాలు చివరదాకా వెళ్ళి "మరచిపోకురా అన్నయ్యా . మీబావగారి ప్రమోషన్ సంగతి" అన్నది. శ్రీనివాసరావు తలూపాడు. కారు స్టార్టయింది. నాకేసి వీడ్కోలుగా చూసి నవ్వాడు. చేతులు ఆడించాను!

"వీధిలోకిపోయి కూడ చెప్పాలా?" శారద చేసిన పని నాకేం నచ్చలేదు. ఇంట్లోకి రాగానే ఆమె మీద చిటపటలాడాను.

"వాడుత్త మందమతండీ. ఇట్టే మరచిపోతాడు. కాగితం రాసిచ్చారనుకోండి. అయినా మరోసారి చెబితే తప్పేముంది?"

"ఏంలేదు....ఏముంది? తప్పంతా నాది. ఒకరి దయాదాక్షిణ్యాలకి ఆధారపడట మేమిటి! ఎప్పుడోప్పుడు వస్తుంది ప్రమోషన్!" నా మనసంతా కంపరంరేగుతోంది.

"కావలసిన వాడు కదానని చెప్పాను. ఎం.పీగా వుండి చెల్లెలుకి ఆ మాత్రం సాయం చెయ్యలేడా?" శారద సహజంగానే మాట్లాడింది. ఇంతలో పిల్లలు స్కూలునుంచి రావడంతో వంటింటిలోకి వెళ్ళింది. శారద చేసిన పని నాకేం నచ్చలేదు. నా పనికోసం మా బావమరది మీద ఆధారపడటం నాకు తలవంపుగా, బాధగా వుంది.

శారద గ్లాసు నాకిస్తూ. "ముందర సేమ్యా తీసుకోండి ...ఆనిక తీరిగ్గా విచారిద్దురుగాని!" మందహాసం చేసింది. శారద భంగిమ, అభినయం నన్ను ఆహ్లాదపరిచింది.

రోజులు గడిచిపోతున్నాయి. ఈ విషయాన్ని నేను దాదాపు మరిచిపోయాను. జ్ఞాపకం వున్నా శ్రీనివాసరావు అంత ఇదిగా ప్రయత్నిస్తాడాని నిర్లక్ష్యం చేసేశాను. ఇరవైరోజుల్లో ఆఫీసుకి నా ప్రమోషన్ ఆర్డర్ వచ్చింది. ఏలూరు బదిలీ చేస్తూ!

నాలో ఆనందం సున్న! శారదని అడ్డం వేసుకుని సాధించిన విజయం. ఇందులో నా ప్రయోజకత్వం సున్న. పురుషాహంకారం నన్ను నిద్రపోనివ్వలేదు. చాలా అల్పజీవిని నేను. ఆడదాని సాయంతో అందలం ఎక్కాను!

"చూశారా ..మా అన్నయ్య అంటే చేసేస్తాడు." శారద సంబరపడిపోయింది.

"ఇందులో గంతులెయ్యడానికేముంది? లిస్టులో నా పేరు ఎప్పుడో ఎక్కింది. రాకేం చేస్తుంది?" అన్నాకసిగా. నా వల్లే

నా కుపకారం జంగందనుక ఎడంల
తృప్తి కనిపించింది.

ఏలూరు మకాం మార్చాక ఏదో పని మీద గుంటూరు వెళ్ళాను. అకస్మాత్తుగా అక్కడ రెడ్డినాయుడు కనిపించాడు. నన్ను చూపి ఎంతో ఇదయ్యాడు. మాస్నేహితం అలాంటింది. వాడు కంట్రాక్టరుగా, నేను ఆఫీసర్‌గాకాక బాల్య అనుభూతితో చాలా సేపు మాట్లాడుకున్నాం. ఇంటికిరమ్మని బలవంతం పెట్టాడు. వెంటనే బయలుదేర వలిసి వున్నా వాడి మాట తీసెయ్యలేక లంచ్‌వరకూ ఆగాను!

"మీ శ్రీమతి దర్శనం అవదేం?" డ్రాయింగ్‌రూంలో చాలసేపు కూర్చున్నాక అడిగాను.

"ఈసరికి వచ్చెయ్యాలి. వెల్ఫేర్ మినిష్టర్ ప్రోగ్రాం వుంది టౌన్‌లో. మా ఆవిడ వైస్ జిల్లాగవర్నర్ తెల్సా?" సగర్వంగా చెప్పాడు.

రెండింటికి దమయంతి రాగానే భోజ నాలకి కూర్చున్నాం.

"నీ కోసమే ఆగాం. వెళ్ళిన పనయిందా?" కుతూహలంగా అడిగాడు.

దమయంతి సంకోచిస్తున్నట్లుచూసింది

"ఫర్వాలేదులే...వీడు మనవాడే. . కంట్రాక్టు దొరికిందా?"

దమయంతి అంగీకారంగా తలూపగానే రెడ్డినాయుడో పున్నమి కనిపించింది. "చూశావా చలపతీ ..పదిలక్షల టెండర్ సంపాదించింది భార్యామణి. . నేనింత అభివృద్ధిలోనికి రావడానికి కారణం దమ యంతే సుమా!"

"ఊరుకోండి ..మీరు మరీను" దమ యంతి అభిమానంగా కోప్పడింది.

ఆ రాత్రి ఇంటకు వచ్చేశాను. ప్రయా ణం అలసటవల్ల పెందరాళే మెలకువ వచ్చే సింది. ఇక నిద్రపట్టే అవకాశం లేదని వరండాలో సిగరెట్ కాల్చుకుంటూ కూర్చున్నాను.

అప్పలమ్మ గుమ్మాలు కడుగుతోంది. ఇంతలో ఎవరో పిలిచారు ఆమెని. కిటికీ లోనుంచి చూశాను. ఆఫీసు జవాను ముత్యాలు. సరిగ్గా పనిచెయ్యని కారణానికి వారంరోజులు సస్పెండు చేశాను. ఆ విషయం మాట్లాడడానికి వచ్చాడను కున్నాను. కాని వాడు లోపలకి రాలేదు. బయట పెళ్ళాంతోనే మాట్లాడు తున్నాడు.

"బాబుగారు ఇంకా నెగలేదు. రాతిరి ఏడకో దూరంపోయి వచ్చినారు. తీరిగ్గా సూసుకుని సెప్పాలి. అయినా ఎదవ పనులు మానేసి తిన్నగా శావరా అని నేను సెప్పడంలేదా ఇనుకోపోతే నీ కరమ" మొగుడ్ని కేకలేస్తోంది.

"ఈ సారికి సెప్పవే. ఈడ్నుంచి తిన్నగా నేకపోతే అడుగు."

"సర్లే .. బాబుగారు లేవనీ ఇంటికి పోయిరా."

నా మనసులో సంచలనం బయదేరింది. పైవర్గం మనిషి రెడ్డినాయుడు భార్యద్వారా సోపానాలు నిర్మించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాడు. సమాజంలో చివరి వర్గం ప్రతినిధి ముత్యాలు పెళ్ళాం ద్వారా సాయం పొందడం తప్పనుకోవడంలేదు. మరి నా గ్లానికి కారణం ఏమిటి? అదే మధ్య తరగతి మందహాసం.

శారద కాఫీ తెచ్చింది.

"నువ్వు కూడా నా అదృష్టం శారదా" అంటూ ఆమెని దగ్గరకి తీసుకున్నాను.●●●

సైన్యం

జ్వాలాముఖి

"ఎల్లిరాయే తల్లి ఎల్లిరా — ఎందు కేడుస్తావే ఎర్రి మొగవా! — అత్తోరింటి కెల్తున్నావా! యేటి — మా బతుకుల్ని బంగారం చేయడాని కెళ్తున్నాయే తల్లి — గుడిశల్లో గునుస్తూన్న పానాలకి సంజీవిని తేవడానికెళ్తున్నావే పిచ్చిపిల్ల. ఈ రోగాల గూడానికి అమృతం తెస్తావే."

అందరూ ఓదారుస్తున్నారు. ధైర్యం ఇస్తున్నారు. వెళ్ళిపొమ్మంటున్నారు. తనను మాత్రం గుడిశల్ని వదలి వుండలేని మమకారం వేధిస్తూ వుంది. తను దూరమైతే ఈ దిక్కూ మొక్కూ లేని పసి వాళ్ళని కనిపెట్టేదెవరు? అవును తాను కూడా వెళ్ళడానికి సిద్ధపడింది ఎవరి కోసం? ఈ దుఃఖితులకోసమే — ఆరేడేళ్ళ ప్రవాస జీవితం — అయినా వెళ్ళక తప్పదు. చీకటి తలుపులు తెరవాలి.

"ఏందే వెర్రి మొగవా? అలా నిలబడి పోనావేంటి? పరధ్యాన్నం వస్తే బతుక్కే పెమాదం! అసలే ఆడపిల్లవి. ఆపై మొఖం చెల్లదు. దానికి తోడు జాలి గుండె. అందుకు తగ్గట్టు తెగని ఆలోశన్లు. ఇట్టాగైతే కష్టమే తల్లి. బేగు నడు బండి టైం అయింది."

పొంగివస్తూన్న దుఃఖాన్ని సముద్రమంతటి గూడెం ప్రేమలో ఎలా తమాయించుకోవాలో తోచడం లేదు తనకు. వీళ్ళ ప్రేమలు తనని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఒకొక్కరూ ఒక్కొక్క వస్తువు చొప్పున తెచ్చిస్తున్నారు, హెచ్చరిస్తున్నారు. ఆపాదమస్తకం తాను కదిలిపోతూ వుంది. చలికాలంకోసం ఒకరు గొంగళి తెచ్చిస్తే మరొకరు చెప్పులు కుట్టుకొచ్చారు. కాదనలేని సమిష్టి కృషి — అందుకే తను వెళ్ళక తప్పదు.

"ఇంకా రంగడు రాలేదా? బండి టైం అయిపోతా వుంది. అదిగదిగో వస్తున్నాడు — వాడికెన్ని యూనియను గొడవలు."

రిక్షాను సింగారించుకొని రంగడు రానే వచ్చాడు. రావటంతోటే పెట్టా వగైరా రిక్షా ఎక్కించేశాడు. కూచోమని సీటును చరిచాడు. తాను కూచుంది. జోగులు తాత ఆఖరి సారిగా హెచ్చరికలు చేస్తున్నాడు. గూడానికి గూడెం అభయ హస్తం ఎత్తి జేజేలు టాటాలు పలుకుతూంది.

గూడెం వారి అభయహస్తాల జ్ఞాపకాల కోసం తను భద్రపరచుకొన్న డైరీని అందులోని చిన్నారి చేతుల అద్దకాల్ని ఒక్కసారి వెదకి చూసుకొంది. తీరా


పెజీలు తిప్పేసరికి దృష్టిని ముంచళాయి పెల్లుబికిన ప్రేమ కన్నీళ్ళు. అనీ సర్దుకుంది. రిక్షా జోరుగా పోతోంది. రంగడు ఎంత హుషారుగా సాగనంపవచ్చాడు. అతనే కాకుంటే తనకీ చదువు సాధ్యమయ్యేది కాదు. ఎలా తన చదువును గూడెం ఉద్యమంగా మార్చాడు. రిక్షా యూనియన్, సోడాబండ్లు, కిళ్ళీకొట్లు. పల్లీకాయల వాళ్ళు తనకు చదువు చెప్పించడానికి ఎలా ముందుకొచ్చారు. రంగడే లేకుంటే గూడానికే చిరునామా వుండేది కాదు. అందరి బాధ రంగడిబాధ. ఆదర్శాల జీవి. అతనంటే తనకిష్టమే కాని అతనికి తీరికెక్కడిది? అస్తమానం లోకం మరమ్మత్తు.

"ఏం సుజాతా! మళ్ళీ కలల్లోకి వెళ్ళావా? టైం లేదు స్టేషన్ వచ్చేసింది" అనడం ఆలస్యం, సుజాత రిక్షా దూకినట్లుగా దిగేసింది. అప్పటికే రంగడివాళ్ళు రైల్లో సీటు సంపాదించి ఎదురు చూస్తున్నారు. అంతా తలా ఒక మూటా పెట్టా మోసుకెళ్ళి రైల్లో పడేశారు. క్రిక్కిరిసిన జనం నుండి ఈదుకుంటూ వెళ్ళి సీటులో కూచో గలిగింది సుజాత. రైలు కదిలింది. రంగడి ముఖాన్ని చూద్దామన్నా కిటికీదాకా వెళ్ళేట్లులేదు. ఒకటే రద్దీ. ఎలాగో రంగడందించిన కొత్తపుస్తకం 'అమ్మ' అందుకోగలిగింది. అందుకుంటూ అతని ఆకాశమంత ఆత్మను అరచేతుల్లో చూసి తట్టింది తన్మయత్వంలో. రంగడి చేయి బయటికి వెళ్ళిపోయింది. పుస్తకం తన చేతుల్లో మిగిలిపోయింది. వినిపించి వినిపించనట్లు రంగడి హెచ్చరికలు వినవస్తున్నాయి. రైలు వేగం అందుకుంది.

మళ్ళీ సుజాత తనలోకి వచ్చేసింది. గూడెంలోని గుడిశ గుడిశ, గురించి ఆలోచించసాగింది. చూలాలు లక్ష్మక్క ఎలా పురుడు పోసుకుంటోందో ఏమో! బాలెంత పద్మక్క ఆరోగ్యమేంకాను. తాను లేకుంటే జోగుల్తాత ఎలావుంటాడు. మధ్యరాత్రి కొచ్చినా రంగడి కన్నం పెట్టేదెవరు? గూడెంవారి పసివాళ్ళకు చందమామ కథలు చెప్పే దెవరు? రంగడొక్కడు ఎన్నని చూస్తాడు గూడెంలో.

గూడాన్ని తలలో మోస్తూన్న సుజాతను "ఏయ్ నిన్నే —— టికెట్టు వుందా లేదా? ఏమిటా పరాకు??" "సారీ ఇదిగో అండీ" అని అందించిన టికెట్టును తీసుకొని టీసీ చెక్కింగు గుర్తుగా గుండె గుర్తు వేసి అడ్డంగా బాణం గీశాడు కొంటెగా. అది చూసుకున్న సుజాత ఏమి తోచక అలాగే వుండిపోయింది. చుట్టూ చూసింది. నిద్రిస్తున్న వాళ్ళు నిద్రను నటిస్తున్న వాళ్ళు తనని ఆపాదమస్తకం తూకం వేస్తున్న వాళ్ళు. నిల్చున్న వాడొకడు తూలి సరిగ్గా పైనే పడ్డాడు, "ఆడాళ్లున్న సంగతి తెలీదా— అలా పైబడితే ఎలా?" అని తన పక్కావిడ ముదురుగా హెచ్చరించింది. "కిందబడ్డానికి చోటేదీ! ఇంతకూ నీకేటిదమ్మా నీపైబడ్లేదుగా" అనేసరికి ఆమె రుసరుసమంటూ సుజాతను చూసింది. తనేం చెయ్యగలదు? రైల్వే వాళ్ళకు డబ్బులు కావాలి? పోరంబోకులకు కుషీ కావాలి! ఇలాంటి బాపతే తన గూడాని కొచ్చి వయసు వెళ్ళగక్కలేదు? పాపం పావి

వానొచ్చి వరదలాయె!?



త్రక్క ఏలా రోగాలతో మూల్గుతూంది? సీతక్క ఎంతగా పురుగులుపడి చచ్చింది? మళ్ళీ సుజాత తనలోకి వెళ్ళిపోయింది. జబర్దస్తీని వారించే వారే లేరే. రంగ డుంటేనా? ఎక్కడెక్కడ నుంటాడు? అబల! అవును ఆడాళ్ళని అబల అని వున్న ధైర్యాన్ని కాస్తా లాగేశారు మగాళ్ళు. అబలగా అమ్మ అవును తనమ్మ 'అమ్మ' పుస్తకంతీసి చూద్దామంటే వెలుతురు సరిగాలేదు. అవును తనమ్మ గురించి జోగులు తాత చెప్పిన సంగతి జ్ఞాపకం రానే వచ్చింది.

తాను పాల్టీకే పసిపిల్లగా వుండగా కరణంగారికి పిల్లాడు పుట్టాడు. కాని కరణం భార్య రోగిష్టి. పాలియడానికి అమ్మ వెళ్ళేది వారింటికి. ఓ చీకటి రాత్రి కరణం పిల్లాడికి పాలిచ్చి వస్తుండగా తుమ్మతోపుల్లో అమ్మను — అవును అమ్మను చెరిచేశాడు. పాలిచ్చిన పైటనే లాగేశాడు. అమ్మ మర్నాడుదయం చెర్లో శవమై తేలింది. విచారణ కొచ్చిన పోలీసులు శవ పరీక్ష చెయ్యకుండానే హత్యను. ఆత్మహత్యని తేల్చిపారేశారు. గూడెం గాంధీ బొమ్మ ముందు అమ్మ గొబ్బెమ్మలా పడుంది. జోగుల్తాత కాల్చేశాడు. ఆర్నెల్ల పసిదాన్ని. శవం రూపు రేఖల్ని బట్టి జోగుల్తాత ఊహించాడు. గూడెం వాళ్ళు తిరగబడితే వినేవారులేరు. కరణం బస్తీకి ఉడాయించాడు.

కరణంకూడా లీడరే. నాన్న కాల్పుల్లో చచ్చిన సంగతికి సానుభూతి పలికిన కరణం ఇంత ఘోరం చేస్తాడని జోగుల్తాత వూహించలేదట.

'సంఘంలో హోదా ఈయడానికి

కులం అడ్డొస్తుందేకాని, కోర్కెల్ని తీర్చు కోడానికి ఈ దేశంలో కులం అడ్డురాదే' అని జోగుల్తాత చెప్పిన విషయం నిజమేనని రైల్లోని దురుసుతనాన్ని అంచనా వేసుకుంటూంది. తల్లిపాలు సరిగా నోచుకోని తాను, తల్లడిల్లిన తల్లిని చూడనైనా చూడని తనకు తల్లి జ్ఞాపకార్థంగా వేళ్లికడమే మిగిలింది. అది వయసొచ్చాక బాగుండదని జోగుల్తాత వారించాడు. నోట్లో వేలేసుకొని తల్లిని తలపుల్లో పల్కరిద్దామనుకుంటే చుట్టూ జనం చూస్తారని సందేహం—ఈ సమాజాన్ని రంగడెలా మరమ్మత్తు చేస్తాడు తానతనికెలా సాయపడగలదు?

"చూడమ్మాయ్! నీలో నీవే మాట్లాడుకుంటున్నావ్. విశాఖపట్నం వచ్చేసింది పిచ్చాసుపత్రి వుందిక్కడ—మమ్మల్నైనా దిగనీ" అని ఇందాకటి పక్కావిడ మహిళామండలి కంఠం ఖంగుమంది. మూటా ముల్లా సర్దుకొని సుజాత ప్లాటఫారం మీదికి దిగగానే "కంట్రీ సరుకు" అని ఒకడు ఛీత్కరించాడు "ఆఫ్రికా గుఱ్ఱం మాంచి సవారీ. డీయంకే పుణ్యాన మద్రాసు రేసులు ఎట్లాగూలేవు. హైద్రాబాద్ జింఖానా రేసుల్తో మొఖం మొత్తింది. జమ్‌కజమా" అని మరొకడు సాహిత్యాన్ని ఆశ్రయించాడు "ఏం గురూ ఇంట్లో జాతి గుఱ్ఱం ఈధిలో అరేబియా గుఱ్ఱం అన్నవరంలో పొట్టి గుఱ్ఱం ఇంకా గుఱ్ఱప్పందాల మోజుతీరలేదా?" "రౌతులెప్పుడూ

గుర్రాలు మార్చాలి అప్పుడే యుద్ధాలు గెలుస్తాం" వెంటాడుతూన్న ఈ సాహిత్యాన్ని వింటూనే స్టేషను దాటి వచ్చేసి నేరుగా రిక్షాలో కూర్చొని పోనీమంది? సుజాత. "అదిగో గురజాడబొమ్మ దిగండి"—సుజాత దిగింది. పక్కగా వున్న గుడిశల్ని వెదుక్కుంటూపోయింది. ఇంతలో "హలో లక్ష్మీటాకీస్ సెంటర్" అని పల్కరించాడు ఒక బేవార్సినాయలు. ఇంకా సమాజం గురజాడ దగ్గరే వుందని వూహించుకుంటూండగా "ఏం సుజాతా బాగుండావా? నీ కోసమే చూస్తున్నా. రంగడి ఉత్తరం పెకారం రావల్సింది నేడే కదా!"

"యశోదక్కా నీవు బాగుండావా? అడ్రసు మార్చినట్టున్నావ్!"

"వయసున్నప్పుడే లక్ష్మీ టాకీస్ సెంటర్. అది దాటితే ఈదుల్లో పడాల్సిందే.''

ఇప్పుడు తన కర్థమైంది ఆ కుర్రాడు లక్ష్మీటాకీస్ సెంటర్ అని ఎందుకు సంబోధించాడో.వయసుదాటిన వీధి అమ్మాయిలు బతుకంతా కాందిశీకుల్లా గడపాల్సి వస్తూన్న సంగతి యశోద మాటల్ద్వారా గ్రహించి మున్సిపాల్టీ పంపురానందుకు కాలకృత్యాల్ని వాయిదా వేసి కాగితాలు డబ్బు సర్దుకొని బయల్దేరింది సుజాత—బస్సులో దారి పొడుగునా సీతక్క చావు గురించి దాని చెల్లెలు యశోదక్క దుర్భర జీవితంగురించి గురజాడ కథ 'దిద్దుబాటు' గురించి, కరణం గురించి ఆలోచిస్తూ కూచుంది సుజాత—ఉదయం పదింటికల్లా కాలేజీ ఆవరణ చేరి ప్రిన్సిపాల్‌ను కలుసుకుంది. "చూడమ్మాయ్ వెంటనే ఫీజు కట్టు చీటీ తీసుకో. హాస్టల్లో కూడా నీ సీటు వుంది." ప్రిన్సిపాల్ మాటల ప్రకారం ఫీజు కట్టడానికి కాలేజీ కౌంటర్ దగ్గరికి పోయి చిల్లర డబ్బులు రూపాయాలు కలుసున్న మూట అందిచ్చింది—"ఎవరీ చిల్లరకొట్టు చిట్టెమ్మ" అంటూ ఫీజు మూటను అడ్మిషన్ చీటీని చూశాడు ఫీజుక్లర్కు. ఇంటర్‌లో స్టేటు ఫస్టు ఎంట్రన్సులో ఫస్టు. గోల్డ్ మెడల్ సంపాదించిన సుజాత. నాలుక్కరుచుకొని పని చెకచెకా పూర్తి చేశాడు. రసీదు పుచ్చుకున్న సుజాత హాస్టల్ గదిని స్వాధీనపరుచుకుంది. యశోదక్క దగ్గరికెళ్ళి పెట్టా మూటా తెచ్చుకుంది. స్నానం వగైరా కానిచ్చి ఓరియంటేషన్ క్లాస్ హాజరవడానికి హాలుకెళ్ళింది. అప్పటికే కాకిగోలగా వుంది హాలు. సుజాతను చూడగానే భ్రష్ట యువతరం సుళ్లు తిరగడం ఆరంభించింది. కాగితబ్బాణాలు ఛీత్కారాలు కామెంట్లు కబుర్లు గొల్లుమంటున్నాయి. హాల్లో అడుగు పెట్టగానే "బహుళ పంచమి జ్యోత్స్న భయ పెట్టునన్ను" అని కవితా చమత్కారాన్ని విసిరాడో గిరీశం సంతతి. "బహుత్ యారానాలగ్తాహై" అన్నాడొక హిందీ సినిమా షోకీలా—

"చూపులు చూసి, ప్రాణంతీసే ఓలచ్చా గుమ్మడీ" అన్నాడొక బాపుస్ఫలిత శృంగారం వాపుగాడు.

అన్ని దుర్మార్గాలు సహిస్తూ సుజాత సీటు కోసం వెదకి ఓ మూలకెళ్ళికూచుంది హాలులో. ఇంతలో ప్రిన్సిపాలు వచ్చాడు స్టాపు వచ్చింది. "మనది మెడికల్ కాలేజీ

విజ్ఞానం, శాస్త్ర పరిశోధన ప్రజాసేవ మన లక్ష్యం— ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఈ కాలేజీలో చేరిన విద్యార్థులందరూ కాలేజీ ఖ్యాతిని ఇనుమడింప చేస్తారనే నా అచంచల విశ్వాసం. మెడికల్ కాలేజీ సీటు ఈనాడు ఒక స్వప్నం.అది భగ్నంకారాదు" అని మూడు ముక్కల్లో ముగించాడు. ఆ తర్వాత ప్రసంగం ప్రిన్సిపాల్ తన అస్తిత్వానికే ప్రమాదమని గ్రహించి జాగ్రత్తపడ్డాడు. మిగతా లెక్చరర్లు పరిచయం చేసుకున్నారు. వ్యాఖ్యానాల మధ్య గోల గాలివానగా మారుతూంది. ప్రిన్సిపాలు, అధ్యాపక వర్గం రంగం వదిలి వెళ్ళారు—సీనియర్ విద్యార్థులు ఒక్కరొక్కరూ ఒక్కరొక్కర్ని బ్రతిమిలాడి బయటికి తీసుకెళ్తున్నారు. పరుగులు కేకలు పెడబొబ్బలు వినబడుతున్నాయి. దిక్కులేనట్టు మూల నక్కి కూచున్న సుజాతను

"పంచమిగారూ! మీ పేరు తెలవక ఇలా సంబోధిస్తున్నాను — క్షమించండి- మా వాడి కామెంటు నాధారం చేసుకొని అలా పిలిచాను. మీరు బయటికి నడిచి రావాలి" అని ఒక విద్యార్థినాయకుడు ల్యావిష్‌గా అడిగాడు—

"ఎందుకండీ" సుజాత—

"ఏదో లాంఛనం-కాస్త థ్రిల్—"

"నా కిష్టంలేదు."

"నో ఎక్సెప్షన్"

"దేనికి?"

"అదిగో ఆ బయటవున్న వాటర్ పూల్‌లో మునగాలి. ఆ తర్వాత ఓ స్వీటు, ఓ హాటు, ఓ కాఫీ. ఇదిక్కడి ఆచారం. ప్రతి జూనియరూ ఇలా చేయాల్సిందే— మిగతా లేడీ స్టూడెంట్సు అలాగే చేశారు. మీకు తప్పదు."

"నన్ను వదిలేయండి ప్లీజ్."


"చూస్తావేరా ఎత్తుకెళ్ళు" అని మరొకడి ఆర్డరు.

"ఆగరా! సామ, దాన, భేద, దండోపాయాలు వరసగా వున్నాయి."

"నేనే వస్తానండి." అంటూ సుజాత బైటికి నడిచింది. అప్పటికే నీటిగుంటలో మునిగినవాళ్లు వణుకుతూ టీలు తాగుతున్నారు. తాను చాల కష్టంగా నీట్లోకి దిగి మునిగి తేలింది. బయటికి నడిచింది. ఇంతలో ఎవరో నెట్టారు. మరొకరు పొర్లించారు. మట్టి మట్టయిన నీర జాకెట్టు తను చాల అసహ్యంగా దీనంగా,హీనంగా. చూడబడినందుకు లేచి ఏడుస్తూ నడుస్తూ వుంటే ఎవరో స్వీటు అందించారు.

"యూ అన్‌కల్చర్డ్ రోగ్స్" అని నేలకు కొట్టి పరుగెత్తింది. హాస్టలుచేరి మళ్ళీ స్నానం చేసింది. ఏడుస్తూన్న గదిలో కూచున్న సుజాతను ఎవ్వరూ పలుకరించలేదు. అంతా కబుర్లలో కేరింతల్లో వున్నారు. హాస్టలు ఊడ్చే నూకాలు వచ్చి "ఏంటి రేగింగ్ జరిగిందా? దుర్మార్గం ముండాకొడుకులు ఆడ మగా చూడరు. ఇంకా నయంతల్లి. కిందటేడు ఓఅమ్మాయి కోక ఇప్పేశారు. ఈ రోజుల్లా పెమాదమే. ఈళ్ళ నడుపులో పెట్టేవారే లేరు. భాస్కరావు బాబుండేవాడు. ఈ రేగింగ్ తీసెయ్యాలన్నాడు.పాపం! ఫీజుల స్ట్రైయిక్‌లో జైలుపాలయ్యాడు. ఆ బాబు ఆయన స్నేహితులుండగా ఒక్కడూ ఆడపిల్లల్ని

వానొచ్చి వరదలాయె!?




చూసేవాడేరాదు" అని చాల చెప్పింది. అయినా వినే ఓపిక లేదు సుజాతకు. దుఃఖానికి అవమానానికి కుంగిపోతూంది. ఇంతలో రాత్రి కావచ్చింది. భోజనాల గంట వెళ్ళోపదసుకుంది—కాని ఆకలితో నిద్రపట్టని అనుభవం వున్నందువల్ల ఎంగిలి పడదామనే నిశ్చయించుకొని వెళ్ళింది—

అమ్మాయిలంతా పగటి దృశ్యాల్ని వర్ణించుకుంటూ తింటున్నారు. "ర్యాగింగ్ ఈజ్ సెర్టన్లీ ఏ థ్రిల్!" అని ఒకరంటూండగా సుజాత డైనింగ్ హాలులో ప్రవేశించింది.

"పూర్ గరల్ చెరుబుల్లీ డిస్టర్బ్" అని మరొక హేళనలాంటి సాంత్వన "ఆమెకు జరిగిన నష్టమేమిటే కాకి నల్ల బడుతుందా ఏమి? అవునా పంచమీ?" అని మరొక వెక్కిరింత. సుజాత మాట్లాడకుండా ఎంగిలి పడడానికి కూచుంది ఓ మూలలో రేగిన గోలలో—

అందరూ కేరింతల్లో భోంచేస్తున్నారు. ఇంతలో ముస్తాబైన ఓ నాజూకు అమ్మాయి వచ్చి అందరికీ బందరు లడ్డూలు వడ్డించింది. మిమిక్రీ చేసింది. నటుల్ని అనుకరించింది. ద్రౌపదీ వస్త్రాపహరణం ఏకపాత్రాభినయం చేసింది. బ్లౌజిప్ప దీసింది. "దుశ్శాసనా వాజ్ నాట్ ఇంట్రెస్టెడ్ ఇన్ బ్లౌజ్" అని ఎవరో వ్యాఖ్యానించారు. "సారీ! ఇదిగో సార్" అని చీర విప్పేసింది. పరికిణీలేదు. "ఛీ స్టుపిడ్— షి నాజ్ నాట్ షీ" అని అందరూ ఎంగిలి చేతుల్తో కళ్ళు మూసుకున్నారు. స్ట్రైకింగ్ చేసిన ఓ మగ విద్యార్థి పరుగులు తీశాడు. కొందరింకా నవ్వుతూనే వున్నారు. పరుగు తీసినవాడు మూలలో నక్కిన సుజాత

బుగ్గపై "పంచమీ బీ స్పోర్టివ్!" అని గిల్లి మరీ వెళ్లాడు. పగలబడి నవ్వింది డైనింగ్ హాల్—వెంటనే లేచి గదివైపు నడిచింది, చేతులు కడుక్కున్న సుజాత. అందరూ గదులవైపు జోకులతో నడుస్తున్నారు. మొదటి గది తెరవగానే ఓ పంది బైట పడింది. హడలిపోయింది లావటమ్మాయి. ఇలా ఇన్ని పశువులూ చివరకు అస్థి పంజరమూ ఆ యా విద్యార్థుల సంకేత ప్రతీకలుగా బయటపడ్డాయి గదులతలుపులు తెరవగానే. మారుమూల గదివైపువెళ్తూన్న సుజాత భాగ్యం కోసం అందరూ చూస్తున్నారు. సుజాత భయం భయంగానే తలుపు తీసింది. "కావుకావు"మంటూ ఐదు కాకులు బయటికి పరుగు తీశాయి— "పంచమీ హాపోయటిక్ ఇటీజ్" అని వ్యాఖ్యానం, నవ్వులు కురిశాయి. ఇంకా కుంగిపోయిన సుజాత గదిలోకి దూరి తలుపు వేసుకుంది. "మాలగది. సారీ మూలగది" అని ఇదివరకే సంబోధించిన మాటలు 'పంచమి—కాకి' వ్యాఖ్యానాలు సుజాతను మరీ మరీ వేధిస్తున్నాయి. ఈ భ్రష్ట యువలోకం జాతినేం ఉద్ధరిస్తుంది? ఏడుస్తూ ఆలోచనల్లోకి వెళ్ళిపోయింది. 'అమ్మ'పుస్తకం తెరిచింది. కొంత చదివింది. ఆందోళన ఆవేదన అవమానాలు.



అమ్మ జ్ఞాపకాలు గూడెం దృశ్యాలు మనసును మరీ వికలంచేశాయి.

తనకు ఒంటరిగా ఇచ్చిన మూలగదిని, కట్టుదిట్టంగా పథకం ప్రకారం జరుగుతూన్న అరాచకాన్ని, తనపట్ల జరిగిన అవమానాల్ని, మరీ ముఖ్యంగా తనని నీటి గుంటలో ముంచిన విద్యార్థినాయకుడు తన వూరి కరణంగారి అబ్బాయే అని తెలుసుకున్నాక మరీ ఆవేదన ఎక్కువైంది. సుజాతకు ఎటూ తోచలేదు. ఈ కాకుల మధ్య తన చదువు సాగగలదా? అనే అనుమానం పీడించసాగింది. ఉదయం మట్టిలో పొర్లించిన ఘట్టం ఊరికే జ్ఞాపకం వస్తూ ఏడిపించసాగింది. నాశనమైపోయిన ఆ చీరను బాగుచేసేదెలా? అనే బెంగ. ఉన్న రెండు చీరల్లో ఒకటి చిరిగింది. రంగడు వచ్చేదాకా వాటితో గడపాలి. రంగడు చందాలు పోగుచేసి తన నిక్కడకు పంపాడు—అలాంటి చందాల్తోనే చదువు సాగించమని బలవంతపెడ్తున్నాడు. శకుంతలక్కయ్య ఇచ్చిన చీర చిరిగిపోయింది. పాపం శకుంతలక్కయ్య. ప్రేమించిన వాడి కోసం ఇల్లు వాకిలి వదిలి వచ్చేసింది. శకుంతల భర్త రహస్య జీవితంలో వున్నాట్ట—ఈ సమాజాన్ని మారుస్తాడట. శకుంతలక్క ఎంత మంచిది. ఉన్ననాలుగు చీరల్లోనే రెండు చీరలిచ్చింది. తనకు పట్టుబడని ఇంగ్లీషుని నేర్పించి తనని ప్రయోజకురాల్ని చేసింది. ట్యూషన్లు చెబుతూ బతుకుతూ వుంది. వాళ్ళ బాబెంత బాగున్నాడు. చిన్నప్పుడు అందరూ ముద్దా

స్తారు. నేనూ చిన్నప్పుడు ముద్దొచ్చేదా న్ననుకుంటా. నల్లపిల్లలు కూడా చిన్న ప్పుడు ముద్దొస్తారు. అవును జానకమ్మ పిల్ల నల్లదేకదా. ఎంత బాగుంది! నవ్వితే మల్లెలురాల్తాయి. "సుజాతా నవ్వకు చంద్రుడు సిగ్గుపడిపోతాడు" అని రంగ డనేవాడు తన నవ్వు గురించి. ఎలా వున్నాడో ఏమో. అస్తమానం సంఘాలు. అలా ఒక వైపు రాత్రనక పగలనక సంఘంకోసం చచ్చి వాళ్ళుంటే ఈ బలసిన మంద ఇలా అరాచకం చేస్తుం దేమిటి? ఇలాంటి అరాచకమే మరో రూపంలో అమ్మను బలితీసుకుంది. అమ్మ అవును అమ్మను నేను చూడలేదు. అను కోకుండా వేలు నోట్లోకి వెళ్ళింది. ఏదో ఆనందం తృప్తి. స్తన్యం నోచుకోని సుజాత తాదాత్మ్యం.

బాల్య రసాస్వాదన చేస్తున్న సుజా తను పలకరించడానికి చంద్రుడొచ్చాడు కిటికీగుండా—సుజాతా ఉలిక్కిపడింది. మంచమీద—మంచంమీద పడుకోవడం తెలియని సుజాత తల్లిని తలపోస్తూ దిండును తీసి కిందపడుకోవడానికి ప్రయ త్నించేయబోయి కేక పెట్టింది. భయంకర మైన కేక....అప్పటికే కేరింతల హాస్టల్ గాఢనిద్రలో తలుపులు బిగించి కలల్లో గిలి గింతలు పడుతూంది. మారుమూల గది ఆర్తనాదం విసరాలు మర్నాడు పదింటికి కాని బయటపడలేదు.

ఎంతకూ తలుపులు తెరుచుకోక పోయే సరికి, కిటికీనుండి విడ్డూరం చూసినవారు సుజాత గది తలుపులు బద్దలుకొట్టారు. అందులో సుజాత తల తెల్లబడి పూర్తిగా వికారంగా మారిపోయింది. ఓ మూల నక్కి రెండు చేతుల్లోకి. వేరే ఒక కోసే సిన స్తనం ముద్దను తీసుకొని చీకుతూ, నములుతూ తింటూ పిచ్చిగా కనిపించింది.

ఓ పోకిరీగాడు ప్రయోగాలకు వచ్చే స్త్రీ శవం చన్నుకోసుకొని తెచ్చి సుజాత తలదిండు కిందపడేసినట్లు, తల్లి ప్రేమను చూడని సుజాత కోసివున్న స్తనాన్ని చూసి షాక్ తిని, మతిభ్రమించి పిచ్చిదై నట్లు అందువల్లే తలవెంద్రుకలు తెల్లబడి వుంటాయని మెడికల్ బోర్డువారు ప్రథమ విచారణలో తేల్చిపారేశారు. ఆ తర్వాతి సమగ్ర పరిశోధన విశాఖపట్టణం పిచ్చాసు పత్రిలో జరుగుతూంటే సుజాత వేరే తలపుల్లో తేలాడుతూంది. చూడ వచ్చిన జోగులుతాత పగిలి ఏడుస్తూంటే "దిక్కు లేని జనం దిక్కుమాలిన బతుకు బతకా ల్సిందేనా?" అని నూకాలు యశోదక్కతో ప్రశ్నించింది. రంగడు గుండెపగిలి గుడ్లు నిండి గేటువైపు చూస్తున్నాడు. బయట భాస్కరరావు విడుదలను కోరుతూ అగ్గి బిడ్డల సమ్మె ఊరేగింపు జోరుగా సాగుతూవుంది.



ఎవరు ఫూల్?

వడ్డాది వసుంధరాదేవి

స్టేజ్‌మీద కళ్యాణవేదిక కట్టడంవల్ల క్రింద కుర్చీల్లో కూర్చున్నవారికి పెళ్ళి కొడుకు, పెళ్ళికూతురు స్పష్టంగా కనిపిస్తున్నారు. లలిత ఫ్రెండ్స్ మొదటి వరసలో ఎడమవైపు కూర్చున్నారు. వేదిక దగ్గరగా వుంది. పెళ్ళికూతురు లలిత కళ్యాణశోభతో ముచ్చటగా వుంది. పెళ్ళికి లలిత క్లాస్‌మేట్స్ కాకుండా, పెళ్ళికొడుకు మోహన్ ఫ్రెండ్స్ కూడా చాలామందే వచ్చారు. వాళ్లు సరిగ్గా లలిత ఫ్రెండ్స్‌కి వెనక వరసలో కూర్చుని మధ్య మధ్య కామెంట్స్ విసురుతూ హుషారుగా ఆనందిస్తున్నారు. లలిత ఫ్రెండ్స్ రాధ, గీత, వీణ, కమల, స్వాతి పట్టుచీరెలు సవరించుకుంటూ పెళ్ళి తతంగాన్ని కుతూహలంగా చూస్తున్నారు.

తెల్లగా, నాజూగ్గా వున్న గీతని చూసి మూర్తి వధూవరులని ఉద్దేశించి అన్నట్టుగా.

"అబ్బ! నాక్కూడా పెళ్ళి చేసుకోవాలని వుందిరా!" అన్నాడు.

రవి అందుకుని "పిల్ల కనిపించిందా?" కొంటెగా అన్నాడు.

"ఎదురుగుండా . నువ్వు చూడరా?"

గీతకి ఒళ్ళుమండి రాధతో,

"ఆ మొహాన్ని పెళ్ళి చేసుకునే దెవరే?" అంది.

మోహన్ ఫ్రెండ్స్‌కీ, ముఖ్యంగా మూర్తికీ చురక బాగా తగిలింది. వాళ్ళు రెచ్చిపోయారు.

"ఎర్రతేలులా వుంది. కట్నం ఇస్తుందంటావా?" మూర్తి సందేహంగా అన్నాడు.

"మరే! మా నాన్న సంపాయించిన మూటలున్నాయిగా? అప్పడాల కర్రతో కట్నం రోజూ వీపుమీద యిస్తే సరి!" అంది గీత.

కళ్యాణవేదికమీద ఫొటోగ్రాఫర్ రఘు ఫ్లాష్ కెమెరాతో వధూవరులని మంచి ఏంగిల్స్‌లో, ఒక్కొక్క దృశ్యానికి జీలకర్ర బెల్లం పెట్టేటప్పుడు, అగ్నిచుట్టూ వధూవరులు ప్రదక్షిణం చేస్తున్నప్పుడు స్నాప్స్ తీస్తున్నాడు. అతను మోహన్ మూర్తిల బ్యాచ్‌లోవాడే! మూర్తి గట్టిగా ఈలేసి రఘు దృష్టి తనవైపు తిప్పుకుని,

"నాలుగు స్నాప్స్ యిటు లాగరా! బాగా వస్తే, నా మొహాన్ని ఏ మొహమైనా పెళ్ళి చేసుకుంటుందేమో చూస్తాను" అని కొంచెం కుర్చీ ప్రక్కగా వాలి సరిగ్గా తన ముందునున్న గీత భుజంమీదుగా తన ఫేస్ కనిపించేలా మొహం పెట్టాడు. చప్పున ఫ్లాష్ వెలిగింది. గీత కళ్ళు చిట్లించింది.

"వెల్‌డన్ గురో!" అని అరిచాడు

మూర్తి. ఆ ఫోటో గాని వస్తే గీత భుజం మీద మూర్తి మొహం వాల్చినట్టు వస్తుంది!

గీతకీ రాధకీ వెనకాల వాళ్ళ నవ్వులు, గోల, అల్లరి కంపరం పుట్టిస్తున్నాయి.

గీత రఘువైపు మింగేసేలా చురచుర చూసింది! అతను ఒక్క-క్షణం తెల్లబోయి నట్టుగా చూసినా, భుజాలెగరేసి కెమెరా ముందువరసవైపు తిప్పాడు. ఫ్లాష్ వెలిగింది. రఘు తమనే తీస్తున్నాడు. ఎంత ధైర్యం అతనికి? తియ్యనీ! డబ్బు ఖర్చు లేకుండా తమకి ఫొటోలు వస్తాయి. గీతకి ఫొటోలు తీయించుకోవడమంటే ప్రాణం! లలిత నడిగి చూడాలి. ఫ్లాష్ కెమేరాతో తీశాడు. తనది ఫొటోజెనిక్ ఫేస్! చాలా బాగా పడి వుండాలి. ఎలా వచ్చాయో ఏమో? అయినా ఆ ఫొటోగ్రాఫర్ ఏం చేశాడని తను కోపంగా చూసింది? రఘు మళ్ళా కెమేరా తమవైపు పెట్టి చూస్తున్నాడు. అతని కళ్లు కొంటెగా తననే చూస్తున్నట్టు అనిపించింది గీతకి. చప్పున జుట్టు సవరించుకుని జడ ముందుకు లాక్కుంటూండగానే ఫ్లాష్ వెలిగింది.

"పూర్తిగా జడ ముందుకి వేసుకున్నాకా తీయకూడదూ? ఇదెలా వచ్చిందో?సత్యభామలాగా పడివుంటుంది. ఈసారి సరిగ్గా కూర్చోవాలి ." గీత సర్దుకుంటూండగానే మరో ఫ్లాష్!

ఛీ! అంతా చూస్తే ఏమనుకుంటారు! పెళ్ళి ఫోటోలు తీయకుండా అన్నీ తననే తీస్తున్నాడేమిటి? గీత ఆశ్చర్యంగా, ముంగురులు సర్దుకుని క్రింది పెదవి పై పంటల నొక్కి పెట్టి చూస్తూండగా ఇంకో ఫ్లాష్!


గీతకి పెళ్ళిళ్ళు చూడడం ఇష్టంలేదు. కానీ లలిత పెళ్ళి చాలా హుషారు నిచ్చింది ఆమెకి. పెళ్ళి ఫొటోల్లో మూడొంతులు తనవే వస్తాయి. అంతా ఆశ్చర్యపోతారు. మరి తన సౌందర్యం అంతటిది! గీత గులాబీ పెదవులపై చిరునవ్వుని రఘు కెమేరా మళ్లా బంధించుకుంది! గీత గర్వంగా నవ్వు లొలికిస్తూ చూస్తూంది. ఈ ఫొటోగ్రాఫర్ ఉత్త ఫూల్‌లాగున్నాడు. అందమైన ఆడపిల్లలంటే ఎంత మోజు వుంటే మాత్రం, ఇలా ముఖ్యమైన కార్యక్రమాల్లో కూడా అలా ప్రవర్తిస్తే ఎలాగా? ఫొటోలు వచ్చాక అందరూ అతన్నే తిడతారు!

*　　　*　　　*

లలిత మూడు నిద్రలకి అత్తవారింటికి వెళ్ళింది. లలిత లేకపోయినా సరే, ఫొటోలు చూడాలనే ఆత్రుతని ఆణుచుకోలేక గీత ఆ సాయంత్రం అందంగా ముస్తాబై లలిత ఇంటికి వెళ్ళింది. లలిత ఇంట్లో అడుగుపెడుతూనే ఆమె కాళ్ళు వణికాయి. కారణం వరండాలో మూర్తి, లలిత అన్న శేఖర్ గోల గోలగా ఫొటోలు చూస్తున్నారు. ముందుగా గీతని చూసినవాడు మూర్తే! ఈ గోలని నవ్వుతూ చూస్తూ టీ త్రాగుతున్నాడు రఘు. మూర్తి గీతని చూస్తూనే ఫ్రెండ్స్‌తో ఆమెకి వినిపించేలా,

"లవ్లీ! నా ఫొటో వండర్‌ఫుల్‌గా తీశావురా రఘూ! ఏ అమ్మాయైనా చూస్తే వెంటపడుతుందేమో భయంగా వుంది"

వాన ˘చ్చి వరదలాయి!



కొంటెగా అన్నాడు

గీత నిర్లక్ష్యంగా వాళ్ళవంకే చూడనట్టు శేఖర్ దగ్గరకు వెళ్ళింది.

"ఇవిగో గీతా! మా చెల్లాయి పెళ్ళి ఫొటోలు" అని గీత చేతికి ఫొటోల ˘ ˘చ్చిన శేఖర్ పనివాడితో "ఇంకో టీ పట్రా" అన్నాడు.

అప్పటివరకూ ఫొటోలు చూస్తున్న ˘ర్తి శేఖర్ ఆమెకి ఇమ్మనగానే తన ˘టో పైనపెట్టి ఆమె వేళ్ళు తగిలేలా ˘ందించాడు పైనున్న ఫొటోలు సగం క్రిందపెట్టి మిగిలిన సగం చూడసాగింది గీత. మూర్తి కనుబొమ లెగరేశాడు, ఫొటోలన్నీ నునుసిగ్గులతో నున్న లలిత, చిరునవ్వు లొలికిస్తున్న మోహన్! రకరకాల భంగిమల్లో, అన్ని ఫొటోల్లో. ఒకటి మాత్రం మూర్తి బృందానిది. మూర్తి తమాషాగా కళ్లు చికిలిస్తున్న కొంటె ఫొటో! గీత రపీమని ఫొటోలు బల్ల మీద పెట్టి,

"శేఖర్! మాకు తీసినవి ఏవీ?" అంది.

"మీకు ఎవరు తీశారు?"

"తీయలేదా?" గీత తెల్లబోయింది.

రఘు టీ కప్పు క్రింద పెడుతూ,

"మీరుగానీ, మీ ఫ్రెండ్స్‌గానీ నన్ను తీయమని అడగలేదుగా? మా మూర్తి అడిగాడని ఒకటి తీశాను" అన్నాడు

గీత మొహం అవమానంతో పాలిపోయింది. రఘు తను తీసిన ఫొటోల వైపు గర్వంగా చూస్తున్నాడు. ***

దృక్కోణాలు

'క్రీచు'మంటూ ఖరీదైన కారు సడన్ బ్రేక్‌తో చేసిన శబ్దం, 'అమ్మా' అన్న ఆర్తనాదం, 'బాబోయ్ సచ్చి పోయాడు' అన్న పొలికేకలు, విన్న చుట్టుప్రక్కల జనం కారుని చుట్టేశారు

"కార్లో కూర్చుంటే కళ్ళు మూసుకు పోతాయి " జనంలోంచి మధ్య తరగతి మనుషులు కసిగా అన్నారు

"పాపం స్పృహతప్పినట్టుంది పెద్ద దెబ్బ తగిలిందేమో" సానుభూతి, సందేహాలు వెలిబుచ్చేరు ఆడంగులు వృద్ధులు.

డ్రైవర్ కారు దిగి, నలభై పైబడ్డ వయసు, మాసిన గుడ్డలతో, తైలసంస్కారంలేని జుట్టుతోనున్న అడ్డగా పడున్న మనిషిని, ప్రక్కనే చతికిలబడ్డ పాతికేళ్ళ వాని వాలకం చూసి ముష్టివాళ్ళుగా భావించేడు.

"దెబ్బలేం తగల్లేదమ్మా. ముష్టివాడు భయంతో తెలివి తప్పినట్టుంది " యజమానికి వినయంగా పరిస్థితిని వివరించేడు సేవకుడు.

మోటార్ బైక్ మీద పోతున్న యువకుడు ఆగి, కార్లోకి, తొంగి చూసి కాలేజ్ మేట్‌ని గుర్తించి "హాయ్ ఎనీట్రబుల్. వాంట్ హెల్ప్" అడిగేడు

"నో, థాంక్స్ ఓన్లీబెగ్గర్స్" పన్నెత్తి పలికింది, పాలబుగ్గల పసిడిబొమ్మ

కొద్ది దూరంలో వున్న ట్రాఫిక్ కానిస్టేబిలు కంగారుగా కారు దగ్గరకొచ్చి నంబరు చూసి, ఓనరు గుర్తుకురాగా కార్లో బొమ్మకి శల్యూట్ కొట్టి నిలబడ్డాడు

సాక్ష్యం చెప్పాలన్న భయంతో మెల్లిగా జారుకుంది మధ్యతరగతి నాగరికత

చేయగలిగిందేమిలేక నారీ, వృద్ధుల నాగరికత దాన్ననుసరించింది.

"సీ యూ"అంటూ మాసుకుపోయింది యువనాగరికత.

వానిటీ బాగ్‌లోంచి నాలుగుపచాలు తీసి, డ్రైవర్‌కిచ్చి సైగలతోనే కర్తవ్యం సూచించింది కార్లో బొమ్మ

ఇంకో శల్యూట్‌కొట్టి, అక్కడ తన డ్యూటీ ఏమిలేనట్టుగా పాతడ్యూటీ కోసం పరుగెత్తింది, డ్యూటీ సివిలిజేషన్

పాతికేళ్ళ శాల్తీని ప్రక్కకి పిల్చి, నోట్లు చేతిలో కుక్కి, [illegible] ఏర్పాటు చేసి, సీటు చేరుకుంది [illegible] సివిలిజేషన్

అడుతోలగింది—గట్టిగా గా[illegible] కుని, గాలిపై తేలిపోతూ తుర్రు [illegible] కారులోని ఖరీదైన నాగరికత

సద్దు తగ్గింది-ముష్టి నాగరికత ము లుగావిడి, నాగరికపు ముష్టిని ముక్కలు పంచుకుని చెరో ప్రక్కదారి తీసింది

"వికాస"



వి.వి.ఆర్. శివకుమార్

ఐయిదుగంటలు దాటి, మరో పావుగంట ముందుకు నడిచింది గడియారం. 'ఇహ వెళ్ళిపోదాం' అనుకొంటూ ఫైల్స్ మూసి పక్కకి జరిపేశాడు శేఖర్. ఇంతలో స్ప్రింగ్ డోర్ చప్పుడైంది. తలుపు తోసుకు లోపలికి వచ్చాడు సుందర్రావు.

"బయల్దేరబోతున్నారా?" అన్నాడు శేఖర్ని చూస్తూ.

"అవును" ముఖం చిట్లించుకు జవాబిచ్చాడు శేఖర్.

"ఒక్క అయిదునిముషాలు మీతో మాట్లాడాలని ."

"కూర్చోండి, ఫర్వాలేదు" అన్నాడు శేఖర్ మనసులో ఇష్టం లేకపోయినా.

'ఏం మాట్లాడులాడు? అదే మాలతి రిహార్సల్స్‌కి వెళ్ళటం లేదనే అడగటానికి వచ్చివుంటాడు. ఛీ సిగ్గులేదూ! ... నాటకాలవాడికి సిగ్గేమిటీ?' అనుకున్నాడు తన్లో తనే.

ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు సుందర్రావ్. ఒక నిముషం ఎలా ప్రారంభించాలా అని ఆలోచించాడు. నిజానికి అతనికి ఆ పరిస్థితిలో పడాల్సి రావటం యిబ్బందిగా వుంది. కానీ తప్పదు. మొదలుపెట్టాడు—

"మూడు రోజులుగా మీ అమ్మాయి రిహార్సల్స్‌కి రావటం లేదు "సగంలో ఆపి, రియాక్షన్‌కోసం అతని ముఖం లోకి చూశాడు. "అవును. తనకిహ నాటకాల్లో వెయ్యటం, నాటకాలవాళ్ళలో తిరగటం—యిష్టం లేదుట!" పెళుసుగా అన్నాడు శేఖర్.

"ఇన్నాళ్ళూ అత్యంత ఉత్సాహంగా మాకు చేయూత నిచ్చిన ఆమె, ఇలాటి నిర్ణయం తీసుకోవటానికి గల కారణం- నాకూ తెలిసింది" సుందర్రావు కంఠం విచారంగా పలికింది. "నేను మిమ్మల్ని. ఆమెనీ కూడా క్షమాపణ కోరుకుంటున్నాను. నా తరపునా, మా సంఘం తరపునా!

ఆ లోకనాథం యిలాటి మేకవన్నె పులి అని యింతవరకూ నాకు తెలీదు!

ఇదివరకూ ఒకటి, రెండుసార్లు యిలాగే ఒకళ్ళిద్దరు ఆర్టిస్టులు మానేసి. ఏవో యితర కారణాలు చెప్తే, నిజమేనని నమ్మాను.

కానీ. యీసారి నాకు అనుమానం వేసింది. మాలతి నాకు బాగా తెల్సు.

నాటకం వేస్తున్నామనగానే అంత ఉత్సాహంగా ముందుకి వచ్చిన మనిషి, అర్థాంతరంగా చెప్పనైనా చెప్పకుండా మానుకోవటంలో తేలికైన సాకు వుంటుందని నమ్మలేకపోయాను.

ఆరా తీయగా, మిగతావాళ్ళు చెప్పారు లోకనాథం ప్రవర్తన అసభ్యంగా ఉంటోందని. అతణ్ణి నిలదీసి, అడిగి, విషయం తెలుసుకోగానే, నాకు కోపంతోపాటు అసహ్యం కలిగింది.

ఏదో డబ్బున్నవాడు, ఉత్సాహం వున్నవాడు అని, అతడికి నటనలో ప్రతిభ లేకపోయినా మా అసోసియేషన్లో స్థానమిచ్చాం.

తీరా—అతడి ప్రవర్తన యింత వంకరగా, మా సంస్థకే అప్రతిష్ఠ తెచ్చే విధంగా వుంటుందని వూహించలేదు.

ఆఫ్టరాల్, వాడి డబ్బుతో మా నోరు మూయగల ననుకున్నాడేమో! వెంటనే నాలుగూ దులిపేసి, వాడిని మా సంస్థలోంచి తొలగించేశాను!"

"లోకనాథాన్ని . తొలగించారా?" ఆశ్చర్యంగా అడిగాడు శేఖర్.

"అవును. మళ్ళీ అటుకేసి రానక్కర్లేదని ఖండితంగా చెప్పేశాను. డబ్బు తక్కువగా వుంటే, ఆడంబరాలు, ఖర్చులు తగ్గించుకుంటాం. అంతే తప్ప, నీతిలేని వాణ్ణి—డబ్బుకోసం — భరించదల్చుకోలేదు."

సీరియస్‌గా అన్నాడు సుందర్రావ్. అతను వాళ్ళు వేసే నాటకాలకి డైరెక్టర్.

అతడి మాటల్ని వింటూ, మౌనంగా వూరుకున్నాడు శేఖర్. మళ్ళీ మొదలు పెట్టాడు సుందర్రావ్.

" ..కనుక,దయచేసి మీ అమ్మాయిని తిరిగి రిహార్సల్స్‌కి పంపాల్సిందిగా మా సంస్థ సభ్యులందరి తరఫునా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను."

"సారీ, అలా కుదర్దు లెండి. ఆమెకిప్పుడు ఇంట్రస్టు బొత్తిగా పోయింది."

"అలాగంటే, నేనేం చెప్పలేనండీ! కానీ, కేవలం మొన్న జరిగిన అవాంఛనీయమయిన సంఘటన తప్ప, మరే కారణమూ లేదు—ఆమె నాటకం మానుకోటానికి—అనుకుంటాను."

"ఆ సంఘటన మాత్రం తక్కువైనదా? రేపు పెళ్ళికావల్సిన పిల్లకి అలాటి సంఘటన మానసికంగా ఎంత గొడ్డలిపెట్టో వూహించండి.


ఏమైనా, నాటకాల వాళ్ళు, మీకు యిలాంటివి అంత సీరియస్‌గా తీసుకోగలవి కాకపోవచ్చు. తేలిగ్గా తీసిపారేసి, మర్చిపోగలవీ కావచ్చు.

కానీ, ఆమెకి మాత్రం యీ సంఘటనతో నాటకాలంటేనే — నాటకాల వాళ్ళంటేనే అపరిమితమైన అసహ్యం ఏర్పడింది!

నేనూ ఆమెని ఖండించ దల్చుకోలేదు—"

ఆ మాటల్తో సుందర్రావు మొహం ఎర్రబారింది.

"నాటకాలవాళ్లు - నాటకాలవాళ్ళంటూ" అతడంత వ్యంగంగా మాట్లాడటం అతణ్ణి మరింత బాధించింది. కానీ—అందుకు కారకుడు తాము తమవాడని నమ్మిన లోకనాథమే! తప్పు తమ దగ్గరుంచుకుని తొందరపడటంలో అర్థం లేదు. అందుకే మళ్ళీ సహనం తెచ్చుకు అన్నాడు—



“మీరన్నది పూర్తిగా సమర్థనీయమే। కానీ, ఒక్క నిజం గూడా మీరు గుర్తించాలి.

కేవలం మొన్నటి సంఘటన వలన నాటకాల వాళ్ళంతా అలా అసభ్యంగా ప్రవర్తిస్తూ వుంటారన్న నిర్ణయానికి రావటం అన్యాయం।

అటువంటి సంఘటన్లు లోకనాథం లాటి నీతిలేని దుర్మార్గులవల్ల జరుగుతాయిగానీ — నాటకాలు వేసేవాళ్ళందరివల్లా జరగవు.

అవినీతి ఎక్కడైనా వుంటుంది. అవినీతిపరులు నాటకాలవాళ్ళలోనూ వుండొచ్చు. అంతే తప్ప—నాటకాల సమాజాల సభ్యులంతా అవినీతిపరులే కారు—బయట సంస్కారపు బురఖాల్లో వున్నవాళ్ళంతా నీతిమంతులు కానట్టే।

అలాటి ఒకళ్ళిద్దరు దుర్మార్గుల కారణంగా మీలాటి సంస్కారవంతులే నాటక సమాజాల్ని వెలివేస్తే—కళోద్ధరణ జరగటం అసంభవమైపోతుంది. కళ వెనుక చేరే అటువంటి చీడపురుగులని ఏరి పారెయ్యాలి తప్ప—కళనే వెలి వెయ్యలేం కదా।”

“ముదుగున్న చోటేకదా, పురుగులు చేరేది।” వ్యంగ్యంగా అన్నాడు శేఖర్. చెలరేగిన ఉద్రేకాన్ని, కష్టమ్మీద అదుపులోకి తెచ్చుకున్నాడు సుందర్రావు—

“మీరంత అన్యాయంగా మాట్లాడటం బాగాలేదు సార్। ఆ రాస్కెల్‌గాడలా బిహేవ్ చేశాడని, మేమంతాగూడా అంతేనంటారా? మీరు నన్నుగూడా అనుమానించగలరా? చెప్పండి.

ఇలాటి అనుమానాలతో సంసారస్త్రీలు

నూతన శక ప్రాంగణంలో....

ఈ శతాబ్దం మధ్యభాగంలో ప్రణాళికా శకం ప్రారంభం కావడంతో ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం మొదలైంది. ఇది అమోఘమైన విజయాలను సాధించింది. మన ఆర్థిక వ్యవస్థను పటిష్ఠంచేస్తూ వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, సాంఘిక సంక్షేమంవంటి కీలక రంగాలను ప్రభావితం చేసింది. రాష్ట్రం నూతన అభివృద్ధి శిఖరాలను అందుకొనడంలో చేయూతనిచ్చింది.

ఆంధ్రప్రదేశ్ లో ప్రణాళికల ప్రభావం ఎక్కువగా వుందనడానికి పెరుగుతున్న ప్రణాళికా పెట్టుబడులే నిదర్శనం. మొదటి పంచవర్ష ప్రణాళికలోని రూ. 97 కోట్ల పెట్టుబడి నాలుగవ ప్రణాళిక నాటికి రూ. 427 కోట్లకు పెరిగింది. ప్రణాళికలన్నిటిలో వ్యవసాయం, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వ బడింది.

పంచవర్ష ప్రణాళిక ఆరంభించబడినప్పటినుంచి అంటే 1951-52 మొదలుకొని నాలుగవ పంచవర్ష ప్రణాళిక మూడో సంవత్సరంవరకు అంటే 1971-72 వరకు ప్రధానంగా నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేసి వ్యవసాయాభివృద్ధి ద్వారా సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి జరిగింది.

ఈనాడు ఆంధ్రప్రదేశ్ లో ప్రణాళికా కృషి పుష్పం పరిమళభరితంగా విప్పారింది. 1975-76 వార్షిక ప్రణాళిక కేటాయింపును రూ. 154 కోట్లనుంచి రూ. 190 కోట్లకు పెంచారు. ఈ కేటాయింపు 1973-74 వార్షిక కేటాయింపుకు రెట్టింపుకన్న ఎక్కువే వుంది.

గత రెండేళ్ళగా ప్రణాళికా కేటాయింపులలో జరిగిన పెరుగుదల బహుశా రాష్ట్ర చరిత్రలోనే అపూర్వం. రాష్ట్రం తన స్వంత వనరులతోనే యీ ఎక్కువ మొత్తాలను సమకూర్చుకోవాలని ఉద్దేశించింది. 1976-77 వార్షిక ప్రణాళిక రూ. 300 కోట్లకు హెచ్చించారు.

గత కొన్ని సంవత్సరాలలో ఉత్పాదకశక్తి పెరిగి, రాష్ట్ర ఆదాయ వనరులు మునుపెన్నడూ లేని విధంగా అమోఘంగా పెరిగిన ఫలితంగాను, రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడుల నిమిత్తం అదనపు వనరుల సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీవ్రమైన కృషి ఫలితంగాను రాష్ట్ర ప్రణాళిక పెంపుదలకు అవకాశం ఏర్పడింది. అంతేగాక రాష్ట్ర యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయడం, పన్నుల సేకరణ మరింత మెరుగు పడడం ఉత్పత్తేతర ఖర్చులో ఖచ్చితమైన పొదుపు పాటించడం, దుబారా ఖర్చులను నివారించడంవంటి చర్యలను కూడా యిందుకు దోహదం చేశాయి.

ఈ విధంగా మన రాష్ట్రం నూతన శకం ప్రాంగణంలో అడుగుపెట్టింది.

డైరెక్టర్, సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్.

దూరం చేస్తుండబట్టే. కళల కొకనాడు కాణాచిగా విలసిల్లిన మనగడ్డ, ఇవాళ కళావిహీనమై యాంత్రికమైపోతోంది.

దయచేసి, నన్నూ—నా బాధనీ అర్థం చేసుకోండి.

అలా చెడుగా ప్రవర్తించేవాళ్ళు కేవలం నాటక సమాజాలలోనే వున్నారంటారా—వాటికి దూరంగా వున్నంత మాత్రాన భద్రత వుంటుందనుకోటానికి?

రాత్రి తొమ్మిది దాటాక, ఒంటరిగా రోడ్డుమీదికి వచ్చేపాటి భద్రత వుంటుందంటారా మన స్త్రీలకి?

మిట్టమధ్యాహ్నాలు కూడా కొన్నిచోట్ల ఒంటరిగా తిరగలేరు మన యువతులు—యీనాటికీ!


మంచీ-చెడూ, నీతి-అవినీతీ బొమ్మా-బొరుసుల్లాటివి సార్! రెండూ కలిసే వుంటాయి ఎక్కడైనా!

అందువల్ల మనం ఆ రెంటినీ విడదీసి చూడగలగటం అసంభవం! చెడుపట్ల, అవినీతిపట్ల శ్రద్ధ తీసుకు దూరంగా వుండగలగటమే మనం చేయగల పని! వాటి కారణంగా, సామూహికంగా ఏ సమాజాన్నీ నిందించటం—మన బోటి సభ్య మానవులకి తగదు."

ఇబ్బందిగా కదిలాడు, అతడి మాటల్ని అంగీకరించలేక శేఖర్.

"మీరెన్నైనా చెప్పండి. ఒకసారి విరిగిన మనసు తిరిగి అతకటం కష్టం. మాలతిలో ఆ భావం లోతుగా పాతుకుపోయింది. ఇంక ఏం చెప్పి, మనసు మార్చటం కష్టం. మీరా ఆశ వదులుకోవటం మంచిది." ఖండితంగా అన్నాడు.

"అది మా దురదృష్టం. అయితే ఇన్నాళ్ళూ రిహార్సల్ చేసి, నాటకం కేవలం మరో నాలుగు రోజుల్లోకి రాగానే ఆమె మానుకోవటం మాకు చాలా బాధగా వుంది.



"వీడొక్కడే ఇలా సోమరిపోతుగా తయారయ్యాడండీ_వీడితో ఎలా వేగాలో నా కర్థం గావడంలేదు!!"

మరెవర్నన్నా తీసుకుంటే, 'పికప్' చెయ్యటమూ కష్టమే! వాళ్ళు 'మాలతిగారెందుకు మానేశారని' అడిగితే, జవాబు చెప్పటమూ కష్టమే!

మీరు మరోసారి ఆలోచించి, ఆమెతోనూ చెప్పండి. రేపటివరకూ నేను ఆశతో ఎదురుచూస్తాను. శలవ్!"

రెండు చేతులూ జోడించి, వెళ్ళిపోయాడు సుందర్రావు.

* * *

బజార్లో పని చూసుకుని, ఇంటికి బయల్దేరిన శేఖర్‌కి ఓసారి పద్మనాభం దగ్గరికి వెళ్ళాలన్న విషయం గుర్తొచ్చింది. స్కూటర్ని అటు మళ్ళించాడు. దారిలో అనుకున్నాడు, సుందర్రావు వచ్చి వెళ్ళాడని గూడా చెప్పాలి పద్మనాభంతో అని.

'అసలు పద్మనాభమే కదూ యిలా

లోకనాథంగాడు మాలతిని ఏదో అసభ్యంగా అన్నాడనీ, ఆమె బాధపడిందనీ తనతో చెప్పింది! తను పిల్చి అడిగితే తప్ప మాలతి చెప్పిందా!

నిజంగానే పద్మనాభం అన్నట్టు ఈ నాటకాలవాళ్ళతో అమ్మాయిని పాల్గోనిస్తే బావుండదు కూడా!

నాటకాలవాళ్ళని అనేసరికి ఆ సుందర్రావుకి ఎంత కోపం వచ్చిందో!

వాడూ, వాడి నాటకం డైలాగులూనూ!

అవినీతి అంతటా వుందిట! సంసారుల్లోనూ, సంస్కారుల్లోనూ కూడానా?

పెద్ద—అతని కబుర్లకి పడిపోతాననుకున్నాడు గాబోలు!'

మనసులోనే అనుకున్నాడు.

ఆలోచనల్లోనే పద్మనాభం ఇల్లు వచ్చేసింది. వరండాలోగానీ, ముందు గదిలోగానీ లైట్లు వెలగటంలేదు.

'ఇంట్లోగాని లేడా? ఎక్కడికి వెళ్ళాడబ్బా?' అనుకుంటూ వరండాలోకి అడుగుపెట్టాడు. గబుక్కున ఆగిపోయాడు.

లోపల్నుంచి మాటలు, చిరు ఘర్షణా విన్పిస్తున్నాయి.

'ఒదలండి బాబూ! మీ కిది న్యాయం కాదు. మా మావ(నాకోసం ఎదురు చూస్తుంటాడు.'

ఎవరిదా గొంతు?

'ఫర్లేదులే! ఎవ్వరికీ తెలియదు. నీక్కావల్సిన పది రూపాయలే కాదు, మరో పది గూడా యిస్తాను. ఒక్క అరగంటలో వెళ్ళిపోదువుగాని! మీ అమ్మగారు పదింటిదాకా రారు. ఎందుకు నీకింకా భయం?'

కుర్చీ తోసిన చప్పుడు—

'ఛీ .వొదులు...అరుస్తాను జాగర్త....నీ పాడుబుద్ధి యిదా .'

'ఏడిశావ్‌లే? అల్లరి చెయ్యకు. రా '

'ఛీ!....దూరంగా వుండు. దగ్గరికొచ్చావో .'

కుర్చీ తోసిన చప్పుడు—

ఇహ ఆగలేకపోయాడు శేఖర్. దబదబ తలుపులు బాదాడు.

గబుక్కున లోపలి ధ్వనులన్నీ ఆగిపోయాయి.

మరో నిముషంలో లోపలి తలుపు తెరుచుకుంది.

చెదరిన జుట్టు, చెమటపట్టిన ముఖం, వొళ్ళూ, వొణుకుతున్న కాళ్ళతో తలుపు తీశాడు పద్మనాభం.

"ఓ! నువ్వా . రా రా ."

తడబాటుగా అన్నాడు.

అతడికి జవాబు చెప్పకుండా, తెరిచిన తలుపుల్లోంచి ఆ అస్తవ్యస్తమయిన దుస్తుల్తో దూసుకుపోయిన 'ఆమె'ని చూశాడు శేఖర్! ఆతడి చూపుల్ని గమనించాడు పద్మనాభం.

"పాడుముండ! మొగుడికి జబ్బుగా వుందిట! డబ్బు కావాలిట. గదిలో కూర్చుని చదువుకుంటుంటే, తలుపులేసేసి వచ్చింది. తనని వాడుకునయినా సరే—డబ్బు యివ్వాలిట . ఏమనుకుంటోందో నన్ను! పాడు మనుషులు.. పాడు బుద్ధులు "

"షటప్!" ఒళ్ళెరగని కోపంలో అరిచాడు శేఖర్. "నేను అన్నీ విన్నాను. ఎవరు పాడు మనుషులో....ఏవి పాడు బుద్ధులో....తెలిపింది!

ఛ....ఛ.... స్టేజిమీద నలుగుర్నీ అలరించటానికి నాటకాలాడటంలో తప్పు లేదు పద్మనాభం, ఇలా జీవితంలోనే నటించబోవటం క్షమార్హం కాదు!

అందరినీ వేలెత్తి చూపుతూ తిరగటం కాదు_మనమూ మనుషుల్లా బతకగ్గలగాలి.

సంస్కారపు బురఖాలో దూరి, అవినీతి పన్లు చెయ్యటం కాదు-ఎక్కడున్నా నైతిక విలువలు పతనం కాకుండా కాపాడుకోగలగాలి!"

విసురుగా అనేసి, అక్కడొక క్షణం కూడా నిలవకుండా బయటికి నడిచాడు శేఖర్. మరునిమిషంలో స్కూటర్ స్తబ్ధయిపోయింది.

* * *


మర్నాడుదయం ఆఫీసుకి వెళ్ళబోతూ కూతుర్ని కేకేశాడు శేఖర్.

"చూడమ్మా! ఇవాళ్టినించీ నువ్వు మళ్ళీ ఆ రిహార్సల్స్‌కిట వెళ్ళు. పాపం! నిన్న మీ డైరెక్టర్ వచ్చి చాలాసేపు బ్రతిమాలి వెళ్ళాడు.

ఆ లోకనాధాన్ని తీసేశారుట్లే యూనిట్లోంచి.

ఇహనించీ వెయ్యకపోతే నీ యిష్టం-ఈసారికి మాత్రం వెళ్ళు పాపం!"

అన్న తండ్రి మాటలు విని-విషయం తెలియక విస్తుపోయింది మాలతి! ***



మరో సీతకథ

— శైలివాణి

రాత్రి పదకొండు గంటలయింది. గడియారం గట్టిగా గంటలు కొట్టింది. నిద్రపట్టక బెడ్డుమీద అటూ యిటూ దొర్లుతున్న నేను వులిక్కిపడ్డాను. అప్పుడే పదకొండయిందా? అయినా ఆయన రాలేదు?

ఆయనెందుకు వస్తారు? అరుంధతితో పేకాడుతుంటే అర్ధరాత్రయితేగాని సాయంకాలం అయిదు గంటలయినట్లుంటుంది శ్రీవారికి.

సావిత్రితో సరసాలు పెట్టుకున్నారంటే రాత్రి చిన్నదయి చాలకుండా పోతుంది పాపం!

అనసూయతో షికార్లు కొడుతుంటే పగలూ రాత్రీ కలిసి గూడా పట్టుమని పదినిమిషాలయినా కానట్లుంటుందాయె మరి!

అహల్య ప్రక్కనగాని చేరారో అంతే సంగతులు!

నిట్టూర్చాను. లేచి బెడ్డుకు కుడివైపుగా వున్న డ్రస్సింగ్ మిర్రరు ముందు నిలబడ్డాను. నాకే ముద్దొచ్చేటంత అందం నాది. కాలిగోటినుండి తలదాకా ప్రతి అంగం అందంగా అమర్చాడు భగవంతుడు. నా క్లాసుమేటు శాంత ఎన్నిసార్లు నన్ను కౌగిలించుకునేది! ఎన్నిసార్లు బుగ్గలు కొరికేయలేదు! చాలామంది 'లిప్సన్స్' అనేవారు.

"ఏడిశారు వెధవలు. పొగరుబోతు ఆకతాయిలు. వాళ్ళ మాటలకేంగాని సీతా? నేనే అబ్బాయినయితే నీ ముక్కుకి తాడేసి వున్నపళాన లాక్కుపోయేదాన్ని" అనేది.

నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నేడు మేరేజీ యానివర్సరీ గూడా. అయినా ఆ మనిషికి దొత్తిగా జ్ఞానంలేదు. పెందరాడే యింటికి రావాలన్న ధ్యాసేలేదు. నేను ఆరుగంటలకల్లా తయారయ్యాను. చక్కగా తలారస్నానం చేసి, వదులుగా జడ వేసుకుని విరజాజులు తల్లో తురుముకున్నాను. ఆయన కిష్టమయిన లేతాకుపచ్చ బెరీవాయిలు చీర కట్టుకున్నాను. చెవులకు జూకాలు పెట్టుకుని, మెళ్ళలో నాన్నగారిచ్చిన మూడుపేటల ముత్యాల గొలుసు మెళ్ళో వేసుకున్నాను.

నా ప్రతిబింబాన్ని మరోసారి అద్దంలో చూసుకున్నాను. ఎక్కువసేపు నిలబడలేక అలాగే కూలబడ్డాను ప్రక్కనే వున్న సోఫాలో.


నాకేం కొదవ? అన్నీ వున్నాయి. ఆధునికంగా బ్రతకడాని క్కావలసినవన్నీ అమరివున్నాయి నా ఇంట్లో. అందగాడైన భర్త వున్నాడు. కాని, ఏం లాభం?

ఎన్నాడైతే నను మర ఎక్కువ అవుతానో ఆనాడే ఆలస్యంగా వస్తారు ఆయన. ఏదో మీటింగనో, కాన్ఫరెన్సనో, పార్టీ అనో, డిపార్టుమెంటల్ డిబేటనో చెబుతారు. నేను పిచ్చిదాన్ని. నిజంగా పిచ్చిదాన్ని. ఆయన చెప్పిందల్లా నమ్ముతాను. ఒక పెద్ద ఫరమ్‌లో జనరల్ మేనేజరు ఆమాత్రం బిజీగా వుంటాడనుకోవడం ఆశ్చర్యం కలిగించదు నాకు.

ఎంత ఆలస్యంగా వచ్చినాసరే, నా ప్రక్కనే చేరతారు. ఆ మాటా ఈ మాటా చెప్పి మరపించి, మురిపెం తీర్చుకుంటారు. ఆ రాత్రి ఎంతో తీయగా ఉంటుంది. మర్నాడు మళ్ళీ మామూలే. యథాప్రకారం లేటు లేటే!

ఒక్కోసారి నామీద నాకే అసహ్యం వేస్తుంది. అటువంటి భర్తని ఎందుకు చేరనివ్వాలి నేను? అలాటి మొండితనం వచ్చినప్పుడు నేను వేరే రూములో పడుకుంటాను, నేను మొండికేసినప్పుడు ఆయన చిత్రంగా ప్రవర్తిస్తారు. పసిపిల్లనులా బుజ్జగిస్తారు. ఎనలేని ప్రేమను ఒలకబోస్తారు! చివరికి ఎలాగైతేనేం లొంగదీసుకుంటారు నన్ను! అలాటి రాత్రులు ఆయనచేసే చమత్కారాలు మరిపురానివిగా, మధురంగా వుంటాయి. మామూలు రాత్రికన్నా నేను అలిగిన రాత్రులే మరింత తీయగా, నిండుగా వుంటాయి.

అరుంధతి, సావిత్రి, అనసూయ, అహల్య వీళ్ళలో ఎవరినీ నేను చూడలేదు. అయినా అక్కడా అక్కడా విన్నాను అలాగని. మొదట్లో కిట్టనివాళ్ళు చేసే దుష్ప్రచారం అనుకున్నానుగాని, ఒక్కో



''ఆ పామును విదేశాలనుంచి తెప్పించారట!!''

సారి నమ్మాలనిపించేది. నిజంగానీ, అబద్ధంగానీ దేనిని నిరూపించడానికయినా నాకు సాక్ష్యమూ దొరకలేదు. నావద్ద ఆధారమూ లేదు. అందుకని కసిగా వున్నప్పుడు వాళ్ళున్నారని నమ్మి తనివి దీరా తిట్టుకుంటాను. హాయిగా ఉన్నప్పుడు వాళ్ళే పురాణాల్లోని పాత్రలలాగానో కల్పనల్లోని స్త్రీలలాగానో నునకమసగ్గా కనిపిస్తారు! అంతే. వాళ్ళవల్ల తనకేమీ బాధ వున్నట్లు అనిపించదు మరి!

అయినా మన బంగారం మంచిదయితే అలా అనుకునేసరికి పట్టలేని ఉక్రోషం ముంచుకొచ్చింది నాకు. ఈ రాత్రి ఎలాగైనాసరే నిగ్రహంగా ఉండాలి. నేను లొంగిపోగూడదు. ఆయన అషామాషీ పనులకి, అశ్రద్ధకీ తగిన శిక్ష విధించాలి, అప్పుడు ఎంచక్కా వారికి వస్తారు. ఎవరికోసం? మర్నాటినుండి సీతావిధేయులుగా మారిపోవాల్సిందే!

ఆ మాత్రం ఆలోచించాక కాస్త కుదుటబడింది నా మనసు.

"సీతా! సీతా!" పెనుతుఫానులా పరు

గ్ర్తుక్ వచ్చారు మధు.

"…. …. .."

"ఇదేమిటోయ్? ఈవేళ మన వెడ్డింగ్ డే కదూ?" కోటు తీసేసి నేరుగా వచ్చి బెడ్డుమీదే కూర్చున్నారు.

నేను దూరంగా జరిగి ప్రక్కకు తిరిగి పడుకున్నాను.

"ఓయ్! ఓయ్! నిన్ను చూస్తుంటే నిలువునా తినేయాలనిపిస్తుంది. ఇప్పుడే వస్తానుండు."

గబుక్కున ముద్దుపెట్టుకుని పరుగెత్తారు మధు.

సిగ్గులేకపోతే సరి! అర్ధరాత్రి రావడమే కాకుండా మోటుసరసం గూడా!

నా నిర్ణయాన్ని మరోమారు గుర్తుచేసుకున్నాను. చీరకొంగుతో బుగ్గ తుడుచుకున్నాను.

మధు వచ్చారు. గ్లాస్కోపంచె, సిల్కులాల్చీ, మెడలో పులిగోరుల లాకెట్టూ, వుంగరాల జుట్టూ, కండలు తిరిగిన శరీరం, బలమైన ఛాతీ, కవ్వించే కళ్ళు, తళుక్కుమంటున్న తెల్లని పళ్ళు

చూపులు మరల్చుకున్నాను. అమ్మో! మరికొంచెంసేపు చూశానో, నా నిర్ణయం పటాపంచలవుతుంది. కాగూడదని గట్టిగా అనుకున్నాను.

ఎంత వారిస్తున్నా వినకుండా నన్ను రెండు చేతులతోనూ పైకెత్తి డైనింగు హాలుకు తీసుకెళ్లారు. పసిపిల్లను తినిపించినట్లు నాచేత భోజనంచేయించారు. అయినా నా పట్టుదల సడలలేదు.

గబగబా చేయి గడుక్కుని వచ్చి ప్రక్కకు తిరిగి పడుకున్నాను.

అయిదునిమిషాల తరువాత వచ్చారు ఆయన. చొక్కా విప్పి స్టాండుకు తగిలించారు. అద్దంలో చూసుకుని నవ్వుకున్నారు.

నేను ఓరకంట గమనిస్తూనే ఉన్నాను. ఆయన లైటు తీసేశారు.

మెల్లగా వచ్చి నా ప్రక్కనే పడుకున్నారు. నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. నా నిర్ణయం నన్ను హెచ్చరించింది. గట్టిగా ముడుచుకుని పడుకున్నాను.

"సీతా!" ఎంత మెత్తగా వుంది ఆయన గొంతు.

" … . "

"సీతా! డార్లింగ్!" ఎంత తీయగా వుందా కంఠం.

" . "

"సీతా! రా సీతా!" మత్తుగా ఆహ్వానిస్తుంది ఆ పిలుపు. నేను కదల్లేదు మెదల్లేదు.

ఆయన నా భుజంమీద చేయివేశారు. నా గుండె ఝల్లుమంది. మెల్లగా విడిపించుకున్నాను. నా గుండె దడ నాకే స్పష్టంగా వినిపిస్తుంది.

"సీతా! ఈ రోజు ఎంత మంచిరోజు! ఎంతో తీయగా వుండవలసిన రాత్రిని ఇలా పాడు చేసుకుంటారా ఎవరయినా?"

అబ్బ! ఎంత నటన? అంతా నాటకం! చేయవలసిందంతా చేస్తారు? చెట్టు తిరుగుళ్ళన్నీ తిరుగుతారు. అవసరం వస్తే మాత్రం కాళ్ళు పట్టుకుంటారు. అబ్బ! సిగ్గేలేదు మీ మగజాతికి అనుకున్నాను.

"రా సీతా! అంతగా పరీక్షించకు

నన్ను."

మెల్లగా వళ్ళంతా నిమరసాగారు.

నా శరీరం నాకే ఎదురు తిరగసాగింది మనసు తిరగబడసాగింది.

"రాత్రి పన్నెండు గంటలకు గుర్తు వచ్చిందా భార్య మీకు?" కోపంగా అన్నాను.

"ఏం చేయను సీతా! అమెరికానుండి వ్యాపారులు వచ్చారు మా ప్రాడక్ట్సు తీసుకుందుకు. అంతా అయి బయటపడేసరికి యింత లేటయింది. పని పూర్తవడంతోటే రెక్కలు కట్టుకుని నీముందు వాలాను."

మధు చేతులు నా వీపును వెతుక్కుంటున్నాయి,

నా నరనరంలో విద్యుత్తు వ్యాపించసాగింది. ఎదురుతిరిగే శరీరాన్ని స్వాధీనంలోకి తెచ్చుకోవడం కష్టమనిపించింది. లేవబోయాను.

నన్ను లేవనీయలేదు ఆయన.


"అమెరికా వ్యాపారి అంటే అనసూయా? అహల్యా?"

"ఛీ.... ఛీ .. నీకెప్పుడూ అనుమానాలే!"

నాకు తెలియకుండానే నన్ను తన వేపుకి త్రిప్పుకున్నారు. పులకింత లెక్కవై శరీరం విప్లవం చేస్తుంటే మనసు మరేం చెయ్యలేకపోయింది.

మధు చేతలు వింతగా వున్నాయి. గాడి తప్పుతున్నాను.

"సీతా! యీ రాత్రి తోడుగా చెబుతున్నాను. నాకు భార్యగానీ, ప్రేయసిగానీ, తోడుగానీ, నీడగానీ అంతా నువ్వే.



"జైలలితా రెండ్రూపాయలు, జైసుధ రూపాయిన్నరా, జైచిత్ర రెండున్నర, జైప్రద రెండ్రూపాయలు, సుజాతా రెండ్రూపాయలు..."

"కాలెండర్లు అమ్ముతున్నాడు"

నువ్వు మినహా నాకు ఎవరూ లేరు. సీతా! ఎవరూ వద్దు గూడా. అంతులేని యీ అందాలరాసి . ఈ బంగారుదేవత కరుణిస్తే అదే చాలు నాకు. నువ్వే నా లోకం..."

మధు మాటలు తియ్యగా వున్నాయి. బెడ్డు మెత్తగా వుంది. రాత్రి అందంగా వుంది.

చల్లగాలి ... మధు స్పర్శ . గిలిగింత . పులకింత . ఆవేశం .. ఉద్వేగం .. బాధ ... హాయి .

నా నిర్ణయం పటాపంచలయింది.

కలలిలు నిజమవుతున్నవి

స్నిగ్ధ మనోహర వీక్షణాలు లలిత లావణ్యాకృతులతో వేరొకచోట కేవలం భౌతిక మానవస్వభావానికి ప్రతిరూపాలుగా అలరారుతున్న అద్భుతమైన బిద్రీ వస్తువులు తెలుగువారి హస్తకళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.


ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితులు కూడా బిద్రీ ఆకృతులవలె సహజంగా సమృద్ధంగా, సంతృప్తికరంగా ఉన్నాయి. రాష్ట్ర సమైక్యతకు రూపొందించబడిన ఆరు సూత్రాల పథకాన్ని విజయవంతంగా అమలు జరిపాము. వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికి ఉద్దేశించిన పటిష్టమైన కార్యక్రమాన్ని గత రెండు సంవత్సరాలకు పైగా అమలు జరుపుకుంటున్నాం. ఐదవ ప్రణాళిక నిమిత్తం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రు. 90 కోట్ల ఉదార సహాయం అందజేయడంవల్ల యీ కార్యక్రమం అమలు సాధ్యమైంది.

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం, కొత్త సవాళ్ళతోపాటు, కొత్త అవకాశాలను కూడా కలుగజేసింది, ఆంధ్రప్రదేశ్ ఈ బృహత్తర కార్యక్రమాన్ని నూతనోత్సాహంతో అమలు జరుపుతున్నది. అత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టారు. భూసంస్కరణల చట్టాన్ని ముమ్మరంగా అమలు జరుపుతున్నారు. ఈ విధంగా కర్షకుల కలలు నిజరూపం ధరిస్తున్నాయి. ఇంతవరకు 3.50 లక్షల ఎకరాలకు పైగా భూమిని మిగులు భూమిగా నిర్ణయించారు. వెనుకబడిన వర్గాలకు పెద్ద ఎత్తున యిండ్ల స్థలాలను కేటాయిస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద 1975 ఏప్రిల్ నుంచి దాదాపు 5 లక్షల వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబాలకు యిండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.

యిండ్ల యాజమాన్యపు హక్కు కలుగజేయడం, వెట్టిచాకిరి రద్దుచేయడం, గ్రామీణ రుణాలపై మారిటోరియం, కనీస వ్యవసాయ వేతనాలను ఎక్కువ చేయడం వంటి ఇతర కార్యక్రమాలను అమలు జరపడంతో సమాజంలోని పీడిత వర్గాలకు నవోదయం అయింది.

రాష్ట్రంలో నెలకొన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం ప్రోత్సాహక పారిశ్రామిక వేత్తలకు ఆశాకిరణంగా ఉంది. 1976 జనవరి నుండి అమలులోకి వచ్చిన సవరించబడిన ప్రోత్సాహక పథకం అనుసరించి ఆరు సూత్రాల పథకం క్రింద వెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించబడిన ప్రదేశాలలో నెలకొల్పబడే కొత్త పరిశ్రమలకు రు. 10 లక్షల పరిమితికి లోబడి పెట్టుబడిలో 10 శాతం పెట్టుబడి సబ్సిడీగా ఇస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో నెలకొల్పబడే యూనిట్లకు రు. 15 లక్షల పరిమితికి లోబడి పెట్టుబడితో 20 శాతం ఎక్కువ పెట్టుబడి సబ్సిడీ యిస్తారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.



నేను మునిమాణిక్యంగారి దాంపత్యోపనిషత్తు చదవలేదు. ఎందుకంటే ఆ అవసరం నాకు కనిపించలేదు. భార్యవద్ద ఎలా మసలుకోవాలో నేను వివాహానికి ముందే నిర్ణయించేసుకున్నాను. వివాహానంతరం ఆ ప్రకారమే నడుచుకుని ఆమె మన్ననకు పాత్రుడనయ్యాను.

నేను నడుచుకొన్న విధానమంటారా- ఆమెను ఒసేవ్ అని కాకుండా, పేరుతో పిలవడం; నేను సంపాదించేదంతా ఆమె చేతుల్లోనే పోసి - నా కష్టాలన్నీ ఏకరువు పెట్టుకోడం; ఆమెను నా అర్ధ శరీరంగా భావించి- ఆఫీసుకూ, అభ్యంతర ప్రదేశాలకూ తప్ప మరెక్కడికెళ్ళినా కూడా తీసుకెళ్లడం;ఆమెతో అవసరమున్నప్పుడు కోపంగా ఉండడమూ, అవసరంలేనప్పుడు అభిమానంగా మాట్లాడడమూ, ఆమెదగ్గర లేనప్పుడు విరహంతో పేజీలు నింపి పోస్టుచేయడం ఇలా చాలా ఉన్నాయి. ఇవన్నీ ఆమెకు నామీద గౌరవాన్నీ, అభిమానాన్నీ పెంచగా- నా జీవితం ఆమె ద్వారా స్వర్గధామమైంది.

మేమిలా చిలకాగోరింకల్లా, చూడముచ్చటగా కాపురం చేస్తూంటే చాలామంది ఎదురుగా మెచ్చుకుని చాటుగా అసూయపడ్డారు. నావల్ల కొంతమంది భర్తలు ఇరుకునకూడా పడ్డారు. నేనొక ఆదర్శపతిగా పేరుపొందాను. మాది ఆదర్శ దాంపత్యంగా విలసిల్లుతోంది. అందుకు తగ్గట్లుగానే మాకో అమ్మాయి, అబ్బాయీను.

ఇదిలా ఉండగా మా పొరుగింట్లో ఓ మీనాక్షమ్మగారు దిగింది. దిగిన వారం రోజులు బాగానే ఉందికానీ- అనంతరం మా కష్టాలు ప్రారంభమయ్యాయి.

నాకు తెలిసినంతవరకూ మీనాక్షమ్మగారి భర్త 'నల్లనివాడు, పద్మనయనమ్ములవాడు, చల్లని చూపులవాడు' కానీ మా ఆవిడకు ఆయన్ను గురించి అంతకంటే ఎక్కువ తెలిశాయి. కారణం- నాకు ఆయనతో పరిచయం. కానీ మా ఆవిడకు మీనాక్షమ్మగారితో పరిచయం. భర్తను గురించిన వివరాలు- భర్తకంటే కూడా ఆ భర్త- భార్యకు తెలుస్తాయి గదా!

మీనాక్షమ్మగారి భర్త - భార్యకు అర్ధ శరీరాన్ని కాదుట - పూర్తి శరీరాన్నిచ్చేశాడుట. ఆవిడను అర్ధాంగి అనికాక పూర్ణాంగి అని పిలుస్తాట్ట. "ఆవిడ కాస్త

లావుగదా మరి - అందుకేమో" అని నేనంటే- "మీరంతే- అన్నింటికీ అలాగే అంటారు. ఆయనకి భార్యే జీవనసర్వస్వం టండీ" అంది మా ఆవిడ. అలా అంటు న్నప్పుడు శ్రీమతి కళ్ళల్లో మొదటిసారిగా కొంత అసంతృప్తిని చూశాను.

ఆ అసంతృప్తి నన్ను బాధించింది. ఆదర్శపతిగా భాసిల్లుతున్నానన్న నా అహం కారాన్ని దెబ్బకొట్టింది. "రేపట్నించీ టానిక్కు లిప్పిస్తాను. నువ్వు కూడా పూర్ణాంగివే అవుదువుగాని-" అన్నాను. శ్రీమతి మూతి మూడు వంకర్లు తిప్పింది.

మర్నాడు శ్రీమతి పేరంటానికి వెళ్ళింది, పిడుగులాంటి రెండోవాణ్ణి నా మీద వదిలేసి- పెద్దదాన్ని నడిపించుకుంటూ హాయిగా వెళ్ళిపోయింది. సాయంత్రం అయిదున్నరకు వెళ్ళిన మనిషి మళ్ళీ రాత్రి ఎనిమిది దాటిన తర్వాత దర్శన మిచ్చింది. ఈలోగా మా పిడుగు నన్ను ముప్పుతిప్పలూ పెట్టి మూడు చేరువుల నీళ్ళు తాగించగా- నేను ఆయాసంతో మంచంమీద పడిపోయి నిస్సహాయుడనై వాడుచేసే దారుణ నాశనకాండను తిలకిస్తూ ఊరుకున్నాను.

శ్రీమతిని చూస్తూనే నాలో మళ్ళీ ఎక్కడలేని బలమూ పుంజుకోగా ఒక్క సారి విరుచుకుపడిపోయాను. పేరంటాని కని వెళ్ళి ఇంతసేపా? అన్నాను. పిల్లా డిక్కడున్నాడన్న జ్ఞానముండక్కరలేదా అన్నాను. ఇంకా నోటికొచ్చినవి చాలా అని అసలు నీ బుద్ధే ఇంత అని కొన్ని పాత ఉదాహరణలను కూడా ఇచ్చాను. ఇంకా అందునుగానీ పిల్లాణ్ణాడించలేక నీరసమొచ్చింది - ముందు వంటకానియ్యి మని కూడా అన్నాను.

నన్ను పూర్తిగా వాగనిచ్చి శ్రీమతి అంది- "నీరసమొచ్చి మాట్లాడలేనంటు న్నారు కాబట్టి ముందా మాటమీద నిలబడి- నేను చెప్పినవన్నీ మాట్లాడకుండా వినండి. పేరంటానికి వెళ్ళేటప్పుడు ఇద్దరు పిల్లల్ని తీసుకుని ఎలా వెళ్ళను? మీ పుత్రికా రత్నం మూడ్‌నిబట్టి నడుస్తుంది. అది ఎత్తుకోమంటే ఎత్తుకు తీరవలసిందేగదా- పేరంటానికి వెళ్ళకుండా ఉండాలి కానీ వెళ్ళేక తిరిగి రావడమన్నది నా చేతిలో ఉన్న విషయం కాదుగదా. అప్పటికీ రెండు మూడుసార్లననే అన్నాను- కుర్రాడితో ఆయనేం ఇబ్బంది పడుతున్నారో ఏమో నని. అంటే మీనాక్షమ్మగారు తెలుసుగదా మీకు- ఆవిడ నవ్వేసి- మావాడికంటె అల్లరివాడు కాదుగదా మీవాడు. మా ఆయనమాత్రం భరించడంలేదా. అయినా నేను కూర్చోలేదా అనేసింది. ఉన్న ఒక్క కొడుకునీ ఎంచక్కా ఇంటిదగ్గర వదిలేసి చేతులూపుకుంటూ పేరంటాని కొచ్చిం దావిడ- ఒక్కపిల్లే ఉన్నప్పుడు ఎప్పుడైనా పేరంటానికి ఒక్కత్తినీ వెళ్ళనిచ్చారా నన్ను. ఇద్దరు పిల్లలుంటే మీనాక్షమ్మగారి మొగుడయితే ఇద్దర్నీ ఇంటిదగ్గరే ఉంచేసు కునేవాడు." శ్రీమతి ఒక్కసారి గుక్క తిప్పుకుని మళ్ళీ మొదలెట్టింది. "వచ్చి ఎనిమిది గంటలకి తిరిగొస్తే, వంట చేయమని తొందరపెడుతున్నారు మీరు. మీనాక్షమ్మగారూ నేనూ పేరంటంనుంచి బయటకు వచ్చేశామా. నేను తిన్నగా ఇంటికొచ్చేసేను కానీ ఆవిడ ఇంకా పెత్తనాలు చేస్తోంది. ప్రస్తుతం ఆవిడ రమణి గారింట్లో ఉంది. ఎందుకంటే

ఆవిడ మొగుడు పిల్లాణ్ణి చూసే బాధ్యతతో బాటు, వంటచేసే బాధ్యతను కూడా స్వీకరించాడట. ఆవిడ మరీ ఆలశ్యంగా వచ్చే మాటయితే తన వాటా తను తినేసి పడుకుంటానని కూడా అన్నాడట. ఎందుకూ మీరూ ఉన్నారు."

అన్నమాటమీద నిలబడి, అన్నం తినేవరకూ నేనేం మాట్లాడలేదు. కానీ నన్నో ఆశ్చర్యం బాధిస్తోంది. బాబిగాణ్ణి ఆడించేసరికే నీరసమొచ్చి సోలిపోయాను నేను. మీనాక్షమ్మగారి మొగుడు, తన కొడుకుని చూసుకుంటూ వంట ఎలా చేయగలిగాడు? బాగా ఆలోచించినమీదట సమాధానం తట్టకపోలేదు కానీ, అన్న మాటకు కట్టుబడడంకోసం అన్నం తినే వరకూ ఆగవలసి వచ్చింది.

కూరా, అన్నం తిన్నాక నెమ్మదిగా అన్నాను "మీనాక్షమ్మగారికి పెత్తనాలు అలవాటుగదా. సెలవురోజుల్లో కూడా ఆవిడ కొడుకు నొదిలేసి పెత్తనానికి వెడుతుందని నువ్వే ఒకసారి అన్నట్టు గుర్తు. అందువల్ల ఆవిడ భర్తకు కొడుకును చూసుకుంటూ పనులు చేసుకోవడమన్నది ఒక్కసారిగా నేర్చుకున్న విద్య కాక, క్రమంగా అలవడినదై ఉంటుంది. అందువల్ల రేపట్నించీ నువ్వు కూడా ఒక్కత్తివీ పెత్తనాలకు వెళ్ళు. నేను పిల్లల్ని చూసుకుంటాను. ఓ నెళ్ళాళ్ళలో వంట చేయలేకపోను."

"చాల్లెండి" అంది శ్రీమతి "పెత్తనాల మీద నాకు ఇంటరెస్టులేదనీ, మిమ్మల్ని వదిలి రోజూ వెళ్ళననేగదా మీ ధీమా. అయినా పెళ్ళాంమీద జాలి అనేది ఉండాలికానీ, ఈమాత్రం దానికి అభ్యాసం కావాలా. మీనాక్షమ్మగారు రాత్రినిద్రపోతె మరి లేవదట. మధ్యలో కొడుక్కి పాలు పట్టించవలసిన బాధ్యత తండ్రిదేనట."

"మరి మనవాడికి పోత పాలు కాదు గదా, ఈ విషయంలో నేనెలా సహాయం చేసేదీ" అన్నాను.

"చెప్పేది వినకుండా ప్రతిదానికీ అలా విపరీతార్థాలు తీస్తారెందుకండీ" అంటూ విసుక్కుంది శ్రీమతి. "ఆవిడ ఉదయం లేచేసరికి ఆయన కాఫీ కలిపేసి తను త్రాగేసి ఆవిడ మటుక్కు ఫ్లాస్కులో పోసి వుంచేస్తాడట. ఎందుకంటే భార్యాభర్త లిద్దరికీ లేవగానే కాఫీ కావాలి. ఎటొచ్చీ అయిదున్నరకే లేవడం ఆయన కలవాటు. ఏడుదాటితే కానీ ఆవిడకు మెలకువరాదు. లేవగానే భర్త కలిపిన కాఫీ తాగాకనే ఆవిడ వరుసగా ఇంటి పనులన్నీ మొదలెడుతుందిట. అదృష్టం చూడండి, పెళ్ళయినా ఆవిడ తన పాత అలవాట్లను మానుకోనవసరం లేకపోయింది. నా సంగతి చూడండి, ముఖ్యంగా నిద్ర విషయంలో "

"నిన్ను గురించి నాకు బాగా తెలిసింది వివాహమైన మొదటి రాత్రి నాడేగదా. ఆ అనుభవాన్నిబట్టి అష్టైనిద్రపోని మనిషి వనుకున్నాను నేను" అన్నాను.

నా మాట అనుకున్న ఫలితాన్ని సాధించింది. "ఎప్పుడూ మీకు అదే దృష్టి—" అంటూ సిగ్గుపడింది శ్రీమతి.


ఈ విషయంలో మీనాక్షమ్మగారి ఉదాహరణ లేవీ ఇవ్వకపోవడం అప్పటికి నా అదృష్టం. అదృష్టం సంగతలాగుంచితే అప్పుడే నేను ప్రమాదాన్ని పసిగట్టవలసింది. కానీ అలా జరగలేదు. రెండు

మూడ్రోజుల అనంతరం శ్రీమతి వార్త మోసుకొచ్చింది "ఇది 'విన్నారా'?" అంటూ.

"ఆ ఇది ఏదో తెలిస్తే విన్నదీ లేనిదీ చెబుతాను" అన్నాను విసుగ్గా.

చెప్పింది శ్రీమతి. మీనాక్షమ్మగారి భర్త తనే స్వయంగా చాకలిపద్దు వేస్తాట్ట. ఎంత పకడ్బందీగా వేస్తాడంటే—తెల్లటి బట్టలకు కూడా పద్దులో ఏవో గుర్తులు పెట్టుకుంటాడట. ఆ కారణంగా ఆవిడ కాపురానికి వచ్చేక ఇంతవరకూ ఎన్నడూ ఒక జేబురుమాలు కూడా పద్దులో తేడా రాలేదట.

ఈ వార్త మా శ్రీమతి మోసుకురావడానికి కారణం లేకపోలేదు. నేను కొంచెం పరధ్యాసం మనిషిని. ఏదో ఆలోచిస్తూ ఏదో పని చేస్తూంటాను. అందువల్ల అనేక తప్పులు చేశాను నేను. చాలా తప్పులు శ్రీమతి క్షమించిందికానీ చాకలిపద్దు విషయంలో మాత్రం క్షమించలేదు. ఒకసారి నేను వేసిన చాకలిపద్దు ప్రకారం మా శ్రీమతివి రెండే రవికలు రావాలి. కానీ వాడు ఆరు తెచ్చాడు. ఆరూ తనవేనని మా శ్రీమతి బట్టలను చూసి గుర్తు పట్టింది. నా తప్పిదంవల్ల వాటిని స్వంతం చేసుకోడానికి శ్రీమతి చాకలితో కాసేపు వాదించవలసి వచ్చింది. మరోసారి పద్దు ప్రకారం నావి ఆరు బనీన్లు రావాలి—కానీ మూడే వచ్చాయి. చాకలివాడు ఇంతే ఉన్నాయి మొర్రో అన్నాడు. వాడి గోలలో అర్థం లేకపోలేదు. నాకున్నవి అప్పటికి సరిగ్గా అయిదు బనీన్లు. ఒకటి తొడుక్కున్నాను. ఒకటి పెట్లో ఉంది. అంత కచ్చితంగా బనీన్ల లెక్క



"అరె! ఉన్నట్టుండి మన పడవ భలే స్పీడుగా పోతోందే?!?"

ఎలా తెలుసుంటే—నెల్లాళ్ళ క్రితం ఎవడో ప్లాస్టిక్ సామాన్లవాడొస్తే-శ్రీమతి కళ్ళకి ఇంట్లో ఉన్న నా బనీన్లన్నీ పాతవిగా అనాయి. తొడుక్కున్నది మిగలగా మిగతావన్నీ ప్లాస్టిక్ సామాన్లవాడి పరమయ్యాయి. (అప్పుడు దురదృష్టవశాత్తూ మా చాకలి ఊళ్ళో లేకపోవడం వల్ల మాసిన బట్టలన్నీ ఇంట్లోనే ఉన్నాయి) అందువల్ల ఆ రోజు సాయంత్రమే షాపుకి పరుగెత్తి ఓ నాలుగు బనీన్లు కొనుక్కోవలసి వచ్చింది.

ఇంతకీ నాకున్నవి అయిదే బనీన్లయినప్పుడు — పద్దులో ఆరెలాగుంటాయని చాకలివాడితో తర్కించి బట్టలు సరిగానే వచ్చినట్లు తేల్చాను. చాకలివాడు వెళ్ళిపోయాక శ్రీమతి నా తెలివితక్కువతనాన్ని ఏకేసింది. పద్దు సరిగా వేయకపోవడం ఒక తప్పయితే—చాకలాడి ముందా విషయాన్నంగీకరించడం ఇంకా పెద్ద తప్పట. శ్రీమతి చెప్పిన మాటల్లో నిజం లేకపోలేదు. చాకలి నా పద్దుకు అతీతుడై బట్టలు తేవడం ప్రారంభించాడు. ఫలితంగా గృహిణిగా తనకున్న


బాధ్యతల్లో చాకలి పద్దును కూడా చేర్చుకోవలసి వచ్చింది శ్రీమతి.

ఈ మీనాక్షమ్మగారి మొగుడు అసాధ్యుడిలాగున్నాడు. భార్య మన్ననకు పాత్రుడైనవాడు నా దృష్టిలో అసాధ్యుడే! అయితే అలా మన్ననకు పాత్రుడు కావడానికి అతను చేసే కృషికూడా సామాన్యమైనదికాదు. అతన్ని గురించి ఆరోజే కొద్దిగా ఆలోచించాను. నా ధర్మపత్ని స్థానాన్ని అతడాక్రమిస్తున్నట్లు నాకు తోచింది. అయితే నేనేం చేయాలి?

ఆ రోజుకి కొద్దిగా ఆలోచించినా ఆ విషయాన్ని నేనంత సీరియస్‌గా తీసుకోలేదు. కానీ క్రమంగా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం కనబడింది.

వారం రోజులు తిరక్కుండా మీనాక్షమ్మ మొగుడిలో వున్న అనేక సుగుణాల వివరాలు మా శ్రీమతి సంపాదించింది. అందుకోసం మా శ్రీమతి పడ్డ కష్టమేమీ లేదు. మీనాక్షమ్మగారే స్వయంగా ఆమె చెవిన వేసింది.

మీనాక్షమ్మ మొగుడు వాసన చూసి కూరలు లేతవో, ముదరవో చెప్పగలడట. దేనికీ ఎన్నడూ కోపగించుకోవడమన్నది ఎరుగడట. ఈ ఓరిమి గుణం వల్లనో ఏమో అతడనేక విద్యల్లో ప్రావీణ్యం సంపాదించాడట—వాటిల్లో వడ్రంగంకూడా ఉంది. దేవదారు పెట్టెల సహాయంతో అతడు చేసిన అలమారాను తలచుకున్నప్పుడల్లా శ్రీమతి పరవశించిపోతూంటుంది. అంతేకాదు—అతనుండే క్వార్టర్లో బాత్‌రూమ్ తలుపులు పాడైపోతే—దేవదారు పెట్టె చెక్కలతో అత



"ఇందుకే మనిద్దరి మధ్యా విడాకులు తప్పనిసరి అంటున్నాను!"

నొక తలుపును తాత్కాలిక ప్రయోజనార్థం తయారుచేశాడు. ఇంట్లో అన్ని తలుపుల్లోకీ అతను చేసిందే బాగుందిట.

"అవును మరి — గవర్నమెంటు క్వార్టర్సు కదా—తలుపులన్నీ నాసిరకంగానే ఉంటాయి" అన్నాను అమాయకంగా శ్రీమతి ఉద్దేశ్యాన్ని గ్రహించనివాడనై. నా అమాయకత్వాని కామె అసూయ అని పేరు పెట్టేక అసలు విషయం అర్థమైంది.

"అసూయ నా కెందుకూ? నేనూ ఓ తలుపు తయారుచేస్తే-ఆ తలుపు ఆయన చేసిన తలుపుకంటే బాగుండకపోతే— అప్పుడు కలగాలి అసూయ— " అని ఇంకా ఏదో అనబోతూండగా "చాల్లెండి-తలుపు చేయడంకూడాను—" అనేసింది శ్రీమతి.

నాక్కొంచెం ఉడుకుమోత్తనం రాగా "బాగుంది ఎవరికొచ్చే విద్యలు వారికొస్తాయి. పోనీ మీనాక్షమ్మగారి మొగుణ్ణో కధ రాయమను చూస్తాను" అన్నాను.

శ్రీమతి అనవసరంగా నవ్వింది."ఏం

చెప్పారండీ—కథలు రాయడం కూడా ఒక విద్యేనా? పనీపాటూ లేనివాళ్ళే కథలు రాస్తారు. రోజూ ఓ గంట మీరు పిల్లల్ని చూశారంటే వారం రోజుల్లో నవల రాయగలను నేను. అసలు కథలు రాయడంవల్లనే మీ రీ స్థితికి వచ్చారు. ఎంతసేపూ ఎవరిని వేళాకోళం చేద్దామా అనే ఉంటుంది మీ దృష్టి. లేకపోతే మీరూ మీనాక్షమ్మగారి మొగుడిలాగే ఉండేవారు."

నాకు కోపం వచ్చింది. కానీ ప్రకటించలేదు.

మరో రెండు రోజుల్లోనే నేను మీనాక్షమ్మ మొగుణ్ణి చూసి అసూయపడవలసిన అవసరం నిజంగానే వచ్చింది.

మేము అన్ని తెలుగు మాస, వార పత్రికలూ కొంటూంటాం. కొన్న అన్నింటిలోంచీ కథయా, సీరియల్సూ కట్ చేసి పుస్తకాలు కుడుతూంటాం. కటింగ్ శ్రీమతి వంతు. కుట్టడం నా వంతు.

అలా కుట్టబడిన పుస్తక మొకటి మా ఇంట్లోంచి మీనాక్షమ్మగారు తీసుకెళ్ళింది. తీసుకెళ్ళిన ఆ పుస్తకం అట్ట ఆవిడ పుత్రరత్నం చేతిలో పడి నలిగి చిరిగిపోయిందిట. అందుకు మీనాక్షమ్మ మొగుడు చాలా నొచ్చుకుని—పుస్తకాని కింకో అట్టవేసి మళ్ళీ కుట్టి బైండింగ్ చేశాడుట. కుట్టేటప్పుడు ఆయన నేను కుట్టిన కుట్టు చాలా బలహీనంగా ఉందనీ అదెంతో కాలం ఉండదనీ భార్యతో అన్నాడట.

ఏది ఏమైనా మీనాక్షమ్మ మొగుడి శక్తి సామర్థ్యాలకు నిదర్శనంగా ఆ పుస్తకం ముందు నేను కుట్టిన పుస్తకాలన్నీ వెలవెల బోతున్నాయి. మరి అసూయపడక చావనా?

ఏమనాలో తెలియక వ్యక్తి దూషణకి దిగాను. అతని రంగు నలుపన్నాను.

"మీరేమైనా తెల్లని తెలుపా?" అంది శ్రీమతి

అతన్నీ నన్నూ పోల్చడంలో నీ ఉద్దేశ్యమేమిటన్నాను.

నేనేం పోల్చలేదు, మీరే పోలుకున్నారండీ.

అయినా అంత చదువుకున్నవాడికివేం లేకి బుద్ధులు—అన్నాను. మగవాడు వంట చేయడాన్ని గర్హించాను. పెళ్లాన్ని మరీ నెత్తి కెక్కించుకుంటే చాలా ప్రమాదమనీ—ఆ సంసారం పెచ్చిల్లదనీ ఉదాహరణలతో సహా చెప్పాను.

కానీ శ్రీమతి లాయరుగారమ్మాయి. నా పాయింట్లన్నీ ఆమె తర్కం ముందు వీగిపోయాయి. ఇంటిపనుల విషయంలో శ్రద్ధ వహించడం లేకితన మెలాగవుతుందని అడిగిందామె. సహజీవనాన్ని కోరే భార్యాభర్తల్లో అవసరాన్నిబట్టి ఎవరు వంట చేస్తేనేమందామె. ఆఖరున శ్రీమతి అన్నమాట నాకు పిడుగుపాటే. మీనాక్షమ్మగారి మొగుడు పెళ్ళాన్నేం నెత్తి కెక్కించుకోలేదు. ఆయన కాదన్నపని చేయడానికి ఆవిడ హడలిపోతుంది. ఎటొచ్చీ మగవాడుగా ఆయన వ్యవహార దక్షతను మాత్రమే మీకు తెలియచేశాను."

అప్పటికి నాకు బుద్ధివచ్చింది. అసూయ

నన్నెంతకు దిగజార్చిందో అర్థమయింది. వ్యక్తి దూషణ అల్పులు చేయవలసినపని. అయినా తనకు తానై మీనాక్షమ్మ మొగుడు నాకు చేసిన అపకారమేమీ లేదు. పైగా పాపం నేను కనబడ్డప్పుడల్లా ఆప్యాయత వొలకబోస్తూ నవ్వుతూంటాడు ఆఫీసులో.

కానీ ఎంత నిగ్రహించుకుందామన్నా నా వల్ల కావడంలేదు. మీనాక్షమ్మ మొగుణ్ణి చూసినప్పుడల్లా నా ఒళ్ళు కంపరమెత్తిపోతోంది. ఆఫీసులో సాధ్యమైనంత వరకూ అతన్ని తప్పించుకుని తిరుగుతున్నాను. కనబడ్డప్పుడు తప్పనిసరి అయితే తప్ప. నవ్వడం మానేశాను. నా లోని ఈ మార్పు కొట్టొచ్చినట్లు కనపడకుండా ఉండడానికి తగినంత జాగ్రత్త తీసుకున్నాను. ఎంతలేదన్నా ఎంతోకొంత సంస్కారమేడిసింది కదామరి-

నా సంగతి ఇలా ఉండగా నా శ్రీమతి కతన్ని గురించి ఇంకా ఇంకా వివరాలు లభించేస్తున్నాయి. అతగాడు చేసే పనులన్నీ కూడా నాకు అసాధ్యమైనవి. నేర్చుకుందామన్నా కుతూహలంలేనివి.

ఆడవాళ్ళు కొంతమంది కలిసి ఒక రోజు సినిమా ప్రోగ్రాం పెట్టుకున్న రోజున మీనాక్షమ్మ టైము చూసుకోకుండా జంతికలు వేయడానికి స్థిరపడింది. తీరా

ప్రమిదలు - సమిధలు

పేరు ప్రమిదకు
బాధ సమిధకు
శ్రమజీవుల రక్త తైలంతో
సామాన్యుని సమిధగా చేసి
వాని ఆకలి మంటతో వెలిగిస్తారు
వారి నల్ల డబ్బుకు
వెలుగు యోగం కలిగిస్తారు
ప్రమిదల్లాటి పెద్దలు
సమిధలు సహనాన్ని కోల్పోతే
ప్రభంజనాలై విజృంభిస్తే
రాబందుల్లా రాలిపోతారు
ప్రమిదలు పగిలిపోతాయి
అదే ఈ పోరాటానికి అంతం.

—"ఓంకార్"

మొదలెట్టబోయే సరికి ప్రైమయిపోయిందని తెలిసింది. అప్పుడు మొగుడావిడ కభయ హస్తాన్నిచ్చి ఆవిణ్ని పంపించేసి తను జంతికలు వేసేశాడు.

ఈ వార్త నన్ను నిశ్చేష్టుణ్ని చేసింది. మగవాడికి జంతికలు వేయడమన్నది సామాన్యమైన విషయంకాదు. ఒక వంక గొట్టాలని నొక్కుతూ, మరోవంక గొట్టం మొత్తాన్ని తిప్పుతూ చక్కని ఆకారంలో జంతికలు వేయాలి. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరిగే భూమి ప్రజ్ఞకు ఇదేమీ తీసిపోదు.

మొట్టమొదటిసారిగా యిన్ఫీరియారిటీ కాంప్లెక్స్ ఫీలయ్యాను నేను. అప్పుడే నన్ను మరో విషయం బాధించింది - నా భార్య దృష్టిలో నేను అల్పుణ్ని. మీనాక్షమ్మ మొగుడు అధికుడు. వచ్చే జన్మలో తనకలాంటి మొగుడు రావాలని అంతరాంతరాల్లో ఆమె కోరుకుంటున్నదేమో—ఒక భారతీయుడిగా ఈ విషయాన్ని నేను ఆమోదించలేను.

అదీగాక నా భార్య దృష్టిలో నా స్థానం పెరగాలి. అందుకోసమని నేను నన్ను మీనాక్షమ్మ మొగుడితో పోల్చుకోవడం ప్రారంభించాను.

మరీ పొడగరి కాకపోయిన మీనాక్షమ్మ మొగుడు నా కంటె పొడుగే. అతగాడు మీసాలను అందంగా కట్ చేసుకుంటాడు. భౌతికంగా అతనిలో కనిపించే ప్రత్యేకతలు ఇవేనని గుర్తించాను నేను. అయితే పాతికేళ్ళు దాటిపోయేక పొడుగు అవడం కష్టంగదా- ఆ మార్పు నేను సాధించలేనిది. మీసాలుంచుకోవడం నాకు బోరు. మీసాలు లేకపోవడం వల్లనే నా షేవింగుకు పది నిముషాలు కూడా పట్టదు. మీసాలు పెంచడం మొదలుపెట్టి ఆ సౌఖ్యాన్ని కాలదన్నదల్చుకోలేదు నేను.

అయితే ఏం చేయాలి?

వెంటనే సమాధానం తోచలేదు. కానీ ఏదో చేసి తీరాలని మాత్రం గ్రహించాను. ఎందుకంటే శ్రీమతిలో ఇటీవల నా పట్ల దారుణంగా అసంతృప్తి పెరిగిపోయింది. ఏ విషయానికీ నన్నూ నా సమస్యలనూ అర్థం చేసుకోవడం మానేసింది. ప్రతి దానికీ మీనాక్షమ్మ మొగుడయితేనా అంటూంటుంది. అన్నింటి కంటె నన్ను

బాధించేది ఈ పోలికే!

చిట్టచివరకు నాకు ఒకే ఒక ఉపాయం కనిపించింది. అదేమిటంటే మీనాక్షమ్మ మొగుడి దగ్గరకు స్వయంగా వెళ్ళి గీతోపదేశాన్ని పొందడం. ముఖ్యంగా ఆయన ఎప్పుడు ఏ పరిస్థితుల్లో వంట, వడ్రంగం నేర్చుకున్నాడో తెలుసుకోవాలి. వాటిలో ప్రావీణ్యత సంపాదించే అవకాశం నాకున్నదో లేదో తెలుసుకోవాలి ...


ఆడవాళ్ళ మనస్తత్వం గురించి నాకింకా బాగా అర్థం కాలేదనీ, అవే నా కష్టాలకు అసలు కారణమనీ అప్పటికి నా కింకా అర్థం కాలేదు. ఆ విధంగా చూస్తే మీనాక్షమ్మ మొగుడి దగ్గర నేను గీతోపదేశం పొందాననే చెప్పాలి.

ఒకరోజు సాయంత్రం ఆడవాళ్ళందరూ లేడీస్ క్లబ్‌లో సమావేశమైన సందర్భంలో నేను నా పుత్రరత్నాన్ని ఎత్తుకుని మీనాక్షమ్మ ఇంటికి బయల్దేరాను. నేను వెళ్ళేసరికి మీనాక్షమ్మ మొగుడు చంకలో పిల్లాడి నెత్తుకుని ఇంటి తలుపు తాళం వేస్తున్నాడు. అరే ఒక్క నిముష మాలస్యమైతే ఎంత ప్రమాదమయ్యేది— అనుకుంటూ పలకరించానతన్ని.

నన్ను చూస్తూనే అతని ముఖం వికసించింది. అతను మళ్ళీ తాళం తీసి "రండి రండి. నేను బయల్దేరుతున్నది మీ ఇంటికే మీరే వచ్చేశారు-" అన్నాడు.

ఆశ్చర్యపోతూ నేను లోపల అడుగు పెట్టి "మా ఇంటికే బయల్దేరారా ఏమిటి విశేషం?" అనడిగాను.

"కూర్చోండి చెబుతాను. మీతో చాలా మాట్లాడాలి—"



"నీ నిర్ణయం గట్టిదే కనుక నేను మార్చలేను ప్రమీలా!! ఐతే ఆ తాడు గట్టిదికాదని నా అనుమానం!!"

ఇద్దరం కూర్చున్నాము. మా కుర్రాళ్ళిద్దరూ ఆటల్లోపడ్డారు.

"మిమ్మల్ని నేను చాలా విషయాలడిగి తెలుసుకోవాలనుకుంటున్నాను. కానీ ముందుగా ఇది చెప్పండి. మీరు కథలు ఎలా రాస్తారు? నేను కథలురాయడం మొదలుపెట్టాలంటే ఏంచేయాలి?"

ఇదీ మీనాక్షమ్మ మొగుడిప్రశ్న!

* * *

కాబట్టి—పొరుగింటి మీనాక్షమ్మలవల్ల బాధపడే భర్తలూ — మీనాక్షమ్మ అంటూ పొరుగున ఉండాలేకానీ మీ శ్రీమతి ఆ మీనాక్షమ్మకు ఏమీ తీసిపోదన్న నిజాన్ని గ్రహించండి. మీ శ్రీమతిచేసే పరపురుష స్తోత్రానికి కారణం ఆమెకు మీ పట్లగల అసంతృప్తికాదనీ అది మగువల మనస్తత్వమనీ గ్రహించండి. అందుకు విరుగుడు కావాలంటే మీరూ ఓ పక్కింటి పంకజాక్షిని ఎన్నుకుని స్తోత్రం ప్రారంభించండి. ఈ విరుగుడు తప్పక పనిచేస్తుందని అనుభవం మీద చెబుతున్నాను. ***

రైతు రాజులకు జేజేలు!

ఆహారధాన్యాలను అపారంగా పండించే ఆంధ్రప్రదేశ్ దక్షిణాది ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందింది. చెఱకు, పొగాకు, నూనెగింజలు, మిరప వంటి పంటల ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం. ఇక ధాన్యం ఉత్పత్తిలో మనరాష్ట్రం దేశం అంతటికీ అగ్రభాగాన నిలిచింది. అనేక సంవత్సరాలుగా ఆహారోత్పత్తిని అధికతరం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో అపారంగా కృషి జరుగుతున్నది. 20 సూత్రాల కార్యక్రమంలో 50 లక్షల హెక్టార్ల అదనపుసాగు లక్ష్యంగా నిర్ణయించారు. దీనికి మన వంతు చేయడానికి అవిరళంగా కృషి జరుగుతున్నది.

1965 లో అధిక దిగుబడినిచ్చే వరివంగడాలను చేపట్టడంద్వారా దేశం అంతటికి మన రాష్ట్రం మార్గదర్శకమయింది. మేలు రకం విత్తనాలను వినియోగించేటట్లు చూడడానికి నిరంతరం నిర్విరామకృషి జరిగింది. 'జయ,' 'సోనా,' 'రత్న.' 'జగన్నాథ్.' 'ఆర్. పి. 193 వంటి వరి రకాల పేర్లు ఇటీవల కాలంలో ఇంటింటా బహుళ ప్రచారంలోకి వచ్చాయి.

1950-51 లో 40.30 లక్షల టన్నులు ఉన్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1964-65 నాటికి 77.04 లక్షల టన్నులకు, 74-75 సంవత్సరంలో 90.86 లక్షలకు చేరుకుంది. 1976-77 లో కోటి టన్నుల వరకు వుంటుందని అంచనా. అదే విధంగా సేద్యపు భూమి విస్తీర్ణం 1951 నుంచి 1974-75 వరకు సుమారుమ 12.4 శాతం పెరిగింది.

కార్యదీక్షతో కర్తవ్యపరాయణతతో ఆహార రంగంలో దిగుబడులను ద్విగుణీకృతం, త్రిగుణీకృతం చేస్తున్న రైతురాజులకు జేజేలు! భారతజాతి వీరికి ఎంతో ఋణపడివుంది.

డైరెక్టర్,
సమాచార, పౌరసంబంధ శాఖ,
ఆంధ్రప్రదేశ్. హైదరాబాద్.

పచ్చపువ్వుల పట్టుచీర



డా॥ అందే గోపాలకృష్ణమూర్తి

పోస్టాఫీసు దగ్గర బయల్దేరిన నెంబర్ టెన్ సిటీ బస్సు ఆ రోజెందుకో ఖాళీగా ఉంది. ముందు సీట్లో ఇద్దరూ, వెనకాల నలుగురైదుగురూ తప్ప అసలు లోడే లేదు!

'స్టార్ట్ చెయ్యోయ్ జహంగీరూ!' అన్నాడు కండక్టర్ రాజు, ఇంకా ఎవరైనా పాసెంజర్లు వస్తారేమోనని 'బ్రేకు' వేసిన డ్రైవరుతో.

'ఈగల్తోలుకుంటూ యెళ్ళడమే!' అంటూ స్టార్ట్ చేసేడు. బీడీముక్క ఆఖరి దమ్ము లాగి బైటికి గిరాటేసిన డ్రైవరు.

లక్ష్మి టాకీసూ, బస్టేండూ, పూర్ణా మార్కెటూ, జేరెక్సూ, ఎల్లమ్మ తోటా, అన్నీ దాటినా...అప్పటికీ .'లోడే లేదూ!' విసుక్కున్నాడు రాజు.

'ఈమ్యేళ యెవెడైనా మినిస్ట్రుగానీ, పెద్దమనిషీగానీ కునికేసేదేటీ, ఏ నాయాల బస్సు జోలికి రాడంలేదు?' మరో బీడీ వెలిగిస్తూ అడిగేడు జహంగీరు.

కె.జీ. హాస్పిటలు ఓ.పీ. గేటు దగ్గర బస్సు ఆగింది. ఉన్న పదిపదిహేను మందిలో ముప్పాతిక దిగిపోయేరు.

"రావాలీ, కలెక్టాఫీసూ, సెంచరీ క్లబ్బూ, ఆర్కేమిషనూ, యూనివర్సిటీ.... యూనివర్సిటీ ." క్లీనర్ కుర్రోడు ఉషారుగా పాడేస్తున్నాడు. ఆనక ఎవరూ రాకపోడం చూసి 'రైట్రైట్' అని డబ్బా కొట్టినట్టు బస్సుని కొట్టేడు. బస్సు కాస్తా రైట్రైటై, కలెక్టరాఫీసు దాటి, జిల్లా పరిషత్తు జంక్షన్‌లో ఆగింది.

"ఓహో, గొప్ప టైంకొచ్చేం. లేకపోతే ఎనకాల ఆకులోడి బస్సు కాస్తా ఈ లోడు లాక్కుపోను!" ఆనందంగా అన్నాడు డ్రైవరు, అక్కడ మందలు మందలుగా వున్న 'లేడీసాస్టలు ఆడంగుల్ని' చూసి.

ఒకర్నొకరుతోసుకుంటూ, "కమాన్, కమాన్ గెటిన్, గెటిన్ వే", "ఎక్కవే. అరెరె .. ఎందుకండీ తోస్తారూ? .. ", "ఐసే ప్లీజ్ లెట్ మీ గెటిన్....", "మిస్టర్, వుడ్ యూ ప్లీజ్ వెకేట్ దిస్ సీట్!...." రకరకాల దేశభాషల నుపయోగిస్తూ బస్సులోపలికి చొచ్చుకుపోయారు సుమారు ముప్పైనలభై మంది యూనివర్సిటీ అమ్మాజీలు.

"రైట్ రైట్ ఎక్కడా ఆపక . పోనీయ్ తిన్నగా యూనివర్సిటీ " క్లీనర్ కుర్రాడు హుషారుగా 'ఈల'వేసేడు.

* * *

"ఎవరే ఇతనూ, అలా దేబిరించి చూస్తున్నాడూ?" ఎదుటి సీట్లో 'పింక్

కేళ్ళ అబ్బాయి గురించి అనుమానం పెల బుచ్చింది శాంతి.

"బహుశా గుడ్డోడేమో!" నవ్వింది జ్యోతి.

"అంటే కూలింగ్ గ్లాసెస్ పెట్టుకున్నోళ్ళంతా గుడ్డోళ్ళేనంటావా?" గట్టిగా అంటూ, విరగబడి నవ్విన శాంతి, ఎదుటి వ్యక్తి ముఖంలో ఏ మార్పూ రాకపోయే సరికి ఆశ్చర్యపోయింది. మెల్లగా జ్యోతి చెవివైపు వంగి "నిజంగా బ్లైండ్ ఫెలో నేమోనే, పాపం!" అన్నది సానుభూతిగా.

"అయినా అవ్వచ్చు. ఎందుకంటే, ఆమధ్య ఓ కథ చదివేను. రైల్లో ఇలాగే, ఓ నల్లకళ్ళద్దాలబ్బాయి కూర్చునుంటాడు. ఎదురుగా ఓ అందమైన అమ్మాయీ, వాళ్ళ నాన్నగారూ కూర్చునుంటారు. నల్లకళ్ళద్దాలబ్బాయి తననే అదే పనిగా చూస్తున్నాడనుకొని, అమ్మాయి ఓ . ఇది ఫీలైపోయి ఆ అబ్బాయిని తిట్టుకొంటుంది. తర్వాతి స్టేషన్లో ఆ అబ్బాయి పాపం! ఎవరిసాయంతోనో ..ప్లాట్ఫాం మీదకు దిగుతాడు. అతన్ని రిసీవ్ చేస్కోందుకు వచ్చినాయన, ఈ దింపినాయనకో థేంక్స్ చెబుతూ, 'అబ్బాయికి చూపు లేదండీ, చాలా ధన్యవాదాలూ!' అంటాడు. ఆ అమ్మాయి పాపం! షాక్ తిని, సదరు అబ్బాయి మళ్ళీ కనిపిస్తే ఎపాలజీస్ చెప్పుకొందామనుకొంటుంది. కానీ, రైలులో ఎంతమందిని చూస్తాం?.... అలాగా, ఈ 'కేండిడేటు' కూడా, చూస్తుంటే, అదే కోవకు చెందినట్టున్నాడే శాంతీ!—

స్టాప్ ఏన్నాక శాంతి మనసు నీరైపోయింది.

"సిరిపురం దిగాలి బాబూ, దిగాలి బాబూ ..." అరుస్తూ క్రిందకు దిగేడు క్లీనర్ కుర్రాడు.

అటువైపునుంచి వస్తున్న నెంబర్ టెన్, తైముకి గమ్యం జేరనందున ఇటువైపు బస్సుకు అడ్డు నిల్చింది. ఫలితం— ఇరువర్గాలవారూ పోరాటం!

"ఇతను గుడ్డోడిలా లేడే జ్యోతీ!" మెల్లిగా అన్నది శాంతి.

"ఐతే, మనం మోస్తున్నా, ఎందు కసలు రియాక్షన్ లేదూ?" అడిగింది జ్యోతి, బస్సు ఆగిపోడానిక్కారణ మేవిటా అని డ్రైవర్కి చూస్తూ.

"నిజమేనే శాంతీ! ఎందుకలా నీ వైపే కాన్స్టెంట్గా చూస్తున్నాడూ? ఊం? బహుశ, ప్రేమించేసేడేమో!" ఆఖరి వాక్యం శాంతి చెవిలో చాలా మెల్లగా అన్నది జ్యోతి.

"ఊర్కో జ్యోతీ! డోంట్ బీ సిల్లీ గురుడూ, అసలు ఇంతకుముందెప్పుడూ ఆడముఖాల్ని చూడలేదేమో."

"అయితే మరి, అడపా తడపా, నా వైపు కూడా చూడొచ్చు గదా! .." అంటూ ఫక్కున నవ్వింది జ్యోతి.

"ఊం, మనిద్దర్లో, నేనే నచ్చేను గాబోను!" మెల్లగా అంటూ కిసుక్కున నవ్వింది శాంతి.

" సర్లే . ఒప్పుకొన్నాం . ." మళ్ళీ నవ్వింది జ్యోతి.

రెండు నిముషాలు పోయాక ఇద్దరు

క్లీనర్లకి, డ్రైవర్లకి ఏం ఒప్పందం కుదిరిందో ఏవో, రెండు బస్సులూ ఎడా, పెడా 'రైట్రైట్' అని స్టార్టయిపోయాయి.

"గురుడెక్కడ దిగుతాడో ఏవో" ఆర్ట్సు కాలేజ్ దగ్గర దిగుతూ అన్నది శాంతి.

"నీ కెందుకూ, 'ఇన్ గేట్' దగ్గర దిగితేనే కనిపెడ్తాలే;" అంటూ శాంతికి 'టాటా' చెప్పింది జ్యోతి.

'ఇన్ గేట్' దగ్గర దిగుతూ, జ్యోతి ఆ అబ్బాయివైపు సానుభూతిగా చూసింది. అతను అలానే కూర్చున్నాడు.

"బహుశః ఔట్ గేట్ దగ్గర దిగుతాడేమో!" అనుకుంటూ డిపార్ట్ మెంట్ వైపు స్పీడుగా నడిచింది జ్యోతి.

* * *

పుచ్చపువ్వు లాంటి వెన్నెల. పిచ్చెక్కిచ్చేస్తూ 'బీచ్' అంతా ప్రవహించేస్తోంది.

హాస్టల్స్ రూల్స్ ప్రకారం ఎనిమిదింటికే 'శాఖాహారం' సేవించిన శాంతి హాస్టల్ టెర్రెస్ మీద కూర్చుని, దూరంగా అగుపడ్తున్న చంద్రుణ్ణీ, సదరు 'చంద్రన్'ని చూసి ఎగిరెగిరి పడ్తున్న సముద్రుడి అలల్నీ గమనిస్తూండగా,

"షాంతీ, నీ లెటరు — బై — మిస్టేక్ — నా రూంలో పడేసేడు పోస్టుమాన్. "విల్ యూ ప్లీజ్ కమ్ డౌన్!" అన్నదో కంచుకంఠం .టాప్ ఫ్లోర్

"ధర్టీఎయిట్" రూం నుంచి.

"యస్,కమింగ్ ఇన్ ఏ మోమెంట్" అంటూ క్రిందకు పరుగెత్తింది శాంతి.

* * *

గుండ్రని అక్షరాల్తో, నీట్‌గా వ్రాయ బడిన ఎడ్రస్ చూసుకుంటూ 'ఎవరు చెప్తా' అన్న సందేహంతో కవరు విప్పింది శాంతి. ముత్యాల్లాంటి అక్షరాలు 'కుమారి శాంతిగార్కి-' అంటూ ప్రారంభమైనయ్. చిన్నగా గుండె జల్లుమన్నది. అదోలాంటి వణుకు వ్రేళ్ళల్లో పాకింది. 'ఫ్రం' ఎడ్రస్‌కోసం లెటరు చివర చూసింది "మీరనుకున్న బ్లైండ్‌ఫెలో" కంగారుగా అనుకోకుండా రూమ్ లోపల గడియపెట్టుకున్నది శాంతి.

'హోగాడ్! వాటీజ్ దిస్?' రెస్ట్‌లెస్‌గా కుర్చీలో కూలబడి, టేబిల్‌లైట్ ఆన్‌చేసి చదవడం ప్రారంభించింది.


"కుమారి శాంతిగార్కి-, నమస్తే! ఈ అపరిచిత వ్యక్తి ఎవరా అని ఆశ్చర్య పోకండి. నాలుగైదు రోజుల క్రితం బస్సులో మీ ఎదురుగా కూర్చునున్న పింక్ గ్లాసెస్ అబ్బాయిని. మీ దృష్టిలో 'గుడ్డోడిని'. లేదా 'బ్లైండ్‌ఫెలో'ని.

ఆరోజు మీరూ, మీ స్నేహితురాలూ మాట్లాడుకుంటుంటే వినడం మూలంగా మీ పేరు 'శాంతి' అనీ, ఆవిడ పేరు జ్యోతి అనీ తెలిసింది. ఆనక మీరు ఆర్ట్స్ కాలేజ్‌దగ్గర దిగిపోయారు గనక, మీరు ఏం చదువుతున్నదీ, హాస్టల్లో మీరు ఏ రూమ్‌లో ఉంటున్నదీ తెల్సుకోవడం అంత కష్టమవలేదు నాకు. అందుకే ఈ ఉత్తరం మిమ్మల్ని ఈ సమయానికి చేరుకున్నది. దయచేసి ఓపిగ్గా చదవండి.

శాంతీ, మీ రింకా చిన్నపిల్లల్లానే ప్రవర్తించడం నాకాశ్చర్యమేసింది. జీవితంలో మీరు చూసింది ఇంకా ఏమీ లేదు. హుషారుగా అల్లరీ, ఆటలూ, చదువూ—ఇదే స్టూడెంట్‌గా ఉండేటప్పుడు ప్రతివాళ్ళూ చేసే పని. అల్లరి చేయడం తప్పనడంలేదు. నా దృష్టిలో అందంగా అల్లరిచేయడం ఓ గొప్ప ఆర్టు. అల్లరి చేసేటప్పుడు ఎదుటి వ్యక్తి ఫీలింగ్స్‌ని 'హర్ట్' చేయకూడదు. ఫరెగ్జాంపుల్, ఆ రోజున నన్ను 'గుడ్డోదేమో'ననీ; 'బ్లైండ్‌ఫెలో' అనీ— అన్నారు. నిజంగా నా స్థానంలో ఒక 'గుడ్డి' వ్యక్తి ఉండే వుంటే, అతను మానసికంగా ఎంతటి చిత్రవధ అనుభవించి ఉండేవాడో ఊహించుకోండి. ఏ ఘోరమైన శాపం మూలంగానో జీవితాంతం చీకట్లోనే బతికే వ్యక్తికి ఊరట కల్గించి, జీవితంమీద నమ్మకం కల్పించాలేగానీ, అతన్ని కించపరిచి, హేళన చేస్తే, అటువంటి వ్యక్తి ఏ అఘాయిత్యానికైనా వెనుదీయడు. మీరు అమాయకంగా అల్లరే చేసుండొచ్చు. కానీ, అవతలి వ్యక్తి సెంటిమెంట్లు బల్లెంపోటు తినకూడదు. ఇక, అదటుంచండి.

ఆనాటి మీ సంభాషణలో 'మనం మోస్తున్నా ఎందుకసలు ఇతన్లో రియాక్షన్ లేదూ,' అనీ, 'అలా దేబిరించి చూస్తున్నాదేవిటీ' అనీ, 'ఇంతకుముందెప్పుడూ ఆడ ముఖాల్ని చూడలేదేమో'ననీ, ఎన్నో సందేహాలు ఉదయించినై మీకు. ఆ సందేహ నివృత్తిచేసి, మీకు కాస్త 'రిలీఫ్'

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



కల్గించే ఉద్దేశంతోనే ఈ ఉత్తరం ఓపిగ్గా వ్రాస్తున్నాను. మీరూ కాస్త ఓపిగ్గా చదవండి.

శాంతీ, ఈ సృష్టిలో కొన్ని కొన్ని శాపగ్రస్త జీవితాలుంటై. ప్రాణంతీసి నరకంలోకో, స్వర్గంలోకో నెట్టివేస్తుంది 'మృత్యువు.' కానీ, బ్రతికుంచి నరకాన్ని చూపిస్తుంది 'శాపం.' అందుకే, నేను మృత్యువుని కోరుకుంటున్నా. అది నామీద దయచూపడం లేదు. మృత్యువుకన్న ఘోరమైనదీ భయంకరమైనదీ అయిన 'శాపం' నన్ను అనుక్షణం వెన్నంటి చిత్రవధ చేస్తూనే ఉన్నది. మీరెన్ని అనుకున్నప్పటికీ నాలో ఎటువంటి రియాక్షనూ లేకపోవడాన్కి ఇదే కారణం.

నేను మీ వైపు అదేపనిగా దేబిరించి చూసేనేమో-నాకు గుర్తులేదు. ఇన్‌ఫేక్ట్, ఇప్పుడు మిమ్మల్ని నేను గుర్తుపట్టలేను కూడా. ఎందుకంటే, నేను చూసింది మిమ్మల్ని కాదు. మీరు కట్టుకున్న ఆ పచ్చపువ్వుల పట్టుచీరని; ఆ చీరని; చూడగానే గతించిన ఆనందపు టనుభవాలన్నీ గుర్తుకొచ్చి నన్ను వివశుణ్ణిచేసినై. ఐదేళ్ళ క్రితం నా జీవితంలో స్నేహితురాలిగా ప్రవేశించిన ఓ అందాలరాణికి పుట్టినరోజు కానుకగా సమర్పించుకున్న 'పచ్చపువ్వుల పట్టుచీర', మీరు ధరించిన చీర ఒకేలా గుండటం, అది నేను చూడడం ఈ ఉత్తరాన్ని మీకు వ్రాయడాన్కి కారణం. ఆ వ్యక్తి తర్వాత నా జీవిత భాగస్వామినిగా మారి, నా కలలకీ, ఊహాలకీ, అంతస్థులు

కట్టి; నా జీవితానికో అర్థం కల్పించి, నాకో కలలపంటని మిగిల్చి, ఒకనాటి రాత్రి ప్రమాదంలో తను దిక్కుల్లో. దిగంతాల్లో కల్సిపోయింది! ఆనాటి ఆమె చితిస్మృతే, ఈనాడు నాకు వెలుగై, నా శాపగ్రస్థ జీవితాన్కి; నా చీకటి జీవితాన్కి దారి చూపుతోంది. నాఊహల్ని అనుక్షణం ఉరితీసే జ్ఞాపకాల బారినుండి తప్పించు కొందామనే నా ప్రయత్నం ప్రతిసారీ విఫలమైపోతూనే ఉన్నది. ఆరోజు, మీరు కట్టుకున్న ఆ చీర మళ్ళీ నా పాతజీవితాన్ని గుర్తుకుతెచ్చి, నన్ను మానసికంగా కృంగ దీసివేసింది. ఇప్పుడామె ఆ చీరా, ఆమె జ్ఞాపక చిహ్నాలు.... ఎక్కడున్నాయో, ఏమో! ... మనిషిని పోలిన మనుషు లున్నట్టే, చీరని పోలిన చీరలెన్నో ఉంటై. ఒక్కొక్కరికిఆనందం కల్గించే విషయాలు, మరికొందరికి విషాదం కల్గిస్తుంటై. సృష్టి తీరే అంత! అంతమాత్రాన ఒకరికోసం మరొకరు ఆనందాన్ని చంపుకోకూడదు. మీ పచ్చపువ్వుల పట్టుచీరని అమూల్యంగా చూసుకోండి. జీవితంలో హాయిగా, ఆనందంగా, అందంగా అల్లరిచెయ్యండి. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండండి. ఆల్ ద బెస్ట్ టు యూ; ఇట్లు; కళ్ళుండీ వెలుగుని చూడలేని, అందాన్నీ చూసినా ఆనందంగా నవ్వే అదృష్టంలేని, మీరను కున్న, 'బ్లైండ్ ఫెలో.'

ఉత్తరాన్ని పూర్తిచేసిన శాంతి కుర్చీలో అలానే కూలబడిపోయున్నది. ఎందుకో వెక్కి వెక్కి ఏడ్చింది. చీరకొంగుతో కళ్ళ తుడుచుకున్నది. చుట్టూ కలయజూసి, బట్టల స్టేండ్ దగ్గరకు ఒక్క ఊపులో వెళ్ళింది. వెనకగా వ్రేళ్ళాడుతున్న 'పచ్చ పువ్వుల పట్టుచీర'ని జాగ్రత్తగా మడతలు పెట్టి, పేక్‌చేసి, సూట్‌కేస్ అట్టడుగున పదిలపర్చింది. ఓసారి బరువుగా నిట్టూర్చి, 'జ్యోతీ!' అనరుస్తూ, జ్యోతి రూమ్‌కేసి పరుగుతీసింది.

* * *

రోజూ ఎన్నో నెంబర్ బెస్‌లలో ప్రయాణం చేస్తూనే ఉన్నది శాంతి. ఎప్పుడు బస్‌లో కూర్చున్నా ఆమె విశాల నేత్రాలు ఎవరికోసమో గాలిస్తూనే ఉంటై. ఆ అన్వేషణలో, నిరాశతో, నిస్పృహతో, అశాంతితో సతమతమైపోతూనే ఉంటుంది 'శాంతి.'

అంకితం :

కృష్ణవేణి దివ్యస్మృతికి

—అందే గోపాలకృష్ణమూర్తి.



కాశీగుఱ్ఱం' పైడిపోలే

'సీతాపతి సుబ్బలక్ష్మిని ప్రేమించాట్ట. పెళ్ళి చేసుకుంటాడట కూడా—' ఈ వార్త కాలేజీ అంతా క్షణాలమీద పాకిపోయింది. విన్నవాళ్ళంతా విడ్డూరంగా చెప్పుకున్నారు. 'సర్వరాజ్య లక్షణాలూ కలిగిన తెలుగు సిన్మా హీరోలాంటి సీతాపతికి, సన్నజాజి తీగల్లాంటి అమ్మాయిలు కాలేజీలో అనేకమంది వుండగా ఈ 'కాశీగుర్రం'మీద కన్నెలా పడిందా?' అని —అదే నేనూ ఆశ్చర్యపోయాను.

*　　*　　*

ఆ రోజు నేను క్లాసులోకి వెళ్ళేసరికి బోర్డుమీద 'కాశీగుర్రం' అనే పెద్దపెద్ద అక్షరాలు కనిపించాయి. ఓ క్షణం కంగారుపడి ఆ తర్వాత ఎలాగో నిభాయించుకొన్నాను. ఆ అక్షరాలు ఎవర్రాశారో చెప్పమని నిలదీసి అడిగాను. క్లాసంతా ముక్తకంఠంతో తమకు తెలియదన్నారు. పైగా ఆ సెక్షన్ ఆ రూమ్‌కి ఆ గంటలోనే వచ్చారుట. అంచేత ముందు సెక్షన్‌వాళ్ళు రాసుండొచ్చు అని కూడా సూచించారు. దాంతో 'మీ ఐకమత్యానికి జోహారు' అనుకొని, పైకి మాత్రం 'నిజం చెపితే విడిచిపెట్టేస్తాను. మీ కాంపోజిషన్ పుస్తకాలు మా దగ్గరున్నాయని మర్చిపోకండి. అవి చూస్తే ఈ రాత ఎవరిదో పోల్చడం పెద్ద కష్టం కాదు. అంతవరకు వస్తే మాత్రం చిక్కుల్లో పడతారు. ఆలోచించుకోండి' అంటూ హెచ్చరించి పాఠం మొదలు పెట్టాను.

పాఠం చెప్తున్నా. మధ్య మధ్య ఆలోచనలు. ఈ 'కాశీగుర్రం' ఎవరికి పెట్టిన పేరు? కొంపదీసి నాకు కాని కాదు గదా? అదే నా భయం. ఒకసారి పేరు పెడితే ఈ కాలేజి విడిచిపెట్టేంతవరకు అది పోదు. కామర్సు సుబ్బారావుగారికి—మూర్తివాళ్ళ సీనియర్సే ప్రదానం చేశారట 'ఉల్లిదోసె' అనే నిక్‌నేమ్. ఆయన హోటల్లో ఎప్పుడూ ఉల్లిదోసే తినడం కుర్రాళ్ళెవరో చూశారట. మూర్తి ఇప్పుడు అదే కాలేజీలో లెక్చరర్‌గా నాతోనే అపాయింటయ్యాడు. ఈ కాలేజి గురించి బాగా తెలిసిన వాడు గనుక ఉద్యోగ మొచ్చిన కొత్తలో సిన్మా పోస్టర్ల వంక చూసినా, కిళ్ళీ బడ్డీల దగ్గర, బుక్ స్టాల్సు దగ్గర ఆగినా చీవాట్లు పెట్టేవాడు మూర్తి. ఆ రెండుమూడు నెలలు సిన్మా హాళ్ళలోనూ, హోటళ్ళలోనూ స్టూడెంట్సు ఎక్కడ కనిపిస్తారో అని పోలీసుల్ని చూసి భయపడే దొంగల్లాగ దూరేవాళ్ళం. మొత్తానికి మా స్టూడెంట్సు దయవల్లో, నా కలుపుగోలుతనంవల్లో 'బ్రాండ్' బారి పడకుండా బయటపడి ఈ మూడేళ్ళు నెట్టు

కొచ్చాను. 'ఇక ఫర్వాలేదు. పాతబడ్డాను' అనుకుంటున్న సమయంలో ఈ 'నిక్ నేమ్' ఏమిటి? అని నా ఆందోళన.

'బెల్' కొట్టగానే అమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాను. ఆ పేరు నాకు పెట్టడానికి ఆస్కారం కనిపించదు. కుర్రాళ్ళ కిలాంటి విషయాల్లో మాత్రం అమోఘమైన సమయస్ఫూర్తి వుంటుంది. ఒకసారి ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి ద్వారం దగ్గర డబ్బీమీద 'త్యాగరాజస్వామి హుండీ' అని రాశారు. అప్పట్నుంచి ఇలాంటి విషయాల్లో స్టూడెంట్సు తెలివిని శంకించడం మానేశాను. ఇంతవరకు గోడలమీద, బెంచీలమీద, దూలాలమీద 'బొచ్చుకుక్క', 'గానపెసూనాంబ', 'ఉల్లిదోసె', 'మన్మధుడు' మొదలైన పేర్లు మాత్రం కనిపించేవి. ముద్దుగా, బొద్దుగా వున్న ప్లీడరుగారి అమ్మాయిని చూసి ముచ్చటపడి 'బొచ్చుకుక్క' అనీ, బాగా పాటలు పాడే అందమైన 'కల్పన'కి 'గానపెసూనాంబ' అనీ పేర్లు పెట్టారట. ఉన్న లెక్చరర్లందరిలోనూ అందవికారంగా వుండే 'వెంకటేశం'గార్కి ఆయన బోరు భరించలేక అమ్మాయిలే 'మన్మధుడు' అనే అందమైన పేరు తగిలించేశారట. ఆలోచిస్తూ అడుగులేస్తూన్న నన్ను మేడమెట్ల పక్కనే వున్న 'లేడీస్ వెయిటింగ్ రూమ్' గోడమీద అక్షరాలు ఆకర్షించాయి.

కాశీగుర్రాన్ని ము.... ట్టుకుంటే తన్నునా?

కాశీగుర్రాన్నెక్కి....

చదవలేకపోయాను. విద్యార్థుల కుసంస్కారాన్ని చూసి సిగ్గుపడిపోయాను.


స్టాఫ్ రూంలోకి వెళ్ళిన తర్వాత ఇద్దరు ముగ్గుర్ని అడిగాను. ఈ కాశీగుర్రం ఎవరని?— పేరయితే వారం రోజుల్నుంచి చూస్తూన్నారటగాని ఎవరో వాళ్ళకీ తెలియదట. ఆ తర్వాత బోర్డుమీద రాసిన అక్షరాల గురించి ప్రిన్సిపాల్‌గారితో చెప్పాను. 'ఈమాత్రందానికి ఎందుకొచ్చిన గొడవలెద్దురూ? చూసీచూడనట్టు పొండి. అఫ్‌కోర్స్! మీ ఉడుకురక్తం సహించదనుకోండి' అంటూ చన్నీళ్ళు చల్లేశారు.

తర్వాత ఓ రోజు హాఫియర్లీ పరీక్షల్లో రూమ్ నెం. 22కి ఇన్విజలేటరుగా వెళ్ళాను. గంటన్నర 'లైసెన్స్ బెల్' ఇవ్వడంతో మెజారిటీ లేచి వెళ్ళిపోయారు. ఒకళ్ళిద్దరు బుద్ధిమంతులు మాత్రం చివరి వరకు రాస్తున్నారు. ఏం తోచక అటూ ఇటూ తిరుగుతున్న నన్ను 'బెంచి సాహిత్యం' ఆకర్షించింది. కొన్ని చదవలేనంత అసభ్యంగా వుంటే మరికొన్ని చదువుకొని నవ్వుకొనేలా వున్నాయి. ఎక్కువగా బెంచీలనిండా విడుదలవుతున్న కొత్త చిత్రాల గురించి పబ్లిసిటీ. సిన్మా ప్రొడ్యూసర్లనీ, డిస్ట్రిబ్యూటర్లనీ తీసుకొచ్చి ఈ పబ్లిసిటీ చూపిస్తే కాలేజీకి కొంత గ్రాంటయినా ఇస్తారేమో అనిపించింది.

ఓ బెంచీమీద ఓ విచిత్రమైన ప్రకటన—

K.K.C. ప్రొడక్షన్స్‌వారి (కాసూలిమ్మ కనకయ్యశెట్టి కాలేజి).

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



కాశీగుర్రం (ఈస్ట్‌మన్‌కలర్ సాంఘిక చిత్రం).

నిర్మాత, దర్శకుడు : ధృతరాష్ట్రుడు (కేవలం చెప్పుడుమాటలే వినే వెంకట శెట్టి అనబడే ప్రిన్సిపాల్‌గారి నిక్‌నేమ్.)

హీరో హీరోయిన్లు : సీతాపతీ సుబ్బలక్ష్మి.

మాటలు, పాటలు, కెమేరా, సంగీతం మొదలైన శాఖలకు కాలేజీ సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించే లెక్చరర్ల పేర్లను పొడి అక్షరాల్లో రాశారు (ఎబ్రీవియేషన్స్).

అప్పుడు తెలిసింది కాశీగుర్రం అంటే సుబ్బలక్ష్మి అనే అమ్మాయని.

ఆ తర్వాత తెలిసింది సుబ్బలక్ష్మి జూనియర్ ఇంటర్ 'డి' సెక్షన్‌లో వుందనీ, నా స్టూడెంటేననీ!

* * *

అయితే ఇది నిప్పున్న పొగేనన్న మాట. స్టూడెంట్స్ బెంచి శాసనాన్ని చూసినప్పుడు సీతాపతి అందగాడు గనుక అతని పక్కన సరిపోయే గ్లామరున్న అమ్మాయి పేరేదో రాశారనుకున్నాను గాని తెర వెనుక మరో కధ వుందనుకోలేదు.

కాని సుబ్బలక్ష్మిని చూసిన తర్వాత ఆ వూహ పొరపాటని తేలింది. అమ్మాయిల వరసలో ఆఖరి బెంచీలో కూర్చుంటుంది సుబ్బలక్ష్మి. భారీ విగ్రహం కనుక ఇబ్బందిలేకుండా చివర కూర్చుంటుందేమో అనుకున్నాను. ఆ తర్వాత రెండు మూడు రోజులు వరసగా కావాలని ప్రశ్న


లడిగాను. ఆ స్థూలకాయాన్ని మెల్లగా కదిలించి లేచేసరికి అయిదు నిమిషా లయినా పట్టేది. ఆ అమ్మాయి నడుగు తున్నప్పుడల్లా అబ్బాయిలంతా గొల్లుమనే వారు. మరి వాళ్ళకి భయపడే చెప్పేది కాదో, రాకనే చెప్పేదికాదో—లేచి ఓ చిరు నవ్వు నవ్వేసి తలొంచుకుని చూపుడు వేలుతో కూచోమనేవరకు బెంచిమీద ముగ్గులెడుతూ నిల్చొనేది. ఇక ఈ అమ్మా యిని కదిలిస్తే ఏం ప్రమాదమొస్తుందో నని ప్రశ్నలడగడం మానేశా. సుబ్బలక్ష్మి అనాకారి మాత్రం కాదు. అయితే ఆరడు గుల పొడవున్న ఖాకీ విగ్రహం—మగా డెక్కడ దొరుకుతాడా అనుకునేవాణ్ణి, సదరు అమ్మాయే సుబ్బలక్ష్మి అని తెలి యక మునుపు.

కానీ ఆ మగమహారాజుగా సీతాపతి ముందుకి రావడం ఆశ్చర్యం? సీతాపతీ నేనూ ఆ కాలేజిలో ఒక్కమాసే ఉద్యో గంలో చేరాం. కాకపోతే సీతాపతి కామర్సు లెక్చరరు. అయినా బ్రహ్మచారిగాళ్ళం కనుక సీతాపతికీ నాకూ దోస్తీ యెక్కువ. సీతాపతిని మా కాలేజీలో వున్న లెక్చ రర్సులో మంచి పెర్సనాలిటీ అని చెప్పు కోవాలి. వెనకవున్న ఆస్తిపాస్తుల గురించి నా కంతగా తెలియదుగాని కామర్సు లెక్చరరు గనుక ట్యూషన్ల గిరాకీ తగల డంతో నెలకో వెయ్యిరూపాయలు కళ్ళ చూస్తున్నాడు. ఎంతోమంది ఆడపిల్లల తండ్రులు కాలేజీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా, కాదు పొమ్మనేవాడు సీతాపతి. ఆమధ్య ఎవరో ఇరవైవేలు, బజాజ్ ఇస్తామని వస్తే లాభంలేదు. పొమ్మన్నాట్ట. సీతాపతి తండ్రి శేషశాయిగారు నన్ను నచ్చజెప్పమన్నారు. బ్రాహ్మల్లో ఆ కట్నం చాలా యెక్కువట. శేషశాయిగారు పండు టాకు. కొడుకు నెత్తిమీద ఆ రెండక్షతలు వేస్తేగాని ప్రాణం సుఖంగా పోదని ఆయన బెంగ. సీతాపతిని నేను కదిపి చూశాను. అసలు కట్నం తీసుకోవడమే తన కిష్టంలేదు పొమ్మన్నాడు. అన్నట్టు, చెప్పడం మర్చిపోయాను. సీతాపతి అభ్యు దయ రచయిత. స్వంత పేరుతోనే పత్రికల్లో కథలూ అవీ రాస్తుంటాడు. ఆ మధ్య వరకట్నం మీద కూడా ఒకటీ రెండు రాశాడు. 'చూడు సీతాపతీ ఏ ప్రేమ కథలో రాసుకోక ఇలాంటి కథల జోలి కెందుకు వెళతావ్? ఆనక నీ వరకు వచ్చాక పాఠకులు సంజాయిషీ అడుగుతారు' అంటూ అప్పుడు నేను వేళాకోళం చేశాను. 'అప్పుడు చూద్దువుగానిలే' అనేవాడు. కాని అన్నంతపని చేస్తాడనుకోలేదు.

"కట్నం తీసుకోకపోతే పోయాడు. ఆ సుబ్బలక్ష్మి కంటె సుందరాంగి అతగాడి కంటి కగుపించలేదా?" ఇది చాలామంది అనుమానం "చావుంది. అతని కళ్ళతో చూడు సామెత చెప్పినట్టు తామెచ్చినది రంభ ..." అని కొంతమంది సరి పెట్టారు.

"అదేం కాదు నాయనా. సదరు సుబ్బ లక్ష్మి సీటీచోగారమ్మాయి. పైసా కట్నం ఇవ్వకపోయినా రాకిలో కబురంపితే సంసారానిక్కావాల్సిన సరంజామా అంతా బజారునుంచి వచ్చి కాళ్ళ దగ్గర పడు తుంది. ఈ రోజుల్లో అంతకంటె మహా భాగ్య మేముంటుంది? అంచేత సీతాపతిని

బంజారల కురుక్షేత్ర ప్రదర్శనం!



అండర్ ఎస్టిమేట్ చెయ్యకండి" అన్నాడో తలనెరిసిన సీనియర్ లెక్చరర్.

ఇంతలో ఓ రోజు అర్జంటుగా రమ్మని శేషశాయిగారు నాకు కబురంపారు. నేను వెళ్ళేటప్పటికి సీతాపతి లేడు. శేషశాయి గారు పడకకుర్చీలో శరీరాన్ని చేరేసి 'భగవద్గీత' చదువుకొంటున్నారు. నన్ను చూసి పుస్తకం మూసి 'రావోయ్, రా! నీకోసమే చూస్తున్నా' అంటూ కుర్చీ చూపించారు. నేను మాట్లాడకుండా బుద్ధిగా కూర్చున్నాను.

"వాసూ, ఓ స్నేహితుడు నీతో ఏదైనా చెప్పాడా?"

"దేని గురించండీ?" అన్నాను ఏవీ తెలియనట్టు.

"అదే. వాడి పెళ్ళి గురించి. ఆ సీటీవోగారమ్మాయి మీ కాలేజీలోనే చదువుతుందటగా. దాన్ని చేసుకుంటా నంటాడు."

"అలాగా? నాకు తెలియదండీ!" అన్నాను. కాలేజీ బెంచీలక్కూడా ఈ విషయం తెలిసిందని చెలిస్తే ముసిలాయన గుండె ఎక్కడాగిపోతుందోనని భయ పడుతూ.

"ఆ అమ్మాయి ఎలా వుంటుం దయ్యా?" అన్నారు కళ్ళజోడు తీసి కండువాతో తుడుస్తూ.

"బాగానే వుంటుందండీ!" అన్నాను ఏం చెపితే ఎటునుంచి ఎటు వస్తుందోనని.

"ఆహా! అందుకేనన్నమాట ఆ పిల్లనే చేసుకుంటానంటున్నాడు. ఆ సీటీవో వెంకటేశ్వర్రావు మావాడేలే! (అంటే వాళ్ళ కులంవాడే అని!) రెండుమూడు సార్లు పార్టీకని పిల్చి. వాడికి బాగానే వల

వెళాడు. వాడికి అయిదుగురాడపిల్లలు. ఈ సుబ్బలక్ష్మి నాలుగోది. ఇంతమంది ఆడపిల్లల్ని కన్నవాడు ఎంత గవర్నమెంటు సొమ్ము తింటే మాత్రం ఏం కట్నమివ్వగలడు చెప్పు. ఈ కుర్రనాగమ్మ మావగారేదో ఆఫీసరని మురిసిపోతున్నాడు. వాడు పెళ్ళాడేది ఆయన్ను కాదు, ఆయన కూతుర్ని అనే విషయం మర్చిపోతున్నాడు. బోలెడు కట్నం ఇస్తామని వస్తే కాదని ఈ బోడిసంబంధం చేసుకుంటానంటాడు. నా మాటలు వాడికెక్కడంలేదు. నువ్వే ఎలా చెపుతావో చెప్పి ఈ సంబంధం కాదనిపించాలి." ముసలాయన ఆయాసపడుతూ అదేదో నా బాధ్యత అన్నట్టు ముగించాడు. 'సర్లెండి. చెప్పి చూస్తాను' అన్నాను. ఆయన మళ్ళీ మళ్ళీ నొక్కి చెప్పాడు. తలవూపి బయటపడ్డాను.

మధ్యన నేనెవర్ని అనుకుంటూనే కలగజేసుకున్నాను. ఓ సాయంకాలం పార్కులో కూర్చొని సీతాపతితో బాతాఖానీ వేస్తున్నప్పుడు శేషశాయిగారి బాధ కొంత వివరించి 'సుబ్బలక్ష్మి అంటే నీకెంతుకంత ఇష్టం?' అన్నాను. వాడింతెత్తున లేచి 'ఏడిసినట్టుంది నీ ప్రశ్న. సౌరభములేల చిమ్ము పుష్పవ్రజమ్ము .' అంటూ కృష్ణశాస్త్రిగారి పద్యం చదవబోయాడు. వాణ్ణి శాంతపరిచి 'అది కాదురా చిట్టితండ్రీ! ఆ సుబ్బలక్ష్మి పేరు బెంచీలవరకు కూడా ఎక్కింది' అన్నాను మెల్లగా సగం భావాన్ని మనసులోనే తొక్కేసి. 'అందమైన అమ్మాయిలందరికీ కాలేజీల్లో ఆ అదృష్టం తప్పదు' అన్నాడు సిగరెట్టు పొగని రింగులు రింగులుగా వదలి, వాటికేసి చూస్తూ. వాడికి ప్రేమ ముదిరి పిచ్చిపట్టింది అనుకున్నాను.


"అది సరే. సుబ్బలక్ష్మికి ఏవో నిక్‌నేమ్ కూడా వున్నట్టుంది. నువ్వు పదికాలాలపాటు ఈ కాలేజీలో వుండేవాడివి గనుక ఈ కుర్రాళ్ళతో వేగడం కొంచెం కష్టమేమో ఆలోచించు" అన్నాను మరి కొంత సాహసించి.

'ఆ - మేరేజ్ అయిన తర్వాత కాలేజి మానేస్తుంది ఆ తర్వాత పాతబడిపోతుంది లే' అన్నాడు. ఇక ఈ పెళ్ళి ఆపితే మహాపాపం చుట్టుకొంటుంది అనుకున్నాను. ఆ తర్వాత సీతాపతి కోరిక మీద వాడి తరపున పెళ్ళి పెద్దగా సేటీవోగారింటికి వెళ్ళడానిక్కూడా అంగీకరించాను.

* * *

సేటీవోగారిల్లు కాలేజికి దగ్గరే. నడిచి వెళ్దామన్నాడు సీతాపతి. 'నువ్వు మరీ అతి వినయం ప్రదర్శిస్తే మీ మావ పిల్లనివ్వడు జాగ్రత్త' అని భయపెట్టి నా స్కూటరుమీద తీసుకెళ్ళాను. నన్ను విడిచిపెట్టి తండ్రినీ, కొడుకునీ వెళ్ళమని నేనెంత బతిమాలినా శేషశాయిగారు వినిపించుకోలేదు. ఈ సంబంధం సెటిలు కావడం ఆయన కేమాత్రం ఇష్టంలేదు. కాని 'సుబ్బలక్ష్మిని కాదంటే మీ సీతాపతి మీకు దక్కడు' అని బంగారు గుడ్లు పెట్టే బాతునెందుకు నష్టపోతారు అన్న ధోరణిలో భయపెట్టేసరికి మమ్మల్నిద్దర్ని వెళ్ళి సెటిలుచేసుకు రమ్మనేవరకు దిగారు శేషశాయిగారు. వీలయినంత ఎక్కువ కట్నం

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



రాబట్టమని బయల్దేరేటప్పుడు నాతో మరీ మరీ చెప్పారు. సీతాపతి ఆయన్ని గట్టిగా రమ్మనమని అన్లేదనో ఏమో శేషశాయి గారు మాత్రం ససేమిరా రానన్నారు.

స్కూటరు ఆగీ ఆగగానే బంట్రోతు వచ్చి స్కూటరందుకొని నీడకు తీసుకెళ్ళి పార్క్ చేశాడు. సీటీవోగారు బయటకొచ్చి విష్ చేసి లోనికి తీసుకెళ్ళారు. కూల్ డ్రింక్స్ తీసుకొంటుండగా సీతాపతి నన్ను పరిచయం చేశాడు.

'మిమ్మల్ని ఒకటి రెండుసార్లు చూశాను' అన్నారు వెంకటేశ్వర్రావు గారు.

'మిమ్మల్ని చూడలేదు. మీ గురించి విన్నాను' అన్నాన్నేను.

'గడుగ్గాయే' అన్నట్టు నావైపు చూశాడాయన. నేను మాత్రం కొత్త సోఫాసెట్టుని, కొత్త సినిమా పాటల్ని వినిపిస్తోన్న సరికొత్త టేప్ రికార్డర్నీ, ఖరీదయిన డోర్ కర్టెన్లనీ, డోర్ కర్టెన్ సందులోంచి కనిపిస్తున్న ఫ్రిజ్ ని పరిశీలనగా చూస్తున్నా.

నలుగురయిదుగురు చెప్పారు. సీటీవో గారు సతీసమేతంగా జీపుమీద బజార్లోకి వేటకు వెళుతుంటారట. అలా వేటలో కొల్లగొట్టుకొచ్చిన సరంజామా సంవత్సరానికోసారి లారీమీద స్వంత వూరికి తరలిస్తుంటారట. మాటల్లో వెంకటేశ్వర్రావుగారు సమాజంలో తన అంతస్థు గురించి, అల్లుళ్ళ ఉద్యోగాల గురించి, ఫారిన్లో వుంటున్న పెద్దల్లుడి గురించి ఏకధాటిన ఓ అరగంట చెప్పారు. పెళ్ళికూతురు మాకు కొత్తది కాకపోయినా

సంప్రదాయం పేరుతో సుబ్బలక్ష్మిని పిలిచి చూపించారు. సుబ్బలక్ష్మి పెళ్ళి కూతురిగా నామట్టుకు నాకు కొత్తగా కనిపించింది. లేత నీలంరంగు లంగా జాకెట్టుమీద తెల్లటి వోణీలో క్లాసులో కంటె నాజూగ్గా కనిపించి 'ఫర్వాలేదు' అనిపించింది. ఆరిందాల చేతుల్లో మెలికలు తిరిగిపోతూ అడుగులు లెక్కెట్టుకొంటూ వచ్చే పెళ్ళికూతుర్లా కాకుండా తనంత తానుగా ముందుకొచ్చి చనువుగానే మాట్లాడింది.

సుబ్బలక్ష్మి లోనికి వెళ్ళిన తర్వాత అమ్మాయి నచ్చినట్టేగా అని లాంఛనంగా అడిగారు వెంకటేశ్వర్రావుగారు. సీతాపతి నవ్వుతూ తలూపాడు.

"చూడండి మాష్టారూ. సీతాపతి అడగ లేదనుకోండి.అయినా చెప్పడం నాధర్మం. ఉద్యోగస్థుల సంగతి మీకు తెలియం దేముంది? జీతం ఎన్ని వేలొచ్చినా మంచి నీళ్ళలా ఖర్చయిపోతుంది. పెద్దపిల్లలు ముగ్గురికీ పదేసి వేలిచ్చాను. అలాగే సుబ్బలక్ష్మికి కూడా . " ముగ్గులోకి దిగుతున్నాడు. నా కళ్ళముందు శేషశాయిగారు మెదిలాడు.

"అలా అనకండి. ఈ రెండేళ్ళలో అన్నిటి ధరలూ రెట్టింపయ్యాయి. అంచేత మరో అయిదయినా . "

సీటీవోగారు ఏదో అనబోయారు. అంతలోనే సీతాపతి అందుకున్నాడు.

"క్షమించండి. కట్నంగా నాకో పైసా కూడా తీసుకోవడం ఇష్టంలేదు."

వెంకటేశ్వర్రావుగారి మొహం నియాన్ లైటులా వెలిగితే నా మొహం పవర్ షార్జేజికి డిమ్మయిన బల్బులా వుంది. 'మరి వాడు నన్నెందుకు తీసు కొచ్చినట్టు' కొంచెం హర్టయ్యాను.

"మీరు వద్దన్నా మా అమ్మాయికి యథాశక్తి పెట్టుకోవడం మానుకొంటామా?" సీటీవోగారి శ్రీమతి అందుకొంది.

"అది మీ యిష్టం" అన్నాడు సీతాపతి. నేను అమ్మయ్య అనుకొన్నాను.

వెంకటేశ్వర్రావుగారు సిద్ధాంతిని పిలిపించి ముహూర్తం పెట్టించారు. సీతాపతికి ముహూర్తాలమీద నమ్మకం లేకపోయినా అవతలివాళ్ళను బాధపెట్టడం ఇష్టంలేక అంగీకరించాడట!


*　　*　　*

సీతాపతి పెళ్ళి నేననుకొన్నంత వైభవంగా జరగలేదు పెళ్ళికి సీతాపతి తరపు ఫ్రెండ్సే ఎక్కువగా వచ్చారు. సీటీవోగారి పలుకుబడి ఇంతేనా అనుకున్నాను.

పెళ్ళయిన నాలుగయిదు రోజులకి అభ్యుదయ రచయిత సీతాపతి ఆదర్శ వివాహం గురించి పత్రికలు ఘనంగా ప్రచురించాయి. అవే పత్రికల్లో మరో వార్తకూడా పడింది. సీటీవో వెంకటేశ్వర్రావుగార్ని అవినీతి నేరారోపణపై సస్పెండు చేశారని.

నాలుగయిదు నెలలు గడిచేటప్పటికి

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



సీతాపతికి సుబ్బలక్ష్మికి సరిగా పడ్డంలేదనే గుసగుసలు కాలేజీలో వినపడ్డాయి. కొత్త కాపురం కదా- ఆ మాత్రం చిటపటలు వుంటేనే అందం అనుకున్నాను.

పెళ్ళయి ఆర్నెల్లయిందో లేదో ఓ వుదయం మూర్తి హడావిడిగా వచ్చి ఓ వార్త చెప్పాడు—

సీతాపతి సుబ్బలక్ష్మికి విడాకులిస్తున్నాడని! నేను నమ్మలేదు. అంతకంటె నమ్మలేని నిజం మరొకటి చెప్పాడు మూర్తి.

'సీటీవోగారి ముగ్గురమ్మాయిల పెళ్ళిళ్ళకి వర్తకుల్నుంచి చదివింపుల రూపంలో యాభై అరవై వేలవరకు ముట్టేదట. అలా ముడుతుందనే సీతాపతి సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకున్నాడట. తీరా సీటీవో సస్పెండు అయిన సంగతి ముందుగనే తెలిసిన జనం ఎవరూ పెళ్ళికి హాజరు కాకపోవడంతో సీతాపతి ప్లాన్ తీన్‌తేరా అయింది. ఎమర్జెన్సీ పుణ్యమా అని అవినీతి పరులైన అధికారుల జాబితాలో వెంకటేశ్వరరావుగారి ఉద్యోగం వూడిపోయింది. చేసేదిలేక సుబ్బలక్ష్మిమీద తన కసినంతా చూపించాడు సీతాపతి. అతగాడు గొప్ప హిపోక్రైట్."

అదేరోజు కాలేజీలో కామర్సు స్టాఫ్ రూం గోడమీద మరో సరికొత్త శాసనం వెలిసింది—

'కాశీగుర్రం తన్నింది!' ***

బౌండెడ్ లేబర్

పాలకోడేటి సత్యనారాయణరావు

అన్నపూర్ణ ఇల్లు చేరేసరికి ఆరుకు ఆరు నిమిషాలు తక్కువ ఉంది.

మధ్యాహ్నం అంతా కురిసి వెలిసిన వర్షం ఇంకా రోడ్డుమీద గుంటల్లో కులాసాగా కాపురం చేస్తూనే ఉంది. మధ్యాహ్నం కురుద్దామనుకొని కొంచెం ఆలోచించి ఇపుడు పడుతున్న చిన్నచిన్న చినుకులు అపుడొకటి అపుడొకటిగా ఆ వాన గుంటల్లో పడి తమ వ్యక్తిత్వాన్ని సమూహబలంగా మార్చుకొంటున్నాయి. ఎక్కడా ఏ పక్షీ ఎగరటంలేదు. అన్నీ— తడిసిన తమ రెక్కల్ని ఆరబెట్టుకొంటూనో లేకపోతే తడవని తమ రెక్కల్ని తమ గూళ్లల్లో జాగ్రత్తగా దాచుకొనే యత్నమో చేసుకొంటున్నట్లున్నాయి.

ఇంటికొచ్చాక అన్నపూర్ణ వంటి మీద నుంచి రెయిన్‌కోటు తీసి హాంగర్‌కు తగిల్చింది. రెయిన్‌కోటు మీదనుంచి చిన్నచిన్న బిందువులు నెమ్మదిగా కిందకు జారుతున్నాయి.

తడవని తలను ఒకసారి తువ్వాలుతో తుడుచుకొంది. ఆ తర్వాత నెమ్మదిగా వంట ఇంట్లోకి వెళ్ళి చూసింది. గిన్నెలో పాలు గిన్నెలోనే ఉన్నాయి. అంటే ఈ రోజు పిల్లికూడా కాలు కదపలేదన్నమాట! అందుకే ఇంట్లో పాలు ఇంట్లోనే ఉన్నాయి. ఆయనొస్తే.... అనుకొంది అన్నపూర్ణ.

ఆరూపది దాటింది.

బాల్కనీలోంచి బయటకు చూసింది అన్నపూర్ణ. వర్షాకాలం కావటంవల్ల అపుడే చీకట్లు ముసురుకొంటున్నాయి. అయినా, ఆయన ఇంకా రాలేదు.


'ఏం జీవితమో!' అనుకొందొకసారి అన్నపూర్ణ.

జీవితాన్ని వెనక్కు తిరిగి చూసుకొంటే మిగిలింది ఏదీ కనపడదు అన్నపూర్ణకు. గానుగెద్దు జీవితం. చదువుకొంటున్న రోజులలో ఎంత ఆనందం అనుభవించటం జరిగిందో అంతే! ఏదో కొంత చదివాక మరికొంత పైకిపోదామంటే ఆర్థికమైన ఇబ్బందులవల్ల ప్రతి అడుగూ కుంటుపడిపోయింది. అందలేని ఆకాశాలకు ఎగరటంకన్నా అందిన పళ్ళే చాలనుకొంది. చేతికొచ్చిన డిగ్రీతో ఎదుగూ బొదుగూ ఉండని ఉద్యోగం సైతం అందుకో గలిగింది. బహుశా ఏ ఆడదీ ఇంతకన్నా ఇంకేమీ కోరదేమో!

—కానీ, అన్నపూర్ణ వేరు. ఆమె ఆశలు వేరు, జీవితం వేరు కావాలనుకొంది.

ఆడది —చదువుకొన్న ఆడది అయితే మరీ ప్రమాదకరమైన వస్తువు. అందుకే ఆడది ఎక్కడ ఎదిగిపోతుందోనన్న భయంతో ఎదగగలిగే అవకాశం ఇవ్వకనే మానసికంగా కొంచెం తలఎత్తే సమయానికి పెళ్ళిచేసేస్తే ఆడదానికి జీవితం

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



ఆఖరు. అక్కడినుంచి ఆడది పూర్తి స్వార్థపరురాలిగా మారిపోయి,తనచుట్టూ ఓ గిరి గీసుకొని నత్తబతుకు ప్రారంభిస్తుంది.

అన్నపూర్ణ జీవితమూ ఇలాగే గడిచింది. ఉద్యోగం దొరికాక,కొంచెం చుట్టూ పరిస్థితులు అవగాహన చేసుకోబోయేసరికి, వద్దంటున్నా వినక, ఇంట్లో వాళ్లు పెళ్ళిచేసేసారు. అన్నపూర్ణ కూడా పెళ్ళయిన ఆ కొత్త మోజులోంచి కొంచెం తెరిపిన పడబోయేసరికి, ఏముందీ, జీవితంలో అన్నీ అడ్డంకులే. ఆడపైపుట్టాక అది ప్రకృతి ఇచ్చేవరమా, వేసేశాపమా? ఆ తొమ్మిదినెలల 'ఇంప్రిజన్‌మెంట్' అయ్యాక మళ్ళీ వొంగడపు బతుకు!— ఇల్లు . మొగుడు .. పిల్లలు జీవితనాడానికి ఇది ఒకవేపు అయితే. ఆఫీసు, ఆఫీసరు ఫైళ్ళు ఇది రెండోవైపు.

ఒకటే తేడా — ఇంట్లో పిల్లల్ని తను కంటుంది. ఆఫీసులో ఫైళ్ళను ఎవరూ కననక్కర్లేదు. వాటంతట అవే వరుసగా పొదుగుకొంటూ పోతాయి.

ఇంకో తేడా—పిల్లల్ని తనుపెంచాలి. ఫైళ్ళు తన్నుపెంచుతాయి, ఆర్థికంగా! స్వతహాగా ఏమీ ఆలోచనే అవసరంలేదని చెబుతున్న రూల్సు అన్నీ మానసికంగా అందర్నీ ఎప్పుడోచంపేస్తాయి. మనిషిని చంపితే హత్య. మనిషి ఆలోచనల్ని చంపితే ?—ఏమో! దీన్ని హత్య అనకూడదేమో!

పరాయి ఆలోచనలతో పగలంతా పనికి

రాని జీవితం గడిపాక, అయిదింటికి కొంచెంసేపు స్వేచ్ఛ. ఆ తర్వాత బస్సు దొరికి ఇంటికి వచ్చేసరికి, బస్‌స్టాపులోనూ ఆ తర్వాత బస్సులోనూ నిలబడటంతో ఒళ్ళంతా హూనం అయిపోవటం, మళ్ళీ మామూలు జీవితం! ఏమిటి సాధిస్తున్నట్లు తనూ, తనలాటి మిగతా అందరూ??

ఎవరికీ తెలీదు.

గమ్యం తెలీని, లక్ష్యంలేని దౌర్భాగ్యపు బ్రతుకులు. కానీ అందరికి అందరూ ఏదో సాధిస్తున్నట్లుగా పోజు!

అన్నపూర్ణ ఆలోచనలు అన్నీ అలా ఉన్నప్పుడు తలుపు చప్పుడయింది. వెళ్ళి తీసింది. ఎదురుగా రాజగోపాల్! నవ్వుతూ భర్తకు దారిచ్చింది.

"పూర్ణా, కొంచెం కాఫీ .."

"ఓయస్, మీరు బట్టలు మార్చివస్తే.. మీ కోసమే ఎదురు చూస్తున్నా!" అంటూ వంట ఇంట్లోకి వెళ్ళింది.

అయిదు నిమిషాల తర్వాత కాఫీ తాగటం పూర్తి చేసేసరికి పిల్లలు ముగ్గురూ బిలబిలమంటూ తయారు అయారు.

"ఏం చదివార్రా ఈ రోజు?" అనడిగింది అన్నపూర్ణ.

పెద్దవాడు డిప్లమాటిక్‌గా నవ్వి ఊరుకొంటే, చిన్నవాడు మాత్రం "మహిళాభ్యుదయం అనేపారం చదివానే!"అన్నాడు

రాజగోపాల్‌కు నవ్వొచ్చింది. "ఎంత వరకూ వచ్చింది?"

"చివరవరకూ! ." అన్నాడు వాడు అమాయకంగా.

"చివర వరకూ కాదురా, వంటింటి వరకూ!" ఈసారి నవ్వుల్లో అన్నపూర్ణా పాలు పంచుకొంది.

పిల్లలందరూ పుస్తకాలు సర్దుకొంటూంటే, అన్నపూర్ణకో క్షణం గాలి పీల్చుకోవటానికి తీరికదొరికింది. గాలి పీల్చుకోవటంకన్నా, ఆ రోజు ప్రపంచంలో ఏమూల ఏం జరిగిందో, ఏ దేశంలో ఎవరెవరు ఎలా మేల్కొగలుగుతున్నారో తెలుసుకోవటం అంటే అన్నపూర్ణకు ఇష్టం. అందుకే రోజూ పేపరుకొంటోంది. కానీ చదవటంమాత్రం రోజూ రాత్రిపూటే!

పేపరు అందుకొని మడతలు విప్పే లోగానే పెద్దవాడు దగ్గరజేరి అన్నాడు—

"అమ్మా, ఆకలేస్తోందే!"

పేపరు అక్కడపడేసి లేచి అన్నం పెట్టింది. ఆ యజ్ఞం అయేసరికి ఎనిమిది అయింది అని రేడియో చెప్పింది.

"పిల్లల్ని పడుకోబెట్టిరా పూర్ణా, మనమూ భోజనం చేద్దాం!" అన్నాడు రాజగోపాల్.

"ఇంతక్రితమే చెప్పి ఉంటే కలిసి తినేవాళ్ళంగదా!" అంది కొంచెంవిసుగ్గానే.

"మనం ఇప్పుడేగా కాఫీతాగాం. అందుకే, ఇంకో అరగంటైనా, సరేలే!"

పిల్లలకు పక్కవేసి పడుకోబెడుతోంటే రెండోవాడు అన్నాడు. "అమ్మా నాకో రెండు లెక్కలు చేసిపెట్టవే!"

అన్నపూర్ణకు నవ్వొచ్చింది- "లెక్కలు చెయ్యాల్సింది నేనుకాదురా, నువ్వు! లే ఎలా చెయ్యాలో చెబుతాను!" అంటూ వాణ్ణిలేపి, ఆ లెక్కలు రెండూ చెయ్యటం నేర్పింది.

"ఇంకా ఏమైనా ఉన్నాయా?" అనడిగింది అన్నపూర్ణ.

"ఉన్నాయిగానీ రేపు చెబుదువుగాన్లే

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



నిద్రొస్తోంది!" అన్నాడు నిద్రపోయే కార్య క్రమంలోకి దిగుతూ.

అన్నపూర్ణ గదిలో లైటు ఆర్పి, నైట్ స్టార్ ఆన్‌చేసి వచ్చింది. నైట్‌స్టార్ ఆన్ చెయ్యగానే పిల్లలు లైసెన్స్ ఇచ్చినట్లు కధలు చెప్పుకోవటం ప్రారంభించారు.

నవ్వుతూ అంది అన్నపూర్ణ బయట కొచ్చాక "లైటుంటే చదువుకోవాలని, నిద్రవస్తోందని చెప్పి ఇప్పుడు కధలు చెప్పుకొంటున్నారు!"

"నువ్వు అలా తయారు చేశావన్న మాట!" రాజగోపాల్ నవ్వుతూఅన్నాడు.

"బాగానే ఉంది! పిల్లల్ని ఎలా తయారు చేయాలన్నా నాకు అసలు టైం అంటూ ఉంటేకదా!"

"ఏం, రోజులో ఇరవై నాలుగ్గంటలు అందరికీ ఉండేవేగా!"

"ఆ, నాకింత అదృష్టం కూడానూ?" అంది అన్నపూర్ణ "రండి భోజనంచేద్దాం!"

రాజగోపాల్ పేపరు కింద పడేశాడు.

వడ్డిస్తూ అడిగింది అన్నపూర్ణ, "ఏమిటి విశేషాలు పేపర్లో?"

"ఏమీలేవు."

"పన్నెండు పేజీల పేపర్లో వార్తలే లేవా?"

"ఏమీలేవు! నువ్వూ చదువుతావుగా!" అన్నాడు రాజగోపాల్.

"నిజమే, చదవబోతూ కూడామిమ్మల్ని అడగటం నాదేతప్పు!" అంది అన్నపూర్ణ.

పక్కింటి రేడియో తొమ్మిది అయిం దనేసరికి వీళ్ళు భోజనం పూర్తి చేశారు. రాజగోపాల్ విలాసంగా పక్కమీద పడు

కాంబ తాంబూలం అందించింది. తాంబూలంతో బాటుగా అన్నపూర్ణనూ అందుకొన్నాడు రాజగోపాల్.

"వదలండీ— వంటఇంట్లో పనంతా అలాగే ఉంది!"

"రోజూ ఉండే పనేగా?"

"ఏది, అదా, ఇదా?" నవ్వేస్తూ అడిగింది అన్నపూర్ణ. అన్నపూర్ణకు అడ్డుపడటానికి కూడా వీల్లేకుండా అయిపోయింది.

*   *   *

ఒళ్ళంతా 'పడుకొని విశ్రాంతి తీసుకొమ్మంటు'న్నా మళ్ళీ రేపయినా చేసుకోవాల్సిందే గదా అనుకొంటూ పక్కమీద నుంచి లేచింది అన్నపూర్ణ.

పక్కనే భర్త రాజగోపాల్ నిశ్చింతగా నిద్రపోతున్నాడు. బట్టలన్నీ సర్దుకొని. భర్త ఒంటిమీదకు దుప్పటీకప్పి, వంట ఇంట్లోకి నడచింది.

కంచాలన్నీ ఎత్తేసి, గిన్నెలన్నీ సర్దుకొని, తడిగుడ్డతో ఇల్లుతుడిచి, చిన్న చెంబుతో మంచినీళ్ళు తీసుకొని, రెండో చేత్తో టేబిల్ మీద పేపరు అందుకొని, గదిలోకి వచ్చింది.

లైటు వేసింది.

పిల్లల్లో ఎవరిమీదా దుప్పటి సరిగ్గా లేదు. దుప్పటితీసి మళ్ళీ సరిగ్గా కప్పింది.

గడియారంకేసి చూస్తే పదింబావు అవుతోంది.

పక్కమీదకు వాలి పేపరు అందుకొంది. పేపర్లో పెద్ద అక్షరాలతో ఉన్నవార్తలు ఆమెను ఆదరంగా పలకరించాయి.

అన్నపూర్ణ ఉలికిపడింది ఆవార్తచదివి. ఆశ్చర్యం ఆమెను ఆవరించు కొంటూంటే భర్తను తట్టిలేపింది— "ఏమండోయ్, ఏమండీ"

రాజగోపాల్ కళ్ళు నులుముకొంటూ లేచాడు. "ఏమిటి?"

పేపరు అందించింది.

"చెప్పు ఏమిటో?" అన్నాడు రాజగోపాల్.

"ఇంతమంచివార్త ఉంటే విశేషమేమీ లేదన్నారేం?" అనడిగింది అన్నపూర్ణ.

"ఏమిటా విశేషం?"

"ఇదుగో!" అంటూ అన్నపూర్ణ చూపించిన ఆ వార్తకేసి చూసి, పైకి చదివాడు రాజగోపాల్- "బాండెడ్ లేబర్ ఎబాలిష్డ్ అవును, వెట్టిచాకిరి రద్దయి పోయింది!"

అన్నపూర్ణ పకాలున నవ్వింది. ఆ నవ్వులో రాజగోపాల్‌కు వేయి అర్థాలు కనబడసాగాయి.

ప్రొద్దున్నే అందరికన్నా ముందు నిద్ర లేవటం, వంటచేయటం, పిల్లలకు,తనకూ కావాల్సినవి అమర్చుకోవటం, ఆ తర్వాత ఆఫీసులో, ఆఫీసరు పదాలకు అనుగుణంగా నాట్యం చెయ్యటం, తర్వాత మళ్ళీ ఇల్లు, పిల్లలు మళ్ళీ ఆఫీసు,పైళ్ళు, ఇల్లుపిల్లలూ.

రాజగోపాల్ అన్నపూర్ణకేసి చూశాడు.

అన్నపూర్ణ నవ్వు ఆపుకొంటూ అడిగింది' "నిజమా అని అడుగుతున్నా— బాండెడ్ లేబర్, అదే వెట్టిచాకిరి నిజంగానే రద్దయిపోయిందా? ఎక్కడా?" —

పేపరు పక్కకు పారేసి అన్నపూర్ణను ఆదరంగా దగ్గరకు తీసుకొన్నాడు రాజగోపాల్, అన్నపూర్ణ అంటున్నది విని కూడా, వినిపించుకోనట్టుగా!

పైన వెలుగుతున్న లైటు కూడా— పేపరు చెప్పేది నిజమో, అన్నపూర్ణ అడిగేది నిజమో-ఇంకా నిర్ణయించుకోనట్టుగా వెలుగుతూనే ఉంది గుడ్డిగా!! ***

సీరియల్



మనిషికేంకావాలి?

—కొమ్మూరి వేణుగోపాలరావు

తెలివి వచ్చేసరికి ఓ గదిలో మంచం మీదపడుకుని వున్నాను. ఎత్తుగా వున్నకిటికి లోంచి సూర్యకిరణాలు ఎదురుగా వున్న గోడమీద పడుతున్నాయి.

లేచి కూర్చున్నాను. తలంతా నొప్పిగా వుంది. కడుపులో మంటలావుంది.

ఎక్కడి వున్నాను? అసలు ఏ ఊరిది?

మెల్లగా లేచి నిలబడి కిటికీలోంచి బయటకు చూడటానికి ప్రయత్నించాను. జయిలుగదికి వుండే వెంటిలేటర్లా ఆ కిటికి చాలా ఎత్తుగా వుంది. అటూ ఇటూ చూసే సరికి చిన్న స్టూల్ కనిపించింది. అది దగ్గరకు యీడ్చి, దాని మీదెక్కి బయటకు చూశాను. దూరంగా అక్కడక్కడగా కొన్ని పెంకుటిళ్ళు, పూరిపాకలు కనిపించాయి. పల్లెటూరులా వుంది. ఇంకా బాగా దూరంగా ఓ రోడ్డు కనిపిస్తోంది. మెయిన్‌రోడ్డు లానే వుంది, ఫుల్‌లోడ్‌లో వున్న ఓలారీ వేగంగా వెళ్ళిపోతూంది.

స్టూల్ దిగి తలుపుకు దగ్గరకువెళ్ళి లాగి చూశాను. అటువైపు గొళ్ళెంపెట్టి వుంది.

జరిగిన కథ :

సునీతికి చిన్నతనం నుంచీ సాహసకృత్యాలంటే ఇష్టం. హఠాత్తుగా యాక్సిడెంట్‌లో సునీతి తండ్రి చనిపోయాడు. తల్లితోసహా పెదనాన్న పంచన చేరింది సునీతి. సునీతి తల్లి ఆ ఇంట్లో పనిమనిషిలా చూడబడుతోంది. సునీతి తల్లి తనను బలవంతం చేయబోయిన బావ బారినుండి తప్పించుకొనే ప్రయత్నంలో అతని ప్రాణం పోయింది. జైల్లోనే జబ్బుచేసి మరణించిందామె. సునీతిని నారాయణమ్మ ఆదరించింది. పొరుగింటి కృష్ణమూర్తి దంపతులు సునీతిని సర్కస్ చూపిస్తామని తీసి కెళ్ళారు. దారిలో కాఫీ త్రాగిన తర్వాత సునీతికి కళ్ళు తిరిగినట్లనిపించింది.

తలుపులు బాదాను. అటునుంచి ఏ జవాబూ లేదు.

క్రమంగా జరిగిన విషయాలన్ని గుర్తువచ్చాయి. సర్కస్ కోసమని హైమవతి వెంట బయల్దేరటం, దార్లో కృష్ణమూర్తి ఆపటం, కాఫీ హోటల్, మైకం క్రమ్మటం .

ఏదో మోసం జరిగిందని అర్ధమయింది. ఏందుకిలా జరిగింది? మంచం మీద కూర్చుని ఏడవసాగాను.

ఓ గంట సేపటికి బయటెవరో తలుపు తీస్తున్న చప్పుడయింది.

హైమవతి తలుపులు తెరుచుకుని లోపలకు వచ్చింది.

"ఎలా వున్నావు?" అంది.

నేనామె వైపు కోపంగా చూశాను. "నన్నిక్కడికి ఎందుకు తీసుకొచ్చారు?"

హైమవతి నవ్వింది. "కృష్ణమూర్తి చెబుతాడు."

"అసలా కృష్ణమూర్తి ఎవరు? మీరిద్దరూ మొగుడు పెళ్ళామేనా?"

"ఆ విషయాలనీ నీ కనవసరం. మా చేతుల్లో పడ్డావు. ఇహ నీ జీవితం నీ చేతుల్లో లేదు. మా చేతుల్లో వుంది. మేము నడిపించినట్లు నువ్వు నడవాల్సి వుంటుంది."

"అది అసంభవం" అన్నాను పొగరుగా.

"అసంభవాలను సంభవాలను చెయ్యటం మా కలవాటు. సరేలే, లేచి స్నానం చెయ్యి. తర్వాత టిఫిన్ చేద్దువుగాని."

"నేను చెయ్యను."

"ఎన్నాళ్ళు చెయ్యకుండా వుంటావు? మనుషుల్ని చచ్చిపోనివ్వకుండా ఎలా వుంచాలో మాకు తెలుసు. తలుపులు తెరిచే పోబోతున్నాను. స్నానాదికాలు అయేదాకా యీ యింట్లో తిరగవచ్చు. బయటకు పోవటం మాత్రం నీతరంకాదు. నే వెడుతున్నాను."

హైమవతి వెళ్ళిపోయింది.

నా కళ్ళకు అప్పుడామె రాక్షసిలా కనిపించింది. నేనెలాంటి పరిస్థితిలో యిరుకున్నానో అర్ధమయింది.

మరో రెండు గంటలు పోయాక కృష్ణమూర్తివచ్చాడు. అతని ముఖం విజయగర్వంతో వెలిగిపోతున్నట్లు కనిపించింది.

"కోపంగా వుందా?" అన్నాడు.

అతని పీక పిసికి చంపుదామన్నంత కసిగా వుంది.

"నన్నిక్కడికి ఎందుకు తీసుకొచ్చావో చెప్పు" అన్నాను తమాయించుకుంటూ.

"నాదాన్ని చేసుకోటానికి!"

ఉలిక్కి పడ్డాను. స్కూల్‌కి పోతున్నప్పుడూ, వస్తున్నప్పుడూ ఎందరో మొగవాళ్ళ చూపులు ఎదుర్కొన్నాను గానీ. యీ వయస్సులో యిలాంటి దండయాత్రకు సిద్ధం కావల్సి వస్తుందనుకోలేదు.

ఆశ్చర్యంగా చూస్తున్నాను.

దగ్గరకొచ్చి ముఖంలో ముఖంపెట్టి అన్నాడు. "నువ్వెంత బాగుంటావో తెలుసా? దంతపు బొమ్మలా వుంటావు. నిన్ను అనుభవించాలని ఎవరికుండదు?"


"ఛీ" అన్నాను.

అతని కళ్ళలో రక్తపు జీరలాటింది కనిపించింది. "చూడుమరి" అని ముందుకు వొంగబోయాడు.

చప్పున వెనక్కి జరిగాను. "నీకు సిగ్గులేదూ? నాలాంటి చిన్న పిల్లతో నీకీ వ్యాపకమేమిటి?" అన్నాను.

అతను నవ్వాడు. "అయిదారు నెలల బట్టీ వోణీలు వేస్తున్నావు. యింకా నువ్వు

ఒరిజినల్ కురుక్షేత్ర ప్రదర్శనం!



చిన్న పిల్ల వేమిటి .? అయినా నాకిలాంటి ఎదిగి ఎదగని వాళ్ళతోడి అనుభవాలే యిష్టం. పోయిన సారి . నీకంటే కూడా చిన్నపిల్ల ..అంటే అర్థమయిందా? వోణీలు వేసే దశకు రాలేదు. ఆ పిల్లతో. . అదంతా ఎందుకులే రా మరి" అన్నాడు.

"అది నీతరంకాదు" అన్నాను.

"అలాగా?" అని మీదకు వచ్చాడు. నేను వెనక్కి. వెనక్కి గోడ దగ్గరకు జరిగి నిలబడ్డాను.

అభిముఖంగా తాకుతూ నిలబడ్డాడు, నాకంటే ఎత్తుగా, బలంగా వున్నాడు. ఏం చెయ్యాలి? నా పెదవులు వొణుకుతున్నాయి. ఏడుపు ఉబికివస్తున్నది.

తన మొరటు చేత్తో నా గడ్డం పట్టుకుని ముఖ పైకెత్తాడు. "నాతరం కాదు కదూ" కంఠం చాలా కటువుగా వుంది.

అలా కళ్ళలోకి చూస్తూ వున్నట్లుండి చెంపమీద ఫెడీమని కొట్టాడు. దవడ పగిలి పోయినట్లయింది. కళ్ళు గుర్రున తిరిగాయి.

తన రెండు చేతుల్లోకినా ముఖాన్ని తీసుకుని కళ్ళలో కళ్ళుపెట్టి అన్నాడు. "మీ యింటి దగ్గర అందరికి అమాయకంగా పనులు చేసిపెట్టిన కృష్ణమూర్తి ననుకుంటు న్నావు కాబోలు. పచ్చి నెత్తురు తాగే రాక్షసుడ్ని. నీ జీవితం నా చేతుల్లో నలిగిపోక తప్పదు."

నిలువుగా ఒళ్ళప్పగించి బొమ్మలా నిలబడ్డాను.

"ఇప్పుడు కాదులే. పనిమీద వెడుతున్నాను . రేపు రాత్రికి" అని క్రింద పడేటట్లు ఒక్క త్రోపు త్రోసి నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. గది తలుపులు మూతలు పడ్డాయి. బయటనుంచి గొళ్ళెం పెట్టిన చప్పుడయింది.

ఆ రోజు హైమవతి నా దగ్గరకు రెండు మూడుసార్లు వచ్చింది. కఠినంగా కాకుండా దయగానే. లాలనగానే మాట్లాడింది. ఆ మాటల్లో ఆమె అనేక విషయాలు వెల్లడి చేసింది. వాళ్ళిద్దరూ భార్యాభర్తలు కాదు. కాని అంతకన్నా ఎక్కువే సంబంధ ముంది. అంతకుమించి వ్యాపారంలో భాగస్థులు. ఇలాగే అనేక వూళ్ళలో భార్యాభర్తలలా కొంతకాలంపాటు నటించి, యితరుల్ని నమ్మించి, వయసులో వున్న ఆడ పిల్లల్ని ఎత్తుకుపోతూ వుంటారు. వాళ్ళు ముందు కృష్ణమూర్తి ఆకలికి ఆహుతవుతారు. తర్వాత ఈ వ్యాపారానికి సంబంధించిన యితర ప్రాంతాల వాళ్ళకి అమ్మివేయబడ తారు. ఆ తర్వాత వాళ్ళ జీవితాలు వాళ్ళ శాసనాలకి లోబడి నడిచి తీరవలసిందే. తప్పించుకోవటం అసాధ్యం.

కాబట్టి అలవాటుపడిపొమ్మని సలహాయిచ్చింది.

నేనిప్పుడు ఎక్కడ వున్నానంటే. ఆ వూరి పేరు చెప్పటానికి నిరాకరించింది.

ఆ తర్వాత నిముషాలు యుగాల్లా గడుస్తున్నాయి. కృష్ణమూర్తి ఎప్పుడు వస్తాడో....ఆ సంఘటనకు ఎలా బలికావటమో . వూహించుకుంటూ నరకయాతనలో వున్నాను.

మరునాడు రాత్రి ఏడూ ఎనిమిదిగంటలవేళ ఆ దుష్ట క్షణాలు రానేవచ్చాయి. కృష్ణమూర్తి మండుతూన్న అగ్నిహోత్రంలా గది తలుపులు విసురుగా తెరిచి లోపలకు వచ్చాడు. బాగా త్రాగినట్లున్నాడు. తూలుతున్నాడు.

వస్తూనే 'రా' అన్నాడు.

భయంతో గజగజలాడిపోతున్నాను. బ్రతిమలాడాను. చేతులు జోడించి దణ్ణం పెట్టాను. కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాను. అతను మీదికు ఉరుకుతూంటే గదంతా పరుగులు పెట్టాను.

తలుపులు తీసే వున్నాయి. చేతుల్లో యిరికించుకోబోతోన్న అతన్ని బలంగా ఒక్క త్రోపు త్రోసి గుమ్మంకేసి పరుగు తీశాను.

వెనకనుంచి లాగినట్లయింది. నా పమిట అతని చేతుల్లోకి వచ్చేసింది.

బిత్తరపోయి నిలబడిపోయాను.

ఎదురుగా నన్ను నఖశిఖ పర్యంతం చూపుల్తో చీల్చి చెండాడుతూ మదపు టేనుగులా అతను నిలబడి వున్నాడు.

బిగ్గరగా నవ్వి అన్నాడు: "ఎంత లేతగా వున్నావు? ఈ వికసించీ వికసించని యవ్వనాలంటే నే పడి చస్తాను."

నావైపు ఒక్కొక్క అడుగూ వేస్తున్నాడు. నేను కాస్త కాస్త వెనక్కి జరుగుతున్నాను. గోడ తగిలింది. నిరాశగా అటూ యిటూ చూశాను. ప్రక్కనే గూట్లోని యినపతాళం నా దృష్టిని ఆకర్షించింది. చెయ్యి జాస్తే అందుతుంది. అతను మెరుపులా నామీదకు లంఘించే లోపల, చురుగ్గా తాళం అందుకున్నాను. ముందూ వెనకా ఆలోచించకుండా దాంతో బలంగా అతని తలమీద మోదాను. "అబ్బా!" అంటూ నన్ను విడిచిపెట్టి రెండు చేతుల్తో తల పట్టుకున్నాడు.

ఆ అవకాశాన్ని ఆసరగా చేసుకుని గదిలోంచి బయటకు పరిగెత్తాను.

ఆ సమయానికే వీధి తలుపు తీసుకుని హైమవతి లోపలకు వస్తున్నది.

వెనకనుండి "ఆపు-దాన్ని ఆపు" అని కృష్ణమూర్తి కేకలు వినిపిస్తున్నాయి.

హైమవతి ద్వారానికి అడ్డంగా నిలబడింది

ఎదురుగా దెయ్యంలా నిలబడ్డ హైమవతి.

వెనక కిరాతకుడిలాంటి కృష్ణమూర్తి.

మొండిధైర్యంలాంటిది ఆవహించింది. ఒక్క ఉరుకున ముందుకు పరిగెత్తి గుమ్మానికి అడ్డుగా నిలబడిన హైమవతిని బలంగా ఢీ కొన్నాను. ఎదురుచూడని యీ తాకిడికి తట్టుకోలేక ఆమె వెనక్కి తూలింది. మళ్ళీ సంబాళించుకోకముందే ప్రక్కకి ఓ తోపుతోసి ముందుకు మెరుపులా పరిగెత్తాను.

బయటంతా చీకటి. అయినా రోడ్డుమీద వున్నానని తెలుస్తోంది. మళ్ళీ వెనక్కి తిరిగి చూడకుండా ముందుకు పరిగెత్తుతున్నాను. కాళ్ళకి చెప్పుల్లేవు. రాళ్ళు సూదుల్లా గుచ్చుకుపోతున్నాయి. దూరంగా రెండు ఫర్లాంగుల దూరంలో మెయిన్‌రోడ్డుమీద ఏదో లైటు కనిపిస్తోంది. కాఫీ హోటల్లాంటిదో ఏదో కావచ్చు. అక్కడికి చేరుకుంటే ఏదయినా సహాయం లభించవచ్చు.

వెనకనుంచి మీదకు వురుముతున్నట్లు అడుగుల చప్పుడు వినిపిస్తోంది.

"ఆగు. ఎలాగూ తప్పించుకోలేవు. చెప్పినట్లు వినకపోయావా — చంపేస్తాను" కృష్ణమూర్తి గొంతు ఆయాసంగా, కఠినంగా వినిపించింది.

గుండెల్లో రైళ్ళు పరిగిడుతున్నాయి. ఆ రైళ్ళకంటే వేగంగా నేను దూసుకుపోతున్నాను. అంతకంటే వేగంగా వెనకనుండి కృష్ణమూర్తి అడుగులు విరుచుకుపడుతున్నాయి.

నా వోణీని ఎవరో బలంగా గుంజినట్లయింది. తూలిపడబోయి, నిలద్రొక్కుకుని, కృష్ణమూర్తి చేతులు నన్ను బంధించేలోపలే తప్పించుకు మళ్ళీ పరిగెత్తాను. నా వోణీ అతని చేతుల్లోకి జారిపోయింది.

వగర్పు వస్తోంది. కళ్ళు చీకట్లు క్రమ్ముకున్నాయి. కాళ్ళు పట్లు తప్పుతున్నాయి. అయినా నేను ఆగటంలేదు. ఈ రాక్షసుల చేతుల్లోంచి ఎలాగైనా తప్పించుకోవాలి.

వెనకనుంచి కృష్ణమూర్తి గర్జనలు చేస్తూనే వున్నాడు. ఎప్పటికప్పుడు అతని

చేతుల్లో చిక్కిపోయేటంతటి దగ్గర్లోకి రావటం అంతలోనే జారిపోవటం జరుగుతూనే వుంది.

చివరకు మెయిన్‌రోడ్డుమీద కొచ్చేశాను. ఇందాక లైటు కనిపించినచోట ఓ పాకలా కనిపించింది. కాని ఆ సమయానికక్కడ మనుషులెవరూ లేరు. దిక్కుతోచని నేను రోడ్డుమీద తిన్నగా పరిగెత్తుతున్నాను.

దూరంగా ఏవో లైట్లు కదులుతూ, నావైపు వేగంగా వస్తున్నాయి. బహుశా ఏదయినా కారో, లారీనో కావచ్చు.

నాలో ఆశ జనించి ముంచుకు వస్తోన్న బలహీనతను అధిగమించి వేగాన్ని పుంజుకున్నాను.

వెనక కృష్ణమూర్తి అరుస్తూ వస్తూనే వున్నాడు.

లైట్లు దగ్గరకు వచ్చేశాయి. "ఆపండి. ఆపండి" అని కేకలు పెడుతూ, చేతు లూపుతూ ఆ లైట్లకి అడ్డంగా వెళ్ళిపోయాను.

బ్రేక్ చప్పుడు చేసుకుంటూ ఆ వాహనం ఆగిపోయింది. అప్పుడు తెలిసింది- అది చిన్న కారని. అందులో యిద్దరే కూర్చుని వున్నారు. ఒక పెద్దాయనా- ఆయనే డ్రైవ్ చేస్తున్నాడు, ప్రక్కన ఓ నలభయి, నలభై అయిదేళ్ళ స్త్రీ.

కారు బాయ్‌నెట్‌కు గ్రుద్దుకోబోయి క్రిందపడబోయిన నేను, వగరుస్తూ బాయ్ నెట్‌మీద వున్న తెల్లగా మెరిసేలాంటిదాన్ని పట్టుకొని నిలద్రొక్కుకొంటున్నాను.

"ఏమిటమ్మా?" అని ఆయన డోర్ తెరుచుకొని క్రిందకి దిగివచ్చాడు. లైట్ల వెలుగులో ఆయన రూపం స్పష్టంగా కనిపించింది. దాదాపు అరవై ఏళ్ళుంటాయి. ప్యాంటువేసి, యిన్‌షర్ట్ వేసుకొన్నారు. పొడవుగా, దృఢంగా ఆజానుబాహువులా వున్నారు.

ఈ లోపల కృష్ణమూర్తి నన్ను సమీపించి జబ్బపట్టుకులాగుతూ "రా. వస్తావా రావా?" అంటున్నాడు ఆయాసపడుతూ.

కారులోంచి దిగినాయన "ఏయ్! ఏమిటి దౌర్జన్యం చేస్తున్నావు? ఆ అమ్మాయిని విడిచిపెట్టు" అన్నారు. ఆయన విగ్రహం ఎంత హుందాగా వున్నదో కంఠస్వరం అంత గంభీరంగా వుంది.

"ఎందుకు విడిచిపెట్టాలి? యిది నా పెళ్ళాం" అంటున్నాడు కృష్ణమూర్తి.

"పసిపాపలా వున్న యీ పిల్ల—నీ పెళ్ళామా?"

"వాడు చెప్పేది వొట్టిదండి. వీడూ, యింకో ఆడదీ కలిసి నాకు మత్తులాంటిది పెట్టి విజయవాడనుంచి ఎత్తుకొచ్చారు. ఇప్పుడు పాడుచెయ్యాలని చూస్తున్నాను."

"ఓరి రాస్కెల్. ఇంత చిన్న పిల్లమీద అఘాయిత్యం చేస్తావురా? నువ్వు మనిషివా? పశువ్వా?"

"ఏయ్ ముసలాడా! మాటలు సరిగ్గా రానియ్యి. అసలు యీ వ్యవహారంలో నీకు జోక్యం దేనికి? నీ దార్న నువ్వు వెళ్ళు" అని కృష్ణమూర్తి నా బుజంమీద మళ్ళీ

చెయ్యి

అంతలోనే పిడుగుల్లా ... లో అతను వెల్లకితలా నేలమీద పడటం కనిపించింది

నేను నిర్ఘాంతపోయి చూస్తున్నాను

క్రిందపడ్డ కృష్ణమూర్తి షాక్ నుంచి కోలుకొన్నట్లు మళ్ళీ లేచే ప్రయత్నంలో వున్నాడు

ఈసారి ఆయన బలమైన బూటుకాలు అతని మొహంమీద పడింది నెత్తురు కక్కుకొంటూ క్రిక్కురుమనకుండా మళ్ళీ క్రిందపడ్డాడు

ఈలోగా కారులోంచి జరిగేదంతా మౌనంగా చూస్తూన్నదల్లా ఆ స్త్రీ క్రిందకి దిగివచ్చింది

లైట్ల వెలుగులో ఆవిడవైపు చూశాను షాల్ బుజాలచుట్టూ కప్పుకుని ఎంతో నిర్మలంగా సుందరంగా వున్నది

నన్ను దగ్గరకు తీసుకొని అక్కున చేర్చుకొంటే ఆ అనురాగం భరించలేక ...ణిచిపెట్టుకొని వున్న బాధ భరించలేక వెక్కి వెక్కి ఏడ్చేశాను

ఇప్పుడేం చెప్పొద్దమ్మా మేము హైదరాబాద్ పోతున్నాం మాతో రా మిగతావన్నీ రేపు మాట్లాడుకుందాం

నన్ను చెయ్యి పట్టుకుని తీసుకెళ్ళి కారులో తన ప్రక్కన కూర్చోబెట్టుకుంది ఆమెమీద వున్న షాల్ తీసి నా భుజాల చుట్టూ కప్పింది ఆయన వచ్చి స్టీరింగ్ ముందు కూర్చుని కారు స్టార్ట్ చేశాడు

5

వాళ్ళ రూపురేఖల్నిబట్టీ కారు వగైరాల వాతావరణాన్నిబట్టి మేము ఏ పెద్ద భవంతిలోకో వెడతామని అనుకుంటున్నాను కాని కారు ఓ చిన్న పెంకుటింటి ముందాగింది చుట్టూ కొద్దిగా స్థలం చిన్న ప్రహారీగోడ తాళం తెరిచి లోపలకు వెడుతూంటే ఏదో పవిత్రమైన స్థలంలోకి ఆశ్రమంలాంటి ప్రదేశంలోకి ప్రవేశిస్తు న్నట్లు అనుభూతి కలిగింది

ఇల్లంతా కలిసి నాలుగయిదు గదులకంటే ఎక్కువ లేవు కాని దేనికది ప్రత్యేకంగా తీర్చిదిద్దినట్టూ శుభ్రంగా అరమరికగా వున్నాయి ఈ ఇంట్లో వీళ్ళు తప్ప మనుషులు యింకెవరూ లేరా? కళ్ళు పెద్దవిచేసి ఆశ్చర్యంగా చూస్తున్నాను

ఆమె నా ఆశ్చర్యాన్ని కనిపెట్టినట్లు నవ్వుతూ ఇదే మా ఇల్లు మేము తప్ప ఎవరూ వుండరు అన్నది

అప్పటికి చాలా రాత్రి దాటింది అలసటవల్లా జరిగిన సంఘటనల ప్రభావం వల్లా నాకు చాలా నీరసంగా వుంది

ఆమె నాకు ఓ గదిలో మంచంమీద దుప్పటీ అదీ మార్చి ప్రక్క అమర్చింది

పడుకో రేప్రొద్దుట మాట్లాడుకుందాం నువ్వు చాలా నీరసంగా వున్నావు

కొద్దిసేపట్లోనే నిద్రపట్టేసింది.

ఆయన పేరు రాజారావు. ఆవిడ సరస్వతి.

మరునాడు నిద్ర లేచేసరికి చాలా పొద్దెక్కింది. ఆయన కనిపించలేదు.

ఆవిడ నన్ను కుశలప్రశ్నలు వేసింది. స్నానం చేశాక కట్టుకోటానికి బట్టలు యిచ్చింది. తలదువ్వి జడవేసింది. ఆప్యాయంగా ఫలహారం తినిపించింది. అమ్మ పోయాక యిన్నాళ్ళకు తిరిగి మరో అమ్మని చూశాననిపించింది. నా కళ్ళలో కొద్దిగా నీళ్ళు తిరిగాయి. ఆవిడకి కనిపించనివ్వలేదు.

"ఇప్పుడు చెప్పు. మీవాళ్ళెవరు? నిన్నెక్కడికి పంపించాలి?"

జరిగిందంతా చెప్పాను. నారాయణమ్మ గురించి కూడా చెప్పాను. అంతకు మినహాయించి ఎవరూ లేరన్నాను.

"నారాయణమ్మ దగ్గరకు వెళ్ళిపోతావా?"

"చేసేదేముంది? లేకపోతే మీరు చేర్పిస్తే ఎక్కడయినా అనాథాశ్రమంలో చేర్తాను."

ఆమె కొంచెం ఆలోచించి "ఆయన రానియ్యి. మాట్లాడి చెబుతాను." అన్నది.

కాని ఆ రోజు ఆయన ఇంటికి రాలేదు. ఆవిడ ఆయనకోసం ఎదురుచూసినట్లు గానీ, వ్యాకులపాటు కనబర్చినట్లుగానీ అనిపించలేదు. సాయంత్రం యిద్దరం కలిసి ఆవిడ ఏదో కొనాలంటే షాపింగ్‌కు వెళ్ళివచ్చాం.

రాత్రయినా ఆయన రాలేదు. ఆవిడ నా గదిలోనే, ప్రక్కన వేరే మంచంమీద పడుకుంది.

"ఆయన రాలేదేమిటి?" అనడిగాను.

"ఏమో తెలీదు."

"అదేమిటి? ఎంత పనులున్నా మొగవాళ్ళు ఎప్పుడో ఒకప్పుడు ఇంటికి రావాలి కదా!" నేను ఆరిందాలా అడిగాను.

"అలా అందరి విషయంలోనూ జరగవు. ఈ ప్రపంచంలో ఒక్కొక్కరి జీవితం ఒక్కొక్క మాదిరిగా వుంటుంది." అని ఆమె తేలిగ్గా నవ్వేసింది.

నాకింకా ఆ విషయం ప్రశ్నలు అడగటం సభ్యతగా అనిపించలేదు. ఆశ్చర్య పడుతూ మౌనంగా పడుకున్నాను.

*　*　*　*

మరునాడు సాయంత్రం రాజారావుగారు వచ్చారు కారు డ్రైవ్ చేసుకుంటూ.

నన్ను చూసి ఎంతో ఆప్యాయంగా "బాగున్నావా అమ్మా!" అని పలకరించారు. ఆయన కంఠంలోని ఆర్ద్రతకు ముగ్ధురాల్నయాను.

ఆయన గుమ్మంలోకి రాగానే ఆహ్వానించటానికా అన్నట్లు ఎదురుగా వచ్చిన

మరో కొత్త శీర్షిక

పలురంగాలలో ఆంధ్ర ప్రముఖులు

ప్రతివ్యక్తీ ఉన్నత స్థితికోసం కృషి చేస్తూనేవుంటాడు సహజంగా. కృషి ఫలించి వున్నత స్థితి చేరిన వ్యక్తుల గురించి తెలుసుకోవడం ఎప్పుడూ ఆసక్తికరం గానేవుంటుంది. వివిధరంగాలలో వున్నతులైన కొందరు ఆంధ్రప్రముఖులను జ్యోతి వరుసగా పరిచయం చేస్తుంది పై శీర్షిక క్రింద. జ్యోతి ప్రచురణ స్థలమైన మద్రాసు నగరంలోని తెలుగు ప్రముఖులను ముందుగా పరిచయం చేస్తున్నాం, అవకాశం మేరకు ఇతర నగరాలలోని తెలుగు ప్రముఖుల గురించికూడా పరిచయం చేసే ప్రయత్నం చేస్తాము తరువాత. కొన్నిరంగాలలో వ్యక్తులు పత్రికలద్వారా ఇదివరకే ప్రసిద్ధులై వున్న కారణాన వారిని మరోసారి పరిచయం చేసే అవసరం అంతగా లేదని భావిస్తున్నాము. మద్రాసులో నివసిస్తున్న మాజీ రాష్ట్రపతి డా॥ వి. వి. గిరి— పరిచయం అవసరం లేని ప్రసిద్ధులే అయినా ఆయనపై గౌరవభావంతో ఆయనతో ఇంటర్వ్యూతో ఏప్రియల్ లో ప్రారంభం అయ్యే ఈశీర్షికను శ్రీమతి సరళా సూర్యారావు నిర్వహిస్తారు.

సరస్వతిగారి ముఖంలోని వెలుగు ఎప్పటికీ మరిచిపోలేను.

కాసేపు నాతో మాట్లాడాక ఆయన సరస్వతిగారి వెంట లోపలకు వెళ్ళారు.

లోపల్నుండి చిన్నగా ఏవో మాటలు వినిపిస్తున్నాయి. బహుశా నా గురించే మాట్లాడుకుంటున్నారనుకొంటాను.

ఓ పది నిముషాల తర్వాత యిద్దరూ బయటకు వచ్చారు.

"మేము ఓ నిర్ణయానికి వచ్చామమ్మా!" అన్నారాయన.

నా జీవితం ఎటువైపు పయనిస్తున్నదో నాకే తెలియటంలేదు. ఆయనవైపు ప్రశ్నార్థకంగా చూశాను.

"సరస్వతికి పిల్లలు లేరు. నీకూ ఎవ్వరూ లేరని తెలిసింది. నీ కభ్యంతరం లేకపోతే యిక్కడే వుండిపోదువుగాని?"

నేనాలోచిస్తున్నాను.

"ఏమంటావమ్మా?"

"నాకేం తెలియటం లేదండి."

ఆయన నా దగ్గరకు వచ్చి ఆప్యాయంగా తల నిమురుతూ అన్నారు. "నీలాంటి బంగారాన్ని తీసుకెళ్ళి ఏ అనాథాశ్రమానికో అప్పగించటానికి మనస్కరించడం లేదమ్మా. సరస్వతికి నువ్వంటే యెంతో అభిమానం కలిగింది. ఇక్కడే వుండి పోమ్మా "

"మీ యిష్టమండీ" అన్నాను చివరకు.

ఆ రాత్రి ముగ్గురం కలపి భోజనం చేశాము. చిన్నపిల్లను మారాం చేసినట్లు నాతో కొసరి కొసరి తినిపించారిద్దరూ. ఇంత ఆత్మీయత చూసి ఎన్నాళ్ళయింది. నా కనుకొలకులలో నీళ్ళు నిలచాయి.

పదిగంటలదాకా వుండి ఆయన వెళ్ళిపోయారు.

వాళ్ళిద్దరి విచిత్ర దాంపత్యం నాలో అనేక అపోహలూ, అనుమానాలూ కలిగించింది. అసలు ఆయన ఎవరు? ఏం చేస్తూవుంటారు? అసలు వీళ్ళిద్దరూ భార్యాభర్తలేనా? "సరస్వతికి పిల్లలు లేరు" అంటారేమిటి? ఆయనకున్నట్లా? వీళ్ళిద్దరిదీ రహస్య జీవనమా? మరి వాళ్ళ ప్రవర్తనలో సహజత్వమూ, నిర్భయత్వమే కనిపిస్తుందిగాని కృత్రిమత్వం ఏమీ వుండదేం?

ఇప్పుడు నేనేం చెయ్యాలి? ఈ వాతావరణంలో యిమిడిపోవాలా? నేనూ పెరుగుతున్నాను. ఈ సమాజం అప్పుడే తనమీద కొన్ని ముద్రలు నేను చేసుకునేటట్లు చేసింది.నాకు యిష్టంలేని పరిస్థితులు యిక్కడ నేను చూడటం తటస్థిస్తే భరించగలనా?

మెల్లగా అలవాటుపడసాగాను.

నారాయణమ్మ నన్ను గురించి ఏమి ఆందోళన పడుతున్నదో? పాపం నన్ను చాలా ప్రేమగానే చూసింది. ఆమె యింట్లో కొన్ని నెలలయితే వున్నానుగానీ ఎడ్రెస్ ఏ విధంగా రాస్తే ఉత్తరం అందుతుందో తెలియదు. ఆఖరికి ఆమె ఇంటి పేరేమిటో కూడా తెలియదు. అప్పటికీ ఊహించి, నా స్థితిగతుల్ని వివరిస్తూ ఉత్తరం రాసి, పోస్టు చేశాను. ఎన్ని రోజులు గడిచినా జవాబు రాలేదు. నా ఉత్తరం అందిందో లేదో తెలీదు.

సరస్వతిగారు నాకు అవసరమైనన్ని బట్టలు కొనిపెట్టింది. ఇంట్లో ప్రయివేటు పెట్టించి, మెట్రిక్‌కు ఎపియరయాక, కాలేజిలో చేర్పిస్తానంది.

ఆమె నన్నెంతో ప్రేమగా చూసుకుంటోంది.

రాజారావుగారు ఆ యింటికి రెండురోజులకోసారయినా వస్తారు. ఒక్కొక్కసారి ప్రతిరోజూ వస్తారు. ఒకప్పుడు కొన్ని గంటలు వుండి వెళ్ళిపోతారు. మరొకప్పుడు రాత్రుళ్లు కూడా అక్కడే గడుపుతారు. ఆయన్ని చూస్తోంటే అక్కడ స్వంత యింట్లోనే వున్నట్లు మసలుకొంటారుగాని అప్పుడప్పుడు వచ్చిపోయే మనిషిగా గోచరించరు.

ఆయన్ని చూస్తుంటే మళ్ళీ పూజ్యభావమే కలుగుతుంది. గొప్ప మానవతామూర్తిగా, ప్రేమస్వరూపంలా కనబడతారు నా కళ్ళకి.

ఒకసారి తెగించి ఆమెను అడిగాను. "అమ్మా! అసలు___ఆయనెవరు?"

ఆమె నవ్వింది. "ఎవర్ని గురించి నువ్వడిగేది?"

"రా రాజారావుగారని."

ఆమెను 'అమ్మా!' అనగలుగుతున్నానుగాని, ఆయన్ని 'నాన్నా!' అని పిలవలేకపోతున్నాను.

"అది కాదమ్మా! ఏం చేస్తారు?"
"ఏదో వ్యాపారం. వివరాలు నాకు సరిగ్గా తెలియవు."
"ఆయన....ఆయన . నీకేమవుతారు?"
"దైవం."
అంతే. ఆమెనింకేమీ ప్రశ్నించలేదు.

6

మెట్రిక్ ప్యాసయ్యాను. నన్ను కాలేజీలో చేర్పించారు.
కొత్త ఆనందం, కొత్త జీవితం, కొత్త ఊపిరి.
నాకో సైకిలు కూడా కొనిపెట్టారు.
కొంతమంది స్టూడెంట్సు నాకు 'బై సికిల్ గరల్' అని నిక్‌నేమ్ కూడా పెట్టారు.
అందరితో చొరవగా వుండేదాన్ని. ఇతను మొగవాడు, దూరంగా వుండాలి అన్న భయం కూడా నాకు వుండేదికాదు. అమ్మ నాకు కుట్టించిన రకరకాల కొత్తరకం డ్రెస్సులు ధైర్యంగా వేసుకు తిరిగేదాన్ని. నన్ను చూసిం తర్వాత మిగతా ఆడపిల్లలు అలాంటిది కుట్టించుకునేవారు.
కాలేజీలో చేరిన కొద్దిరోజులకే జ్యోతి,ఉష,నేనూ ప్రాణస్నేహితులమైపోయాం.
జీవితం యిన్ని మెలికలు తిరుగుతూవుంటుందనీ, ఎప్పుడో మధ్యలో కలిసిన వారు యింత ప్రాణస్నేహితుల్లాకలిసిపోతారనీ నాకేం తెలుసు?
జ్యోతిది ప్రేమతో నిండిన హృదయం.
ఉషది గోరంతను కొండంతగా ఊహించుకునే స్వభావం.
జ్యోతిది కలలుగనే నైజం.
ఉషది యధార్థాలను అసత్యాలుగా చిత్రించుకునే గుణం.
జ్యోతిది సర్దుకుపోయే తత్వం.
ఉషది పతాలకు పోయే పట్టుదల.
నేను మట్టుకు చచ్చినా ఎవరికీ అర్థమయేదాన్ని కాను. 'దుడుకు పిల్ల'గా మాత్రం కాలేజీలో పేరొచ్చింది. డిబేట్‌లూ, స్పోర్ట్సు — వీటిలో జంకూగొం... లేకుండా పాల్గొనేదాన్ని. ఎన్నో బహుమతులూ వస్తూండేది.
ఓ సాయంత్రం కాలేజీనుండి సైకిలుమీద ఇంటికి వస్తున్నాను. ఉన్నట్లుండి దప్‌మన్న చప్పుడుతో ముందుచక్రం టైర్ పంచర్ అయింది. అటూ ఇటూ చ... ఎక్కడా సైకిల్ షాపు కనిపించలేదు. చేసేదిలేక మెల్లగా నడిపించుకువస్తున్నాను.
రోడ్డుమీద వెడుతున్నప్పుడు పరిసరాలని గమనిస్తూ వుండటం నా కలవాటు
ఓ చోట అనుకోని విధంగా ఒక బట్టల కొట్టుముందు రాజారావుగారి కా... కనిపించింది. అప్రయత్నంగా ఆగిపోయాను. ఆయన షాప్‌లో వున్నారా? లోప... వెళ్ళి చూద్దామని కుతూహలం కలిగింది. (సశేష

బంగారు బొమ్మలు''లో

నాగేశ్వరరావు →

సినిమా

అడవి రాముడు

"సబ్జెక్ట్ మంచిది నవ్యత ఉన్నది. ముఖ్యంగా సినిమాస్కోప్‌కి మంచిస్కోప్ ఇచ్చేది. కథలో ప్రమాదాలున్నాయి. సాహసాలున్నాయి. వినోదం వుంది. అన్నిటికీ మించి కథలో ఒక ప్రయోజనాత్మకమైన అంశం వుంది. ట్రైబల్స్ స్థితి మెరుగు పరచాలనే ధ్యేయంతో ఉన్న కథాయకుని కథ. నిర్మాతల అభిరుచీ, అప్లికేషన్ నాకు నచ్చాయి. అంతా కలసి ఒక మంచి చిత్రాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నాము" సత్యచిత్ర సినిమాస్కోప్ వర్ణచిత్రం గురించి ఆ చిత్ర కథానాయకుడు ఎన్. టి. రామారావు మాటలివి. ఊటీకి సమీపంలో గల మదుమలై అడవుల్లో పూర్తి చిత్రం చిత్రీకరించబడుతున్న ఈ చిత్రం షూటింగ్‌కి సత్యచిత్ర అధినేతలు మద్రాసునుంచి ఫిలిం జర్నలిస్టులను ప్రత్యేకంగా తీసుకెళ్ళి చూపించారు

లొకేషన్

అందంగానూ, అద్భుతంగానూ ఉన్న లొకేషన్. దాదాపు యాభై మంది డాన్సర్స్ పాల్గొన్న పాట చిత్రీకరించబడుతోంది మేం వెళ్ళినపుడు ఎన్. టి. రామారావుతో పాటు జయసుధ, జయప్రదలు పాల్గొంటున్నారా పాటలో. ప్రెస్ పార్టీని ఎంతో గౌరవంగా చూశారు నిర్మాతలు సత్యనారాయణ, సూర్యనారాయణ. అడవుల్లో ఉన్నామన్న భావమే లేదు. చక్కని భోజన సౌకర్యాలు. షూటింగ్‌దగ్గర ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి మమ్మల్ని

'అడవి రాముడు'లో జయప్రద, ఎన్. టి. ఆర్, జయసుధ



షేకం వివరాలు అందించారు. దాదాపు పదహారేళ్ళుగా ఎన్.టి.ఆర్. మనసులో మెదులుతూ, పదేళ్ళ క్రితమే కీ॥ శే॥ సముద్రాల రాఘవాచార్య రచన చేసిన ఈ చిత్రకథ త్వరలో చిత్రరూపం పొంద బోతోంది. శ్రీరామ పట్టాభిషేకంలో సీత పాత్రకు కొత్త నటిని ఎన్నుకోవాలను కొంటున్నారు ఎన్.టి.ఆర్. చూడటం తోనే గౌరవభావం, దైవభావం కలిగేలా ఉండటంకోసం తీసుకొన్న నిర్ణయమిది. 'సీత' కోసం 'రాముడు' గాలిస్తున్నాడు. అర్హతలున్న వారు అభిరుచి ఉన్నవారు శ్రీ రామకృష్ణా సినీ స్టూడియోస్ హైదరాబాద్‌లోగాని, బజుల్లారోడ్, మద్రాసులోని ఎన్. టి. ఆర్. నివాసం చిరునామాతోగాని సంప్ర



"గీత సంగీత"లో రమాప్రభ

ఎన్. టి. ఆర్. నటిస్తున్న ఈ చిత్రంలో ఎన్.టి ఆర్. తనయుడు బాలకృష్ణ లక్ష్మణుడుగా నటిస్తున్నారు.

కొత్త తారలు కావాలి!

తెలుగు చిత్రపరిశ్రమ మరింతమంది తారలను ఆహ్వానిస్తోంది దాసరి నారాయణరావు దర్శకత్వంలో చిత్రంగా తయారవబోతున్న దాసం గోపాలకృష్ణ నాటకం 'చిల్లర కొట్టు చిట్టెమ్మ' అంతా కొత్తతారలతో నిర్మిస్తారు. లక్ష్మీజోతి పతాకంక్రింద నిర్మించబడే ఆ చిత్రంలోకి కావలసిన నటీనటుల వివరాలు ఆ సంస్థ త్వరలోనే ప్రకటిస్తుంది.

కథానాయకి!

అభిరుచీ, అనుభవమూ ఉన్న నిర్మాత రామానాయుడు తమ సురేష్ ప్రొడక్షన్స్ కోసం నూతన కథానాయికికోసం ప్రకటించారు. ఆ ప్రకటనకు ముందే కృష్ణ, జయచిత్రలతో రామానాయుడు నిర్మించిన 'సావాసగాళ్లు' చిత్రం విడుదలకు సిద్ధమైంది. హిందీలో ఆయన నిర్మిస్తున్న 'సోగ్గాడు' కూడా తయారౌతోంది.

బాలయ్య చిత్రం!


నటుడు బాలయ్య అమృతా ఫిలింస్ పతాకం క్రింద 'ఈనాటి బంధం ఏనాటిదో'



"సావాసగాళ్ళు''లో కృష్ణ, జయచిత్ర



''సీత గీతదాటితే''లో భవాని, కవిత, వై. విజయ



''నన్ను ప్రేమించు''లో ఆరతి, జగదీష్‌బాబు

చిత్రాన్ని సమర్పిస్తున్నారు. రంగుల్లో నిర్మించబడుతున్న ఈ చిత్రంలో కృష్ణ, బాలయ్య, నాగభూషణం, అల్లు, సత్యేంద్ర కుమార్, జయప్రద, జయలక్ష్మి, ఝాన్సీ పండరీబాయి, మొదలగువారు నటిస్తున్నారు. దర్శకుడు కె. యస్. ఆర్. దాస్.

డి. వి. ఎస్. రంగుల చిత్రం

కె. విశ్వనాధ్ దర్శకత్వంలో నిర్మాత డి. వి. ఎస్. రాజు రంగుల్లో నిర్మిస్తున్న 'జీవిత నౌక' చిత్రంలో శోభన్‌బాబు, శరత్‌బాబు, ముక్కామల, జయప్రద, జయసుధ, మొదలగువారు నటిస్తున్నారు. కె. వి. మహాదేవన్ సంగీత దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

నన్ను ప్రేమించు!

ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడిగ పేరొంది, ఎప్పటికప్పుడు నూతనత్వ చూపిస్తూ చిత్రాలు సమర్పిస్తున్న పుట్టన్న దర్శకత్వంలో తయారైన 'నన్ను ప్రేమించు' వర్ణచిత్రం విలక్షణమై కంథాంశం గలది. జగదీష్‌బాబు, శుభ ఆరతి, విశాలి మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రాన్ని కె. యస్. రామారా నిర్మించారు.

సీత గీత దాటితే!

శ్రీధర్ దర్శకుడుగా ప్రయోగాలెనో చేసిన వ్యక్తి. పెళ్ళికానుక, మన మందిరం మనం మరువలేని రీతిలో చిత్రి చిన ఈ దర్శకుడినుంచి మనం త్వరలో అందుకోబోయే చిత్రం 'సీత గీత దాటితే



"ముత్యాల పల్లకి"లో జయసుధ

ఎ. పూర్ణచంద్రరావు నిర్వహణలో సి. పి. ఆర్. ప్రొడక్షన్స్ నిర్మించిన ఈచిత్రంలో శ్రీధర్, చక్రపాణి, కవిత, వై. విజయ భవాని మొదలైనవారు నటించిన ఈచిత్రా నికి సంగీతం కె. వి. మహదేవన్.

చాణక్య చంద్రగుప్తకు మరో పద్మశ్రీ !

రామకృష్ణా సినీ స్టూడియోస్ చిత్రం 'చాణక్య చంద్రగుప్త'లో పద్మశ్రీ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ నాగేశ్వర రావులతో పాటు పద్మశ్రీ శివాజిగణేశన్ కూడా నటిస్తున్నారు. 'అలెగ్జాండరు' పాత్రకు శివాజిగణేశన్‌ను ఎన్. టి. రామా రావు ఎన్నుకొన్న తాజావార్త యిది.

—యస్వీనారాయణ.


ప్రధాని వ్యాసాల సంకలన గ్రంథం ఆవిష్కరణ

"భారత ప్రధాని ఇందిరాగాంధి ప్రసంగాలు, వ్యాసాలు" గ్రంథాన్ని జనవరి 26న మద్రాసులో మద్రాసు కలెక్టర్ శ్రీమతి లతికా పడాల్‌కర్ ఆవిష్కరించారు. ప్రధాన అనువాదకులు విద్వాన్ విశ్వం. ఎం. శేషాచలం అండ్ కో వారు ప్రచురించిన ఈ గ్రంథ ఆవిష్కరణ స్థానిక తెలుగు మహాజన సమాజం సాంస్కృతిక విభాగం ఆధ్వర్యాన జరిగింది. ప్రముఖ రచయిత శ్రీ ఇఛ్ఛాపురపు జగన్నాథ రావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. కృష్ణమూర్తి, వి. మోహనరావులు ప్రసంగించారు. శ్రీ పి. మోహనరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీపి. వి. రమణయ్య రాజా వందన సమర్పణతో సభ ముగిసింది.


మద్రాసులోని తెలుగు వారి సేవలో చిరకాలంగా ప్రముఖ పాత్ర వహిస్తున్న తెలుగు మహాజన సమాజం నిర్వహిస్తున్న సరస్వతిగిరి గ్రంథాలయానికి ఇంటర్‌నేషనల్ తెలుగు ఇన్స్టిట్యూట్ హైదరాబాదు వారు రు. 750/-లు విలువ గల పుస్తకాలు బహూకరించారు. చాలా వరకు బహుమతుల రూపంలో సంపాదించి 5000కు పైగా పుస్తకాలతో ఈ గ్రంథాలయం నిర్వహించ బడుతోంది.

—'జ్యోతి' ప్రతినిధి

Edited and Published by V. Leelavathy Raghavaiah, 40/1, Moosa Sait Street. Madras-600 017 and Printed by D. Hanumantha Rao, at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600 001



daCunha/LIC/38 TEL




కొత్తగా మెరుగు పర్చబడిన డెట్ బిళ్ళ, బజార్లో దొరికే
డిటర్జెంట్ ఉతికే బిళ్ళల కంటే ఎంతో మేలైనది.

మురికిని వదిల్చే శక్తికీ, నురుగు నివ్వడంలోనూ సువాసనలు
చిందించడంలోనూ దీనికి మరేదీ సాటికా లేదు.

వాడి చూడండి! తేడా ఏమిటో మీరే తెలుసుకోండి!
నిజమే, సుప్రీమ్ డెట్ బిళ్ళే
'తళతళలాడే' తెలుపు యిచ్చేది!

దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు



హరిచిత్ర
ప్రేమించు